శనివారం 11 ఏప్రిల్ 2026
https://www.telugudesam.org

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





# క్రిమినల్స్‌ను ఉపేక్షించం

- వైసీపీ అరాచకాలపై ముఖ్యమంత్రి ఆగ్రహం
- క్రిమినల్స్‌ను ఫర్మ్‌గా డీల్ చేస్తామని హెచ్చరిక
- డైవర్షన్ పాలిటిక్స్‌కు అలవాటుపడ్డారంటూ వ్యాఖ్య
- కేబినెట్ అజెండా లీక్‌పైనా లోతైనా చర్చ
- మంత్రులు, కార్యదర్శులు బాధ్యతగా ఉండాలన్న సీఎం

3



## సీఎం చంద్రబాబుతో బీసీ సంఘాల భేటీ

ప్రత్యేక బీసీ కమిషన్, రక్షణచట్టం ప్రవేశపెట్టాలని వినతి

3



## ప్రపంచ సాంకేతిక పటంలో
# ఏపీకి నవశకం

- క్వాంటం డీప్ టెక్‌లో అజేయ శక్తిగా అమరావతి
- ఏప్రిల్ 14న క్వాంటం టెస్టింగ్ రిఫరెన్స్ ఫెసిలిటీ ప్రారంభం
- మేధాటవర్స్, ఎస్‌ఆర్ఎంనుంచి పనిచేయనున్న 1ఎస్, 1క్యూ క్వాంటం టెస్ట్ బెడ్స్
- డ్రగ్ డిస్కవరీ, వెదర్ మోడలింగ్ సహా వివిధ పరిశోధనలు ఆవిష్కరణల కేంద్రంగా అమరావతి క్వాంటం వ్యాలీ
- దేశంలోనే తొలిసారి స్వదేశీ తయారీ క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీని ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు

2

*నవశకం సాంకేతికత క్వాంటం టెక్నాలజీలో గ్లోబల్ లీడర్‌గా అమరావతి ఎదుగుతోంది. నేషనల్ క్వాంటం మిషన్ లక్ష్యాలను అందిపుచ్చుకుని దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటింగ్ కేంద్రంగా రూపు దిద్దుకుంటోంది. క్వాంటం టెక్నాలజీలో పరిశోధనలు, ఆవిష్కరణల దిశగా అవసరమైన ఎకోసిస్టం సిద్ధమవుతోంది. మూడు దశాబ్దాల క్రితం ఐటీ విప్లవానికి నాంది పలికిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఇప్పుడు క్వాంటం టెక్నాలజీతో ఆంధ్రప్రదేశ్‌ను భవిష్యత్ ప్రపంచానికి చిరునామాగా మారుస్తున్నారు. ఏప్రిల్ 14 ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి అమరావతిలో దేశంలోనే మొట్టమొదటి స్వదేశీ క్వాంటం కంప్యూటర్ల టెస్టింగ్ రిఫరెన్సు ఫెసిలిటీని సీఎం ప్రారంభించనున్నారు.*

### దీపం లబ్ధిదారులకు
## పీఎన్జీ వినియోగంపై అవగాహన

- కనెక్షన్లు పెరగాలి... ఆయిల్ కంపెనీల లక్ష్యం చేరాలి
- సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశం
- సమావేశం నుంచే కేంద్ర మంత్రికి సీఎం ఫోన్
- శ్రీకాకుళం-కాకినాడ నేచురల్ గ్యాస్ పైపులైన్ పనుల పూర్తికి విజ్ఞప్తి

- వివరాలు 2 లో..

## వైసీపీ నాటకాలు ఇకపై చెల్లవు



- రాయలసీమ ప్రాజెక్ట్‌ను రాజకీయంగా వాడుకోవాలని చూడటం హేయం
- సీమకు రూ.40 వేల కోట్లతో హార్టీకల్చర్ హబ్ తెస్తున్నాం..
- జగన్ వైఖరిపై దుమ్మెత్తిపోసిన మంత్రి పయ్యావుల కేశవ్

- వివరాలు 7 లో..

## రెవిన్యూ.. సమూల ప్రక్షాళన

- 22 నెలల్లో సంస్కరణలతో శాఖకు కొత్త జవసత్వాలు
- మార్పు కనిపిస్తుండడంపై ప్రజల్లో పూర్తి సంతృప్తి

- వివరాలు 6 లో..

## విద్యుత్ పనులు వేగవంతం

-మంత్రులు గొట్టిపాటి, నారాయణ ఆదేశం

- వివరాలు 8 లో..

### రామాయపట్నం పోర్టు తొలిదశ
## పనుల కాలపరిమితి పొడిగింపు



- పనుల వేగవంతానికి కేబినెట్ సబ్ కమిటీ కీలక నిర్ణయాలు
- రైలు, రోడ్డు కనెక్టివిటీ మరియు భూసేకరణపై అధికారులకు దిశానిర్దేశం.
- పాల్గొన్న మంత్రులు పయ్యావుల, బీసీ జనార్దనరెడ్డి, కందుల దుర్గేష్.

- వివరాలు 3 లో..



# సవాళ్లకు ఎదురెళ్లండి!

- ట్రెండ్‌ను అనుసరించకుండా లక్ష్యంపై దృష్టిపెట్టాలి
- ఏం నేర్చుకున్నారన్నది కాదు.. ఎలా ఆలోచిస్తున్నారన్నదే ముఖ్యం
- షార్ట్‌కట్‌ల ప్రపంచంలో నైతికతే గొప్పబలం
- ఎవరూ చూడనప్పుడు మీరేంచేస్తారో అదే మీ వ్యక్తిత్వం..
- ఏపీ, విశాఖ అభివృద్ధిలో సత్వా గ్రూప్ భాగస్వామ్యం కాబోతోంది
- గ్రీన్ ఉడ్ హై సంస్థ గ్లోబల్ సిటిజన్స్‌ను తయారు చేస్తుండటం గర్వకారణం
- బెంగళూరు గ్రీన్‌ఉడ్ హై ఇంటర్నేషనల్ స్కూల్ ఐబీడీపీ గ్రాడ్యుయేషన్‌డే వేడుకల్లో మంత్రి నారా లోకేష్

4



చైతన్యరథం

# ప్రపంచ సాంకేతిక పటంలో ఏపీకి నవశకం

- క్వాంటం డీప్ టెక్‌లో అజేయ శక్తిగా అమరావతి
- ఏప్రిల్ 14న క్వాంటం టెస్టింగ్ రిఫరెన్స్ ఫెసిలిటీ ప్రారంభం
- మేధాటవర్స్, ఎస్ఆర్ఎం నుంచి పనిచేయనున్న 1ఎస్, 1క్యూ క్వాంటం టెస్ట్ బెడ్స్
- డ్రగ్ డిస్కవరీ, వెదర్ మోడలింగ్ సహా వివిధ పరిశోధనలు ఆవిష్కరణల కేంద్రంగా అమరావతి క్వాంటం వ్యాలీ
- దేశంలోనే తొలిసారి స్వదేశీ తయారీ క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీని ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): నవశకం సాంకేతికత క్వాంటం టెక్నాలజీలో గ్లోబల్ లీడర్‌గా అమరావతి ఎదుగుతోంది. నేషనల్ క్వాంటం మిషన్ లక్ష్యాలను అందిపుచ్చుకుని దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటింగ్ కేంద్రంగా రూపు దిద్దుకుంటోంది. క్వాంటం టెక్నాలజీలో పరిశోధనలు, ఆవిష్కరణల దిశగా అవసరమైన ఎకోసిస్టం సిద్ధమవుతోంది. మూడు దశాబ్దాల క్రితం ఐటీ విప్లవానికి నాంది పలికిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఇప్పుడు క్వాంటం టెక్నాలజీతో ఆంధ్రప్రదేశ్‌ను భవిష్యత్ ప్రపంచానికి చిరునామాగా మారుస్తున్నారు. ఏప్రిల్ 14 ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి అమరావతిలో దేశంలోనే మొట్టమొదటి స్వదేశీ క్వాంటం కంప్యూటర్ల టెస్టింగ్ రిఫరెన్సు ఫెసిలిటీని సీఎం ప్రారంభించనున్నారు. గన్నవరంలోని మేధాటవర్స్‌తోపాటు రాజధానిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో 1ఎస్, 1 క్యూ పేరిట రెండు వేర్వేరు క్వాంటం టెస్టింగ్ రిఫరెన్సు ఫెసిలిటీలు ప్రారంభం కానున్నాయి. దీంతో దేశంలోనే క్వాంటం టెస్ట్ రిఫరెన్సు ఫెసిలిటీ కలిగిన తొలి రాష్ట్రంగా ఏపీ అవతరించనుంది.

ఈ స్వదేశీ నిర్మిత క్వాంటం రిఫరెన్స్ టెస్ట్ ఫెసిలిటీలు అమరావతిని ఓ అత్యాధునిక క్వాంటం ఎకోసిస్టమ్‌గా తీర్చిదిద్దనున్నాయి. పూర్తి స్వదేశీ టెక్నాలజీతో భారత్‌లోనే తొలిసారి క్వాంటం కంప్యూటర్ హార్డ్ వేర్‌ను పరీక్షించే సౌకర్యాన్ని అమరావతిలో ఏర్పాటు చేశారు. అమరావతి 1క్యూ పేరిట మినీ క్వాంటం కంప్యూటింగ్ టెస్టింగ్ ఫెసిలిటీని గన్నవరంలోని మేధా టవర్స్‌లో ఏర్పాటు చేశారు. అమరావతి 1ఎస్ పేరిట రాజధానిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో విద్యార్థులు, పరిశోధకుల కోసం ఇది 'ఓపెన్ యాక్సెస్' ప్రాతిపదికన మరో క్వాంటం రిఫరెన్సు టెస్ట్ ఫెసిలిటీని తీర్చిదిద్దారు. క్వాంటం కంప్యూటింగ్ ప్రక్రియను ప్రత్యక్షంగా వీక్షించేలా ఓపెన్ యాక్సెస్ రిఫరెన్సు ఫెసిలిటీగా దీనిని ఏర్పాటు చేశారు.

## క్వాంటం హార్డ్‌వేర్ తయారీలో కీలకం

మేధాటవర్స్ సహా ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఏర్పాటు చేస్తున్న ఈ క్వాంటం రిఫరెన్సు ఫెసిలిటీ టెస్ట్ బెడ్‌లు క్వాంటం హార్డ్‌వేర్ తయారీలో కీలకం కానున్నాయి. ఈ రెండు చోట్లా మైనస్ 273 సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతలో క్వాంటం కంప్యూటర్లు పనిచేయనున్నాయి. క్వాంటం కంప్యూటర్లలో ఉపకరించే వివిధ పరికరాలను టెస్ట్ చేసేలా ఈ రిఫరెన్సు ఫెసిలిటీలు తోడ్పాటు అందించనున్నాయి. క్వాంటం టెక్నాలజీలో కేవలం సాఫ్ట్‌వేర్ అల్గారిథమ్స్‌తో పాటు హార్డ్‌వేర్ తయారీలోనూ స్వయం సమృద్ధి సాధించాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం. ఇందులో భాగంగా క్వాంటం కంప్యూటర్లకు అవసరమైన పరికరాలను తయారు చేయాలని కూడా లక్ష్యంగా నిర్దేశించారు. ఇటీవలే 30కి పైగా క్వాంటం హార్డ్ వేర్ తయారీ సంస్థలతో ముఖ్యమంత్రి సమావేశం నిర్వహించారు. అమరావతిలో ఏర్పాటవుతున్న క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీ భారత్‌లో క్వాంటం హార్డ్‌వేర్ నెట్‌వర్క్‌కు యాంకర్ నోడ్‌గా తీర్చిదిద్దాలని లక్ష్యంగా నిర్దేశించారు. క్వాంటం తయారీ రంగంలో క్రయోజెనిక్స్‌లాంటి సాంకేతికతలను ఉపయోగించి ప్రెసిషన్ ఎలక్ట్రానిక్స్, క్వాంటం గ్రేడ్ ఫ్యాబ్రికేషన్ లాంటి రంగాల్లో స్వదేశీ క్వాంటం కంప్యూటింగ్ ఉపకరణాల తయారీకి కేంద్రంగా అమరావతి మారాలన్నది ఈ ఆలోచన ముఖ్య ఉద్దేశం. ఇక్కడ పరీక్షించిన క్వాంటం కంప్యూటింగ్ పరికరాలకు సర్టిఫికేషన్ ఇచ్చేలా ఈ టెస్ట్ ఫెసిలిటీలను సిద్ధం చేశారు.

## ఆధునిక గ్లోబల్ టెక్ హబ్‌గా ఏపీ

అమరావతిని ప్రపంచంలోని మొదటి 5 క్వాంటం హబ్‌లలో ఒకటిగా తీర్చిదిద్దేలా రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తోంది. దీని కోసం రాష్ట్ర ప్రభుత్వం క్వాంటం కంప్యూటింగ్ పాలసీ 2025-30ని కూడా విడుదల చేసింది. గత ఏడాది జూన్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్వాంటం డిక్లరేషన్ ను కూడా ప్రకటించారు. అమరావతిలోని ఉద్దండరాయుని పాలెం వద్ద 50 ఎకరాల్లో ఏక్యూఏసీ కేంద్రం నిర్మితం అవుతోంది. ఆరు టవర్లుగా నిర్మిస్తున్న ఈ భవనాల్లో అంతర్జాతీయ టెక్ దిగ్గజం ఐబీఎం భాగస్వామ్యంతో అత్యంత శక్తివంతమైన 133 క్యూబిట్, 5 కే గేట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు కానుంది. ఐబీఎంతో పాటు టీసీఎస్, ఎల్ అండ్ టీ లాంటి ప్రతిష్టాత్మక సంస్థలు అమరావతి క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం ఏర్పాటులో కీలక పాత్ర పోషిస్తున్నాయి. టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్, కేంద్ర ప్రభుత్వంలోని సీఐఎస్ఆర్ నేతృత్వంలోని నేషనల్ టెస్టింగ్ ల్యాబ్ లాంటి సంస్థలు కూడా దీనికి సహకారాన్ని అందిస్తున్నాయి. నూతన ఔషధాల ఆవిష్కరణ, సంక్లిష్ట వ్యాధులకు వ్యాక్సీన్ల ఉత్పత్తిలో వేగం, వెదర్ మోడలింగ్, సెమీ కండక్టర్లు పాలన, లాజిస్టిక్స్ రంగాల్లో డేటా అనలటిక్స్, రక్షణ, ఏరోస్పేస్ రంగాల్లో కీలకమైన పరిశోధనలు చేసేలా దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటర్ అమరావతిలో త్వరలోనే ఆవిష్కృతం కానుంది. అమరావతి క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం నుంచి పరిశోధనలు, ఆవిష్కరణల కోసం ఇప్పటికే 80కి పైగా అంతర్జాతీయ స్థాయి కంపెనీలు, విద్యా సంస్థలు ఒప్పందం చేసుకున్నాయి. క్వాంటం కంప్యూటింగ్ అల్గారిథమ్స్‌లో నిపుణులైన మానవ వనరులను సిద్ధం చేసేందుకు ఐఐటీ చెన్నై, వైసర్ లాంటి సంస్థలతో ప్రభుత్వం భాగస్వామ్యం కూడా కుదుర్చుకుంది. క్వాంటంలో నైపుణ్యాల కోసం ఇప్పటికే 60 వేల మంది శిక్షణ పొందుతున్నారు. వచ్చే ఐదేళ్లలో 45 లక్షల మందిని క్వాంటం నిపుణులుగా తీర్చిదిద్దేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది.

# దీపం లబ్ధిదారులకు పీఎన్జీ వినియోగంపై అవగాహన

- కనెక్షన్లు పెరగాలి... ఆయిల్ కంపెనీల లక్ష్యం చేరాలి
- సమీక్షలో సీఎం చంద్రబాబునాయుడు ఆదేశం
- సమావేశం నుంచే కేంద్ర మంత్రికి సీఎం ఫోన్
- శ్రీకాకుళం-కాకినాడ నేచురల్ గ్యాస్ పైపులైన్ పనుల పూర్తికి విజ్ఞప్తి

అమరావతి (చైతన్య రథం): యుద్ధాల కారణంగా తలత్తిన ఎల్పీజీ గ్యాస్ సరఫరా సమస్యను ఎదుర్కొనేందుకు మరింత సన్నద్ధతతో పనిచేయాలని సీఎం చంద్రబాబు అధికారులకు, ఆయిల్ కంపెనీలకు సూచించారు. పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్జీ) వినియోగం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. దీపం పథకం లబ్దిదారులకు పీఎన్జీ వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు. దీపం పథకం లబ్దిదారులు పీఎన్జీకి మారితే... వారికి దీపం పథకం కింద ఇచ్చే రాయితీ సొమ్మును జమ చేసేందుకు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నామని... దీనిపై వెంటనే ఉత్తర్వులు విడుదల చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. పీఎన్జీ కనెక్షన్ తీసుకున్నా దీపం పథకం ద్వారా కలిగే లబ్ది పొందవచ్చున్న విషయంపై లబ్దిదారులకు అవగాహన కల్పించాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో గ్యాస్ సరఫరాపై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. గ్యాస్ సరఫరా ఇబ్బందులను అధిగమించడానికి ఆయిల్ కంపెనీలు పీఎన్జీ కనెక్షన్లను పెంచేందుకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. వచ్చే 6 నెలల్లో మొత్తం 10 లక్షల పీఎన్జీ కనెక్షన్లు ఇవ్వాలని... ఈ విషయంలో జాప్యం ఉండకూడదని, టార్గెట్ ఎట్టిపరిస్థితుల్లో చేరుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గృహ అవసరాలకు సంబంధించి గ్యాస్ సరఫరాలో సమస్యలను అధిగమించామని తెలిపారు. డొమస్టిక్ పంపిణీకి సంబంధించి సమస్యను తగ్గించామని... త్వరలో సాధారణ స్థితికి తీసుకువస్తామన్నారు. శ్రీకాకుళం - కాకినాడ నేచురల్ గ్యాస్ పైప్ లైన్ పనుల్లో జాప్యంపై సీఎం అధికారుల వివరణ కోరారు. దీనికి సంబంధించి కేంద్రం కొన్ని నిర్ణయాలు తీసుకోవాల్సి ఉందని అధికారులు చెప్పడంతో... సమీక్షనుంచే కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరికి ముఖ్యమంత్రి ఫోన్ చేశారు. ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తి అయినందున వెంటనే పనులు పూర్తి చేసేలా చూడాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి త్వరలోనే సమీక్షించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# క్రిమినల్స్‌ను ఉపేక్షించం

- వైసీపీ అరాచకాలపై ముఖ్యమంత్రి ఆగ్రహం
- క్రిమినల్స్‌ను ఫర్మ్‌గా డీల్ చేస్తామని హెచ్చరిక
- డైవర్షన్ పాలిటిక్స్‌కు అలవాటుపడ్డారంటూ వ్యాఖ్య
- కేబినెట్ అజెండా లీక్‌పైనా లోతైనా చర్చ
- మంత్రులు, కార్యదర్శులు బాధ్యతగా ఉండాలన్న సీఎం



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో క్రిమినల్స్ రాజకీయుల ఆటల సాగనివ్వకూడదని, ప్రజలకు నిజాలు తెలియచేస్తే.. డైవర్షన్ పాలిటిక్స్‌కు అలవాటు పడ్డవాళ్లకు ప్రజలే బుద్ధి చెబుతారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం క్యాబినెట్ భేటీ జరిగింది. వివిధ అంశాలపై మంత్రిమండలి లోతైన చర్చ సాగించి ఆమోదం తెలిపిన అనంతరం.. సీఎం చంద్రబాబు ఇన్‌సైడ్ మీటింగ్‌లో మాట్లాడారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతిలో 'కొత్త పలుకు'పై వైసీపీ నేతలు చేస్తోన్న వ్యాఖ్యలపై ఏబీ కేబినెట్‌లో చర్చ జరిగింది. మంత్రి నిమ్మల రామానాయుడు ఈ అంశాన్ని ప్రస్తావించారు. 'కొత్త పలుకు కాదు... ఇక పలుకే ఉండదు' అని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వ్యాఖ్యానించినట్టు రామానాయుడు కేబినెట్ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై సీఎం చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. 'లేపేస్తాను అని అంటున్నారు... వైసీపీ అరాచకాలు పరాకాష్టకు చేరాయి. ఎవరిని లేపుతారు.. ఇటువంటి క్రిమినల్స్ చేసే బెదిరింపులకు ఎవరూ భయపడరు' అని సీఎం ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. క్రిమినల్స్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఫర్మ్‌గా డీల్ చేస్తామని ముఖ్యమంత్రి హెచ్చరించారు. బెదిరించి భయపెడదామని అనుకుంటున్నారని మండిపడ్డారు. ఇటువంటి రాజకీయాలను ఎప్పటికప్పుడు జాగ్రత్తగా గమనించాలని, అన్ని విషయాలను ప్రజలకు తెలియజేయాలని మంత్రులకు సీఎం సూచించారు. 'క్రిమినల్స్ ఇలానే రాజకీయాలు చేస్తారు. వాళ్ల ఆటలు సాగనివ్వకూడదు. ప్రజలకు నిజాలు తెలియచేస్తే సరిపోతుంది. డైవర్షన్ పాలిటిక్స్‌కు వాళ్లు అలవాటు పడ్డారు' అంటూ ముఖ్యమంత్రి విమర్శలు గుప్పించారు.

## కేబినెట్ అజెండా లీక్‌పై చర్చ

కేబినెట్ అజెండా లీక్ అవుతున్న విషయంపైనా సమావేశంలో చర్చ జరిగింది. 'కేబినెట్ అజెండా బయటకు వెళ్తుంది. అందరం బాధ్యతగా ఉండాలి. చాలా ముఖ్యమైన విషయాలుంటాయి. ముందు మన వద్దకు వస్తుంది' అని సీఎం అన్నారు. గతంలో బడ్జెట్ లీక్ అయితే 30మంది మంత్రులు రాజీనామా చేశారని, ఎన్టీఆర్ ఎవరూ లేకుండా 15 రోజులు ప్రభుత్వాన్ని నడిపారని సీఎం గుర్తు చేశారు. పేపర్ లీక్ కేసులో ఆ రోజు బాలయోగి రాజీనామా చేశారని చెప్పారు. ఇప్పుడు సాంకేతికతతో ఎవరినుంచి లీక్ అయిందో తేలికగా కనుక్కోవచ్చని స్పష్టం చేశారు. మంత్రులు, కార్యదర్శులు బాధ్యతగా ఉండాలని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు.

డీమ్డ్ యూనివర్సిటీలను రాష్ట్రంలో ఎక్కువ ప్రమోట్ చేయాలని సీఎం ఆదేశించారు. 10 ఎకరాలు తక్కువ కాకుండా నిబంధనలు పెట్టి నాణ్యత పెంచుతూ ఎక్కువ సంఖ్యలో డీమ్డ్ యూనివర్సిటీలను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఇతర రాష్ట్రాలతో పోల్చితే ఏపీలో తక్కువ డీమ్డ్ యూనివర్సిటీలు ఉన్నాయని సీఎం చర్చించినట్టు తెలిసింది.

## మంత్రులు ఓనర్‌షిప్ తీసుకోవాలి

జలధార, సూర్యఘర్, పీఎం కుసుమ్, పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను మంత్రులు ఓనర్ షిప్ తీసుకోవాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ప్రతి మంత్రి పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీకి సంబంధించి నాలుగు కార్యక్రమాల్లో అయినా పాల్గొనాలని ఆదేశించారు. కూటమి ఎమ్మెల్యేలూ ఇదే అనుసరించాలన్నారు. జలధారకు ఉపాధి హామీ నిధులు అనుసంధానమయ్యేలా పనులు చేపట్టాలని సీఎం నిర్దేశించారు. సూర్యఘర్, పీఎం కుసుమ్ కింద వీలైనన్ని ఎక్కువ కనెక్షన్లు ఇచ్చేలా కార్యాచరణ ఉండాలన్నారు. గ్రామాలను శుభ్రంగా ఉంచుకుంటూ వ్యాధుల నివారణకు కృషి చేసేలా స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు.

## రూ.9.36 లక్షల కోట్లకు ఆమోదం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.9.36 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపినట్టు మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. తద్వారా 9.62 లక్షలమందికి ఉద్యోగాలు లభించాయన్నారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం క్యాబినెట్ భేటీ జరింది. సమావేశం వివరాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. విశాఖపట్నం, అనకాపల్లిలో ఏఐ డేటా ప్రాజెక్టు అమలు ప్రతిపాదనలకు ఆమోదం తెలిపామన్నారు.

విశాఖలో కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ స్థాపనకు సీటెక్ భూముల కేటాయింపునకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. సత్యసాయి జిల్లాలో ఔట్‌సోర్స్ సెమీకండక్టర్ అసెంబ్లీ టెస్టింగ్ (ఓశాట్) సౌకర్యం, సత్యసాయి జిల్లాలో సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ కోసం ఆర్‌ఆర్ ఎలక్ట్రానిక్స్‌కు 60ఎకరాలు కేటాయింపునకు కేబినెట్ ఓకే చెప్పిందన్నారు. ఏపీఐఐసీ, టీసీఎస్ మధ్య ఒప్పందంలో నిబంధనల సవరణకు ఆమోదం, ఏపీఐఐసీ, రహేజా కార్ప్ సంస్థ మధ్య ఒప్పందంలో నిబంధనల సవరణకు ఆమోదం తెలిపిందన్నారు.

# సీఎం చంద్రబాబుతో బీసీ సంఘాల భేటీ

### ప్రత్యేక బీసీ కమిషన్, రక్షణచట్టం ప్రవేశపెట్టాలని వినతి



అమరావతి (చైతన్య రథం): బీసీల సంక్షేమానికి తాము ఎప్పుడూ కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. బీసీల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని వెల్లడించారు. సచివాలయంలో శుక్రవారం ఏపీ బీసీ సంక్షేమ సంఘం నేతలు ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు, జాతీయ అధ్యక్షుడు జే శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో నేతలు సీఎంకు విజ్ఞాపన పత్రాలను అందించారు. జనాభా దామాషా ప్రాతిపదికన తమకు రిజర్వేషన్లు కల్పించే అంశాన్ని కేంద్రంతో చర్చించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. బీసీలకు రక్షణ చట్టాన్ని కూడా త్వరితగతిన తేవాలని కోరారు. స్థానిక సంస్థల్లో 34శాతం రిజర్వేషన్లు అమలు, కేంద్రంతో మాట్లాడి ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయించడంతో పాటు, ఓబీసీ సబ్ ప్లాన్ రూపొందించి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని కోరారు.

రాష్ట్ర ప్రభుత్వ అన్ని శాఖల ఉద్యోగాల నియామకాలలో బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని బీసీ సంఘం నేతలు వినతి పత్రంలో పేర్కొన్నారు. ఏపీ బీసీ సంఘం నేతల నుంచి విజ్ఞాపన పత్రాలను తీసుకున్న ముఖ్యమంత్రి... కేంద్రం పరిధిలో ఉన్న అంశాలను వారితో సంప్రదించి నెరవేర్చేందుకు కృషి చేస్తామని అన్నారు.

బీసీలకు పూర్తి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. బీసీల అభ్యున్నతి, సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఈ సందర్భంగా నేతలు ముఖ్యమంత్రితో అన్నారు. బీసీలకు ప్రభుత్వం అందిస్తూన్న ఆదరణ, చేనేతలకు ఉచిత విద్యుత్, మత్స్యకారులకు వేట నిషేధ భృతి, 217 జీవో రద్దు, కల్లు గీత కార్మికులకు 10 శాతం రిజర్వేషన్లు, వడ్డెరలకు మైనింగ్‌లో రిజర్వేషన్లువంటి వాటిని తెచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని బీసీ నేతలు వ్యాఖ్యానించారు.

### రామాయపట్నం పోర్టు తొలిదశ

# పనుల కాలపరిమితి పొడిగింపు



- పనుల వేగవంతానికి కేబినెట్ సబ్ కమిటీ కీలక నిర్ణయాలు
- రైలు, రోడ్డు కనెక్టివిటీ మరియు భూసేకరణపై అధికారులకు దిశానిర్దేశం.
- పాల్గొన్న మంత్రులు పయ్యావుల కేశవ్, బీసీ జనార్దన్‌రెడ్డి, కందుల దుర్గేష్.

అమరావతి (చైతన్యరథం): రామాయపట్నం గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ నిర్మాణ పనులను వేగవంతం చేయడం, మౌలిక సదుపాయాల మెరుగుదలే లక్ష్యంగా సచివాలయంలోని బ్లాక్-2లోని కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం మంత్రివర్గ ఉప సంఘం రెండవ భేటీ నిర్వహించింది. భేటీలో మంత్రులు పయ్యావుల కేశవ్, బీసీ జనార్దన్‌రెడ్డి, కందుల దుర్గేష్ పాల్గొని పోర్టు పురోగతిపై సుదీర్ఘంగా చర్చించారు. రామాయపట్నం పోర్టు తొలి దశ నిర్మాణ పనులను పూర్తిచేయడానికి కాల పరిమితి పొడిగింపు ప్రతిపాదనకు సబ్ కమిటీ ఆమోదం తెలిపింది. పోర్టునుంచి సరుకు రవాణా వేగవంతం చేసేందుకు బాహ్య రోడ్లు మరియు రైల్వే కనెక్టివిటీపై మంత్రుల బృందం ప్రత్యేకంగా చర్చించింది. ముఖ్యంగా ఉత్తర దిశలో రోడ్డు నిర్మాణం మరియు రైల్వే డబుల్ లైన్ ఏర్పాటుకు సంబంధించి భూసేకరణ, బడ్జెట్ ప్రతిపాదనలను తదుపరి సమావేశం నాటికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రామాయపట్నంపోర్టు అందుబాటులోకి వస్తే దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతుందని, దీనివల్ల స్థానిక యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రులు ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు సీఈఓ అభిషేక్‌కుమార్, చీఫ్ ఇంజనీర్ జీవి రాఘవరావు, రామాయపట్నం పోర్ట్ ఉన్నతాధికారులు, నవయుగ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. తదుపరి సమావేశంలో రోడ్డు, రైల్వే లైన్లకు సంబంధించిన నూతన ప్రతిపాదనలపై తుది నిర్ణయం తీసుకోనున్నారు.

చైతన్యరథం

# సవాళ్లకు ఎదురెళ్లండి!

- ట్రెండ్‌ను అనుసరించకుండా లక్ష్యంపై దృష్టిపెట్టాలి
- ఏం నేర్చుకున్నారన్నది కాదు.. ఎలా ఆలోచిస్తున్నారన్నదే ముఖ్యం
- షార్ట్‌కట్‌ల ప్రపంచంలో నైతికతే గొప్పబలం
- ఎవరూ చూడనప్పుడు మీరేంచేస్తారో అదే మీ వ్యక్తిత్వం..
- ఏపీ, విశాఖ అభివృద్ధిలో సత్వా గ్రూప్ భాగస్వామ్యం కాబోతోంది
- గ్రీన్ ఉడ్ హై సంస్థ గ్లోబల్ సిటిజన్స్‌ను తయారు చేస్తుండటం గర్వకారణం
- బెంగళూరు గ్రీన్‌ఉడ్ హై ఇంటర్నేషనల్ స్కూల్ ఐబీడీపీ గ్రాడ్యుయేషన్‌డే వేడుకల్లో మంత్రి నారా లోకేష్



బెంగళూరు (చైతన్య రథం): యువత సవాళ్లను స్వీకరించి ముందుకు సాగాలని, ట్రెండ్‌ను అనుసరించకుండా లక్ష్యంపై దృష్టిపెట్టాలని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. బెంగళూరు సర్జాపూర్‌లో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ సత్వా గ్రూప్ ఆధ్వర్యంలోని గ్రీన్‌ఉడ్ హై ఇంటర్నేషనల్ స్కూల్ ఐబీడీపీ (ఐబీ డిప్లమా ప్రోగ్రామ్) గ్రాడ్యుయేషన్‌డే వేడుకల్లో (2026) మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... "ఈ రోజు కేవలం గ్రాడ్యుయేషన్ డే వేడుక మాత్రమే కాదు. జ్ఞాపకాలు కలలను కలిసేచోటు. విద్యార్థులు భవిష్యత్ నాయకులుగా మారే ప్రత్యేకమైన క్షణం. కార్యక్రమానికి నన్ను ఆహ్వానించడానికి పాఠశాల బృందం వచ్చినప్పుడు.. ఈ ఏడాది 'కొత్త అవకాశాలకు నాంది పలకడం' అనే థీమ్‌ను విద్యార్థులే ఎంచుకున్నారని చెప్పడం నాకు ఆశ్చర్యంతోపాటు ఆనందాన్ని కలిగించింది. ఇది చాలు మీరేంటో చెప్పడానికి. ఎందుకంటే ఇది కేవలం థీమ్ మాత్రమే కాదు.. ఒక ఆలోచనా విధానం. మీలో ఉన్న ధైర్యాన్ని, జిజ్ఞాసను ప్రతిబింబిస్తోంది. 'తర్వాత ఏమిటి' అని అడగడానికి భయపడని తరం, మరీ ముఖ్యంగా 'ఎందుకు కాదు?' అని ప్రశ్నించే తరం... నేటి ప్రపంచానికి అవసరమైనది కూడా అదే" అన్నారు.

### గ్రీన్ ఉడ్ హై సంస్థ గ్లోబల్ సిటిజన్స్‌ను తయారుచేస్తుండటం గర్వకారణం

"గ్రీన్‌వుడ్ హై ఇంటర్నేషనల్ స్కూల్‌వంటి సంస్థలను నిర్మించడంలో సత్వా గ్రూప్ పాత్ర అభినందనీయం. ఈ రోజు సత్వా గ్రూప్ ఏపీ, విశాఖ అభివృద్ధిలో భాగస్వామ్యం కాబోతోంది. అలా ఈ అనుబంధం ప్రారంభమైంది. అందుకే ఈ రోజు మీ ముందుకు వచ్చి మాట్లాడే అవకాశం నాకు లభించింది. ఈ క్యాంపస్‌ను, మీ మౌలిక సదుపాయాలను, మీ విజయాలను, మీ ప్రపంచ దృష్టిని చూసినప్పుడు.. గ్రీన్‌వుడ్ హై ఇంటర్నేషనల్ స్కూల్‌వంటి సంస్థలు అత్యున్నత ప్రమాణాలతో గ్లోబల్ సిటిజన్స్‌ను తయారు చేస్తున్నాయని గర్వంగా అనిపిస్తోంది" అని లోకేష్ పేర్కొన్నారు.

### ఎలా ఆలోచిస్తున్నారనేదే ముఖ్యం

"ఇక్కడకు రావడంవల్ల నా పాత రోజులు గుర్తుకువస్తున్నాయి. నేను కార్నెగీమెలన్ యూనివర్సిటీలో, తర్వాత స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో చదివిన రోజుల్ని గుర్తు చేసుకుంటున్నాను. అవి కలలు, ఆశయాలు, అనిశ్చితితో నిండిన రోజులు. కానీ నేను ఎంతో స్పష్టంగా నేర్చుకున్న ఒక విషయం ఉంది. విద్య అనేది మీరు ఏం నేర్చుకుంటారన్నది మాత్రమే కాదు. మీరు ఎలా ఆలోచించడం నేర్చుకుంటారన్నదే ముఖ్యం. అదే విషయం నాకు ఇక్కడ కూడా కనిపిస్తోంది. పరీక్షల కోసం మాత్రమే కాదు, జీవితానికి సిద్ధం చేసే ఒక విధానం చూస్తున్నాను" అన్నారు.

### ట్రెండ్‌ను అనుసరించకుండా లక్ష్యంపై దృష్టిపెట్టాలి

"మీలో ఎంతమంది డాక్టర్లు, ఇంజనీర్లు, కావాలనుకుంటున్నారు? మీలో ఎంతమంది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అభివృద్ధి చెందుతున్న సాంకేతికరంగాల వైపు చూస్తున్నారు? ఎంతమంది వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు కావాలనుకుంటున్నారు? మీరు ఏ దారిని ఎంచుకున్నా ఒక విషయాన్ని గుర్తుంచుకోండి. ట్రెండ్స్‌ను అనుసరించకండి. మీ లక్ష్యాన్ని అనుసరించండి. ఎందుకంటే ట్రెండ్స్ మారిపోతాయి... కానీ లక్ష్యం మాత్రం నిలిచే ఉంటుంది. ఎప్పుడూ ఇతరులు నడవని దారినే ఎంచుకోండి" అని లోకేష్ పిలుపునిచ్చారు.

### యువత సవాళ్లను స్వీకరించి ముందుకు సాగాలి

మీరు నన్ను ఈ రోజు ఒక మంత్రిగా చూస్తున్నారు. కానీ జీవితం ఎప్పుడూ ఒకేలా ఉండదు. 2017-19 వరకు నేను పంచాయతీరాజ్, ఐటీ అండ్ ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ శాఖ మంత్రిగా పనిచేశాను. ఒక గదిలో కూర్చొని నిర్ణయం తీసుకుంటే.. ఎక్కడో దూరంగా ఉన్న గ్రామంలో, ఎవరో ఒకరి జీవితం మారిపోతుంది. అదే రెస్పాన్సిబిలిటీ పవర్. ఒక్కోసారి జీవితం మనల్ని పరీక్షిస్తుంది కూడా. 2019 ఎన్నికల్లో మంగళగిరి నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయాను. దాదాపు నాలుగు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీ గెలవని నియోజకవర్గమది. ఆ సవాల్‌ను స్వీకరించా. కానీ ఓడిపోయా. ఆ క్షణం ఎంతో బాధపడ్డా. ఆ ఓటమి నాలో కసి పెంచింది. వెనక్కి తగ్గకూడదని నిర్ణయించుకుని ముందుకు సాగాను. 2023లో ఏపీవ్యాప్తంగా 3,132 కిలోమీటర్లకు పైగా యువగళం పేరుతో పాదయాత్ర చేశా. ఏడాదిపాటు గ్రామాలు, పట్టణాలు, పొలాలు, వీధుల్లో నడిచా. రైతులు, మహిళలు, యువత, ప్రభుత్వ ఉద్యోగులు, చిరు వ్యాపారులు, మెకానిక్‌లను కలిశా. ఆ ప్రయాణం నన్ను పూర్తిగా మార్చేసింది. ఎందుకంటే అప్పటి వరకు పాలనను వ్యవస్థ దృష్టితో చూశా. కానీ ఆ ప్రయాణంలో జీవితాన్ని ప్రజల దృష్టితో చూశా. ఆ రెండు చాలా భిన్నమైనవి. తర్వాత మరో అధ్యాయం ప్రారంభమైంది" అని తన అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు లోకేష్.

### మంగళగిరిలో గెలుపు ప్రజల నమ్మకానికి నిదర్శనం

"2024లో జరిగిన ఎన్నికల్లో మంగళగిరి నియోజకవర్గం నుంచే తిరిగి పోటీ చేశా. అదే మంగళగిరి, అదే ప్రజలు. కానీ ఈసారి మరింత లోతైన అవగాహన, మరింత బలమైన నమ్మకంతో వెళ్లి విజయం సాధించాం. గెలవడమే కాదు... మంగళగిరిలో 91,413 ఓట్ల మెజారిటీ సాధించాం. ఇది రాష్ట్రంలో మూడో అత్యధిక మెజారిటీ. 1985 తర్వాత తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ గెలవని నియోజకవర్గంలో ఇది జరిగింది. ఆ విజయం నాది కాదు. ప్రజల నమ్మకానికి నిదర్శనం. వినడానికి చేసిన ప్రయత్నానికి ఫలితం. ప్రజలతో నిజాయితీగా మమేకమైనప్పుడు మార్పు తప్పకుండా వస్తుందని నిరూపించింది" అన్నారు.

### షార్ట్‌కట్‌ల ప్రపంచంలో నైతికతే గొప్ప బలం

"కొత్త అవకాశాలకు నాంది పలకడం" అంటే ఎప్పుడూ పూర్తిగా కొత్తదైనా సృష్టించడం మాత్రమే కాదు. కొన్నిసార్లు అది ఇతరులు చూడలేని దానిని చూడటం. ఇతరులు పట్టించుకోనప్పుడు వినటం, కూర్చోవడం సులభమైనప్పుడు నిలబడటం. నేను విద్యార్థులకు ఎప్పుడూ ఒక విషయం చెబుతా. ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు అమ్మకు చెప్పలేని పని జీవితంలో ఎప్పుడూ చేయవద్దని సూచించారు. మీ జీవితంలో ప్రతి నిర్ణయం ఈ పరీక్షను దాటితే.. మీరు ఎప్పుడూ తప్పుదారిలో వెళ్లరు. ఎందుకంటే ఈ షార్ట్‌కట్‌ల ప్రపంచంలో... నైతికతే మీ గొప్ప బలం" అని లోకేష్ ఉద్బోధించారు.

### ఎవరూ చూడనప్పుడు మీరేం చేస్తారో అదే మీ వ్యక్తిత్వం

"స్టాన్‌ఫోర్డ్‌లో మేము పరీక్షలు ఇన్విజిలేటర్లు లేకుండానే రాసేవాళ్లం. ఎవరూ గమనించేవారు కాదు. కూర్చొని పరీక్ష రాసి బయటకు వచ్చేవాళ్లం. అప్పుడు నిజాయతీ తప్ప చీటింగ్ చేయకుండా ఎవరూ ఆపలేరు. ఆ విధమైన వ్యవస్థ మా జ్ఞానాన్ని కాకుండా వ్యక్తిత్వాన్ని పరీక్షించింది. ఆ పాఠం నాకు జీవితాంతం గుర్తుండిపోయింది. ఎవరూ చూడనప్పుడు మీరు ఏంచేస్తారో అదే మీవ్యక్తిత్వం. ఇంకో ఆసక్తికరమైన పద్ధతి కూడాఉండేది. మాకు ఒకబోర్డు ఉండేది. అందులో విద్యార్థులు తాము ఏ విషయం గురించి తెలుసుకోవాలనుకుంటున్నారో బోర్డుపై రాసేవారు. ఉదాహరణకు నాకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై ఆసక్తి ఉంటే, అక్కడ రాస్తాను. అప్పుడు ఇంకొకరు వచ్చి మనిద్దరం కలిసి నేర్చుకుందాం అంటారు. అదే కలిసి పనిచేయడంలో, నేర్చుకోవడంలో ఉన్న శక్తి. గ్రీన్‌వుడ్ హైవంటి సంస్థల్లో మీరు నిర్మించుకునే బంధం అదే" అని లోకేష్ పేర్కొన్నారు.

### విద్యార్థులు నైతిక విలువలు అలవర్చుకోవాలి

"ఈ రోజు మీరు అడుగుపెడుతున్న ప్రపంచం ఇంతకు ముందెన్నడూ లేనంత వేగంగా మారుతోంది. సాంకేతికత రోజురోజుకీ అభివృద్ధి చెందుతోంది. ఉద్యోగాలు మారుతున్నాయి. పరిశ్రమలే మారిపోతున్నాయి. మీరు భవిష్యత్తులో చేసే కొన్ని ఉద్యోగాలు.. ఈ రోజు ఇంకా లేవు కూడా. అయితే మీకు పరిస్థితులకు అనుగుణంగా మారగల సామర్థ్యం, కష్టాలను ఎదుర్కొని మళ్లీ నిలబడగలికే ధైర్యం, తెలుసుకోవాలనే ఆసక్తి, నైతిక విలువలు అవసరం. ఎందుకంటే జ్ఞానం మారుతుంది కానీ ఈ విలువలు మాత్రం మారవు" అని హితవు పలికారు.

### ప్రపంచపౌరులను తయారు చేసే పాఠశాల ఇది

"ఈ రోజు తల్లిదండ్రుల రోజు కూడా. ప్రతి విజయవంతమైన విద్యార్థి వెనుక త్యాగం, సహనం, నిస్వార్థమైన మద్దతు ఉంటుంది. ఉపాధ్యాయులు భవిష్యత్ నిర్దేతలు. ఉపాధ్యాయులు కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా జీవితాలను తీర్చిదిద్దుతారు. గ్రీన్‌వుడ్ హై ఒక అద్భుతమైన సంస్థను నిర్మించింది. జ్ఞానం, జీవన నైపుణ్యాలు, మీలాంటి ఆత్మవిశ్వాసంతో కూడిన ప్రపంచ పౌరులను తయారు చేసే పాఠశాల ఇది. ఈ రోజు డిప్లొమాను అందుకునే విద్యార్థులు.. రేపు మీరు మీ బాధ్యతను అందుకుంటారు. మీ కుటుంబం, సమాజం, దేశంపట్ల బాధ్యతగా ఉండాలి. మీరు ముందుకు సాగే క్రమంలో మూడు విషయాలు గుర్తుంచుకోవాలి. పెద్ద కలలు కనండి, కానీ నేల మీదే ఉండండి. కష్టపడండి, కానీ నైతిక విలువలను విస్మరించవద్దు. విజయాలు సాధించండి కానీ ఇతరులను కూడా మీతో తీసుకెళ్లండి. ఎందుకంటే నిజమైన విజయం అనేది మీరు ఒంటరిగా సాధించేది కాదు..ఇతరులకు మీరు సృష్టించే అవకాశమే. 2026బ్యాచ్ విద్యార్థులు కేవలం గ్రాడ్యుయేట్లు మాత్రమే కాదు... మార్గదర్శకులు. అడ్డంకులను ఛేదించి ముందుకు సాగాలి" అని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో సత్వ గ్రూప్ ఎండీ, గ్రీన్‌ఉడ్ హై ఇంటర్నేషనల్ స్కూల్ ఛైర్మన్ బిజయ్ అగర్వాల్, ప్రిన్సిపల్ షీలా అలెగ్జాండర్, వైస్ ప్రిన్సిపల్ నిషాంత్ నగవర్, మేనేజింగ్ ట్రస్టీ నీరు అగర్వాల్, ట్రస్టీ ఎన్.మెహ్రోత్ర, ఐబీడీపీ కోఆర్డినేటర్ ఎస్.కావ్య తదితరులు పాల్గొన్నారు.






చైతన్యరథం















# బెంగళూరులో మంత్రి లోకేష్ పర్యటన

## గ్రీన్‌ఉడ్ హై ఇంటర్నేషనల్ స్కూల్ ఐబీడీపీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు హాజరు

## విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం

బెంగళూరు (చైతన్యరథం): బెంగళూరు సర్జాపూర్‌లో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ సత్వా గ్రూప్ ఆధ్వర్యంలోని గ్రీన్‌ఉడ్ హై ఇంటర్నేషనల్ స్కూల్ ఐబీడీపీ(గ్రేడ్-12) గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా స్కూల్ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం పాఠశాలలోని స్పోర్ట్ కాంప్లెక్స్, ఆర్ట్ గ్యాలరీ, తరగతి గదులను మంత్రి సందర్శించారు. గ్రాడ్యుయేట్స్‌తో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. ఈ సందర్భంగా విద్యార్థులు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి గ్రాడ్యుయేషన్ డే వేడుకలను మంత్రి ప్రారంభించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నా యి. వివిధ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన విద్యార్థులకు మంత్రి అభినంద నలు తెలియజేసి సర్టిఫికెట్లు, ప్రత్యేక జ్ఞాపికలను ప్రదానం చేశారు. గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి నారా లోకేష్‌ను స్కూల్ ఛైర్మన్ బిజయ్ అగర్వాల్, ట్రస్టీస్ నీరు అగర్వాల్, మెహ్రోత్ర ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సత్వ గ్రూప్ ఎండీ, గ్రీన్‌ఉడ్ హై ఇంటర్నేషనల్ స్కూల్ ఛైర్మన్ బిజయ్ అగర్వాల్, ప్రిన్సిపల్ షీలా అలెగ్జాండర్, వైస్ ప్రిన్సిపల్ నిషాంత్ నగవర్, మేనేజింగ్ ట్రస్టీ శ్రీమతి నీరు అగర్వాల్, ట్రస్టీ ఎన్.మెహ్రోత్ర, ఐబీడీపీ కోఆర్డినేటర్ ఎస్.కావ్య తదితరులు పాల్గొన్నారు.










చైతన్యరథం

# రెవిన్యూ.. సమూల ప్రక్షాళన

- 22 నెలల్లో సంస్కరణలతో శాఖకు కొత్త జవసత్వాలు
- భూవివాదాలతో ప్రజలకు మానసిక క్షోభ మిగిల్చిన గత పాలకులు
- వ్యవస్థలను సర్వనాశనం చేసిన పాపం వైసీపీదే
- ప్రజల ఆస్తులకు భద్రత లేకుండా చేసిన గత ప్రభుత్వం
- నాటి రీ-సర్వే తప్పులను సరిదిద్దుతూ రీసర్వే 2.0 కార్యక్రమం
- రాజముద్రతో, సెక్యూరిటీ ఫీచర్స్‌తో కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు
- 2027మార్చికి రీ సర్వే 2.0 ప్రక్రియ పూర్తి చేయాలని లక్ష్యం
- 1.37 లక్షల విలేజ్ సర్వీస్ ఇనాం భూముల్ని 22ఏ నుంచి తొలగిస్తూ సీఎం నిర్ణయం
- 2016 కంటే ముందు ప్రభుత్వ హౌసింగ్ స్కీంలో పట్టాపొందిన ప్రతి ఇంటికీ రిజిస్ట్రేషన్ చేయించుకునే సౌలభ్యం
- ముఖ్యమంత్రి సంకల్పంతో 22 నెలల్లో ఎన్నో అడుగులు....
- మార్పు కనిపిస్తుండడంపై ప్రజల్లో పూర్తి సంతృప్తి




అమరావతి (చైతన్య రథం): ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టాక 22 నెలల్లో సమూల మార్పులు, సంస్కరణలతో రాష్ట్ర రెవెన్యూ శాఖకు కొత్త జవసత్వాలు వచ్చాయి. ఆ శాఖపై నాడు ఉన్న ప్రజా వ్యతిరేకత, అవినీతి ముద్ర నేడు చెరిగిపోతోంది. అప్పుడు అత్యధిక అర్జీలు, సమస్యలతో మిగిలిన శాఖలకన్నా ముందున్న రెవెన్యూ శాఖలో ఇప్పుడు పనితీరు ఎంతో మెరుగయ్యింది. రెవెన్యూ వ్యవస్థ రోజురోజుకూ బలపడుతోంది. సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ చూపడంతో రెవెన్యూ సమస్యలు చాలా వరకు పరిష్కారం అవుతూ వచ్చాయి. అర్జీల సంఖ్య తగ్గుతోంది. గతంతో పోల్చుకుంటే రెవెన్యూ సేవలపై ప్రజల్లో ప్రస్తుతం సంతృప్తి వ్యక్తమవుతోంది. దీన్ని మరింత పెంచాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి ఉన్నారు.భూవివాదాలతో ఎవరూ రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఎన్నో చర్యలు తీసుకున్నారు. ఇందుకు అవసరమైన కొత్త చట్టాలు తెచ్చారు. పనికిరాని చట్టాల్ని రద్దు చేశారు.

## ఆ ఐదేళ్లూ రెవెన్యూ శాఖ నిర్వీర్యం

ప్రజలకు నేరుగా సంబంధమున్న, అత్యంత దగ్గరైన శాఖల్లో రెవెన్యూ శాఖ ముందు వరుసలో ఉంటుంది. కుల ధృవీకరణ పత్రం నుంచి ఆదాయం, జనన, మరణ ధృవపత్రాల వరకు..., పట్టాదార్ పాస్ పుస్తకాలనుంచి భూసంబంధిత సేవల వరకూ తెల్లారితే రెవెన్యూ ఆఫీసుకే వెళ్లాం. అంత కీలకమైన శాఖను గత ప్రభుత్వం ఎలా భ్రష్టుపట్టించిందో, ప్రజలను ఎంతలా ఇబ్బంది పెట్టిందో తెలిసిందే. ఒక వ్యవస్థ మొత్తాన్ని విధ్వంసం చేసిన తొలి ప్రభుత్వంగా రాష్ట్ర చరిత్రలో వైసీపీ సర్కార్ నిలిచిపోయింది. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి... ఐదేళ్లలో రాష్ట్రాన్ని 30 ఏళ్లు వెనక్కి తీసుకువెళ్లిన దౌర్భాగ్య పాలన వైసీపీది. ఎక్కడ చూసినా భూ కబ్జాలు, దందాలు, రికార్డుల ట్యాంపరింగ్, ఫైళ్ల దహనం, ప్రైవేట్ భూములకు రక్షణ లేని పరిస్థితి తీసుకొచ్చారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో భయాందోళన కలిగించారు. రీ సర్వే పేరు చెప్పి కొత్త సమస్యలు సృష్టించారు.

## కుటుంబాల మధ్య చిచ్చు పెట్టారు

తమ అక్రమాలకు, అవినీతి కూడా నాటి పాలకులు రీ సర్వేను వేదికగా చేసుకున్నారు. భూ వివాదాల కారణంగా కుటుంబాలు విడిపోయేంతలా గత ప్రభుత్వంలో వ్యవహరించారు. 22ఏ జాబితాతో ఇబ్బందులు కలిగించారు. ఇక్కడితో ఆగలేదు... అటవీ భూముల ఆక్రమించడం, ఫాం హౌస్‌లు కట్టుకోవడం వంటివి నిస్సిగ్గుగా చేశారు. ప్రైవేటు ఆస్తులు, ప్రజల భూములను వాళ్ల ఆస్తులు అన్నట్టుగా పట్టాదారు పాస్ పుస్తకాలు, సర్వే రాళ్ల పైనా నాటి పాలకులు బొమ్మలు వేయించుకున్నారు. రైతుకు భూమితో బంధం లేకుండా కుట్ర చేశారు. గత ప్రభుత్వం అనుసరించిన విధానాలతో ప్రతీ ఒక్కరూ మానసిక క్షోభకు గురయ్యారు. వ్యవస్థను నాశనం చేయడమే కాదు... సర్వే రాళ్లపై వారి బొమ్మలకు రూ.660 కోట్లు తగలేశారు. పట్టాదారు పాసుపుస్తకాలపై తమ బొమ్మలకు రూ.22 కోట్లు ఖర్చు చేశారు. అందుకే బొమ్మల పిచ్చోళ్లకు ఎన్నికల్లో జనం బొమ్మ చూపించారు.

## హామీ నిలబెట్టుకున్న ప్రజా ప్రభుత్వం

ఎన్నికల ముందు ప్రజల ఆస్తులు, భూముల భద్రత విషయంలో ఎన్డీఏ కూటమి స్పష్టమైన హామీ ఇచ్చింది. అందరి ఆవేదన అర్థం చేసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల ఆస్తులకు భద్రత, వారి భవిష్యత్‌కు భరోసా కల్పించాలని సంకల్పించారు. నాడు ప్రజల మధ్యనే వాళ్ల బొమ్మలతో ఉన్న పట్టాదార్ పాసు పుస్తకాలు చించి... మీకు న్యాయం చేస్తానని ప్రకటించారు. చెప్పినట్లుగానే అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రెండో సంతకంతోనే రద్దు చేశారు. అధికారం చేపట్టే నాటికి అస్థవ్యస్థంగా ఉన్న రెవెన్యూ శాఖను పూర్తి స్థాయిలో సంస్కరించి, గాడిలో పెట్టాలని ఆరోజే ముఖ్యమంత్రి నిర్ణయించారు. భూ ఆక్రమణదారుల నుంచి ప్రజల ఆస్తులను రక్షించేందుకు 'ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిటెడ్ యాక్ట్-2024 నవంబర్‌లో తీసుకొచ్చారు. నాటి నుంచి నేటి వరకు 22 నెలల పాలనలో రెవెన్యూ శాఖలో పెను మార్పులు తీసుకు వచ్చారు.ప్రజలకు దగ్గర చేశారు. అవినీతికి ఆస్కారం లేకుండా వాట్సప్ గవర్నెన్స్ 'మన మిత్ర' ద్వారా మొబైల్ నుంచే రెవెన్యూ సేవలు అందించేలా శ్రీకారం చుట్టారు. ఏ సర్టిఫెకెట్లకు ఆఫీసుల చుట్టూ తిరిగే పని లేకుండా ప్రజా ప్రభుత్వం చేసింది.దీని వల్ల అవినీతికి ఆస్కారం లేకుండా పోవడమే కాదు, వేగంగా సేవలూ అందతున్నాయి. వ్యవసాయేతర అవసరాలకు భూమిని సులభంగా మార్చుకునేలా నాలా చట్టం కూడా రద్దు చేసింది. 77 లక్షల సర్వే రాళ్లపై బొమ్మలను తొలగించింది.

## 17 వేల గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

భూ సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్రంలోని మొత్తం 17వేల గ్రామాల్లో ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహించింది. ఆర్ఓఆర్, ఎఫ్ లైన్లు, రీసర్వే, అసైన్మెంట్లు వంటి దాదాపు 29 అంశాలపైన ఫిర్యాదులు రాగా వాటన్నింటికి పరిష్కారం చూపింది. 22 ఏ భూముల జాబితా నుంచి ప్రైవేట్ భూములు తొలగించడం ద్వారా ఉపశమనం కలిగించింది. మాజీ సైనికులు, స్వాతంత్ర్య సమర యోధులు, రాజకీయ బాధితులు... వీరికి నిర్దేశించిన 8 డాక్యుమెంట్లలో ఒక్క ఆధారం ఉన్నా నిషేధిత జాబితా నుంచి తప్పించింది. భూ సమస్యలపై అప్పీల్ పరిష్కరించే అధికారం డీఆర్వో నుంచి ఆర్డీవోకు బదలాయించారు. అభ్యంతరాలేని ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్న పేదల నివాసాలు రెగ్యులరైజ్ చేస్తున్నారు. రిజిస్ట్రార్ కార్యాలయంలో స్లాట్ బుకింగ్ ప్రవేశ పెట్టడంతో రిజిస్ట్రేషన్ సమయం ఆదా అవుతోంది. అలాగే, జూన్ 2024నుంచి ఇప్పటి వరకు 9 లక్షల భూ లావాదేవీలు ఆటో మ్యూటేషన్ జరిగింది. సేల్, గిఫ్ట్, పార్టీషన్ డీడ్స్‌లో 100 శాతం ఆటో మ్యూటేషన్ చేస్తున్నారు. అర్బన్ ప్రాంతాల్లో కూడా ఆటో మ్యుటేషన్ విధానం తీసుకువచ్చారు.

## రీ సర్వేతో భూ వివాదాలకు చెక్

భూ వివాదాలకు శాశ్వత పరిష్కారంగా ప్రజా ప్రభుత్వం రీ సర్వే 2.0 చేపట్టింది. మొత్తం 16,816 గ్రామాల్లో రీ సర్వేకు చేపట్టగా, ఇప్పటికే 6,976 గ్రామాల్లో సర్వే ముగిసింది. 2027 మార్చి నాటికి రాష్ట్రమంతా రీ సర్వే పూర్తి చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. గత పాలకుడి ఫోటో తీసేసి రాజముద్రతో కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇస్తున్నారు. ప్రతీ నెలా 9వ తేదీన 'మీ భూమి-మీ హక్కు' నిర్వహిస్తున్న కార్యక్రమానికి ముఖ్యమంత్రి స్వయంగా హాజరవుతున్నారు. భూ యజమానులకు సీఎం తన చేతులమీదుగా పాస్ పుస్తకాలు అందజేస్తున్నారు. 2027 మార్చికి 1.12 కోట్ల పాసు పుస్తకాల పంపిణీ లక్ష్యంగా చేసుకున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి ఏప్రిల్ వరకు మొత్తం 22.79 లక్షల కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ చేశారు. అత్యంత భద్రతా ప్రమాణాలతో ఈసారి పట్టాదార్ పాస్ పుస్తకాలను ప్రభుత్వం ముద్రిస్తోంది. ప్రతీ పాస్ పుస్తకానికి ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్, యునిక్ నెంబర్ ఉంటుంది. ఎవరైనా సరే ఈ క్యూఆర్ కోడ్ ద్వారా భూమి వివరాలను తెలుసుకునే అవకాశాన్ని కల్పించింది. భూరికార్డులు సరిగ్గా ఉన్నాయో, లేవో... రియల్ టైంలో చెక్ చేసుకోవచ్చు. అన్ని వివరాలు సరిగ్గా ఉన్నాయని భూయజమాని ఈ కేవైసీ ద్వారా నిర్ధారించాకే నేరుగా ఇంటికే పాస్ పుస్తకం అందిస్తున్నారు. గతంలో తాహసీల్దార్ కార్యాలయంలో రికార్డులు మారిస్తే ఎప్పటికో బయటపడేవి. ఇప్పుడు ఒక్క స్కానింగ్‌తోనే రికార్డులు పరిశీలించుకోగలుగు తున్నారు. అలాగే, రికార్డులు మరింత భద్రంగా ఉండేలా బ్లాక్ చెయిన్ టెక్నాలజీని, రికార్డుల లాకర్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది.

## నాన్‌స్టాప్‌గా సంస్కరణలు

1.37 లక్షల ఎకరాల విలేజ్ సర్వీస్ ఈనాం భూములను 22 ఏ నుంచి తొలగిస్తూ ఇటీవల ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. ఇతర సర్వీస్ ఈనాంలోని మరో లక్ష ఎకరాల భూములకూ త్వరలో విముక్తి కల్పించనున్నారు. నిజానికి 2019లో దీనిపై ఆర్డినెన్స్ తీసుకువచ్చినప్పటికీ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా మురిగిపోయింది. మళ్లీ ఇప్పుడు దీనికి సంబంధించి ప్రభుత్వం కొత్తగా చట్టం తీసుకురానుంది. అలాగే 22 ఏ పై కలెక్టర్ అధికారాలను వికేంద్రీకరిస్తోంది. జేసీ, ఆర్డీవోలకు అధికారాలు బదలాయిస్తోంది. దీంతో రెవెన్యూ సమస్యలు, అర్జీలు త్వరగా పరిష్కారమవుతాయి. వెబ్ ల్యాండ్ తప్పులు సుమోటోగా సరిదిద్దేలా ఆర్డీవోలు, తహశీల్దారులకు అధికారం ఇస్తోంది. మరోవైపు ఫ్రీహోల్డ్‌లో 13.59 లక్షల ఎకరాలు ఉంటే వీటిలో అర్హత కలిగిన 9.25 లక్షల ఎకరాల భూములకు పూర్తి యాజమాన్య హక్కులు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఇప్పటికే అధికారులకు సూచించారు. త్వరలో స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాల్లో భూ వినియోగ మార్పులు, మిస్సింగ్ సర్వే నంబర్ల సేవలు ప్రారంభం కానున్నాయి. వారసత్వంగా వస్తున్న భూముల విషయంలోనూ సంస్కరణలు తెచ్చారు. రూ.10 లక్షల లోపు ఆస్తులకు రూ.100, రూ.10 లక్షల పైబడి ఆస్తులకు రూ.1,000తోనే రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించారు. మొత్తంగా 2027 నాటికి భూ సమస్యలు అనేవి లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి పట్టుదలగా పనిచేస్తున్నారు.

---

# మొదలైన మహానాడు సన్నాహాలు!

### వేదిక ఎంపికపై రాష్ట్ర అధ్యక్షుడి కసరత్తు - కార్యకర్తలు కలసి రావాలని పిలుపు

విజయనగరం/ శ్రీకాకుళం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత నందమూరి తారక రామారావు జయంతి పురస్కరించుకుని, వైభవోపేతంగా,చారిత్రక ప్రాముఖ్యతకు ప్రాధాన్యతనిస్తూ 'మహానాడు 2026'ను అపూర్వమైన స్థాయిలో నిర్వహించేందుకు తెలుగుదేశంపార్టీ (టీడీపీ) సన్నాహాలు వేగవంతం చేసింది. ఈనేపథ్యంలో,పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, సీనియర్ నాయకులతో కలిసి, ఈప్రతిష్టాత్మక వార్షిక సదస్సుకు అనువైన వేదికను గుర్తించేందుకు పలుప్రాంతాల్లో విస్తృత పర్యటన చేపట్టారు. ఒకే రోజులో శ్రీనివాసరావు ఏకంగా తొమ్మిది సంభావిత స్థలాలను స్వయంగా తనిఖీ చేసి, కార్యక్రమం తీవ్రతను నొక్కి చెప్పారు.వాస్తు అనుగుణ్యత,స్థల లభ్యత, రవాణా సౌకర్యం, పార్కింగ్ మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు,లక్షలాది పార్టీ కార్యకర్తలకు సులభంగా వసతి కల్పించే సామర్థ్యంవంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని, ప్రతి ప్రదేశాన్ని సమగ్రంగా అంచనా వేశారు. ఈ కార్యక్రమాన్ని అత్యంత కచ్చితత్వంతో, అత్యున్నత ప్రమాణాలకు అనుగుణంగా, నిర్వహణా పరమైన లోపాలకు తావులేకుండా నిర్వహించడానికి పార్టీ కట్టుబడి ఉందని అధ్యక్షుడు పల్లా స్పష్టం చేశారు.

తనిఖీలో నాతవలస (విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గం), పైడిభీమవరం (ఎచ్చెర్ల నియోజకవర్గం), పిసిన్ని రోడ్ -పాటివాడపాలెం (రణస్థలం మండలం), సింగవరం (డెంకడ మండలం నెల్లిమర్ల నియోజకవర్గం)వంటి కీలక ప్రాంతాలు పర్యటించారు. ఈ పర్యటనల సందర్భంగా, మౌలిక సదుపాయాల సంసిద్ధత, విస్తరణకు గల అవకాశాలు, నిరాటంకమైన రవాణా అనుసంధానంవంటి కీలక అంశాలపై అధికారులు, స్థానిక నాయకత్వంతో కూలంకషంగా



చర్చలు జరిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఎన్టీఆర్ ఆదర్శాలతో స్థాపించబడిన టీడీపీకి మహానాడు ఆత్మగౌరవానికి ప్రతీక అని అభివర్ణించారు. జాతీయ దృష్టిని ఆకర్షించడం, కొత్త సంస్థాగత ప్రమాణాలను నెలకొల్పడం అనే లక్ష్యంతో, పార్టీస్థాయికి తగిన రీతిలో రాబోయే కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఉద్ఘాటించారు. ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడి మార్గదర్శకత్వంలో, యువతలో పార్టీ విస్తరణకు కీలక పాత్ర పోషిస్తున్న మంత్రి నారా లోకేష్ చురుకైన నాయకత్వంలో, మహానాడు 2026 అపూర్వమైన స్థాయిలో, అద్భుతమైన నిర్వహణతో ఒక అద్భుత దృశ్యంగా నిలవనుందని ఆయన పేర్కొన్నారు. అన్ని అంశాలను క్షుణ్ణంగా సమీక్షించిన అనంతరం వేదికపై తుది నిర్ణయాన్ని త్వరలో ప్రకటిస్తామని రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు తెలిపారు. సామూహిక కృషికి పిలుపునిస్తూ, మహానాడు 2026 పార్టీ చరిత్రలో మరో మైలురాయిగా నిలిచేందుకు కార్యకర్తలు సన్నిహిత సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. పర్యటనలో ఆయనవెంట ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ముఖ్యమంత్రి కార్యక్రమ సమన్వయకర్త మంతెన సత్యనారాయణ, మండల కోఆర్డినేటర్ దామచర్ల సత్య, పీపీపీ కిమిడి నాగార్జున, నెల్లిమర్ల ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజు తదితరులున్నారు.

# వైసీపీ నాటకాలు ఇకపై చెల్లవు

అమరావతి (చైతన్య రథం): రాయలసీమపై ప్రేమ పుట్టుకొచ్చినట్టు వైసీపీ కారుస్తోన్న మొసలి కన్నీలు ప్రజలకు అర్ధంకానిదేం కాదని ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నుల శాఖామాత్యులు పయ్యావుల కేశవ్ ఎద్దేవా చేశారు. ఏపీ సచివాలయంలోని ప్రచార విభాగంలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల మాట్లాడుతూ నేడు రాయలసీమ మీద అవ్యాజ ప్రేమ చూపుతున్న వైసీపీ నాయకులు.. అధికారంలో ఉన్న ఐదేళ్లలో సీమకు ఏంచేశారని ప్రశ్నించారు. కనీసం కాల్వల్లో తట్ట మట్టి తీశారా? కనీసం కొట్టుకుపోయిన అన్నమయ్య డ్యాంవైపు తిరిగి చూశారా? రాయలసీమ ప్రాజెక్ట్‌ను చంపింది మీరు కాదా? అని జగన్‌ను నిలదీశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఎన్జీటీ ఆదేశాలతో వైసీపీ హాయాంలోనే ఆగిపోయిందని, మరి అలాంటప్పుడు ఆగిపోయిన ప్రాజెక్ట్‌ను మళ్లీ మేము ఏలా ఆపగలమని ప్రశ్నించారు. బట్టకాల్చి మీదవేసే బుద్ధి ఉన్న మీరు మారరని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ సభలో అప్పటి మంత్రి హరీష్‌రావు రాయలసీమ ప్రాజెక్ట్‌ను ఆపింది మేమేనని చెప్పలేదా? అని నిలదీశారు. గతంలో వైఎస్సార్ సీఎంగా ఉన్న సమయంలో మిగులు జలాల్లో వాటా అడగము అని రాసి ఇవ్వలేదా? అని ప్రశ్నించారు. మాజీ సియం జగన్ హాయాంలో చీఫ్ సెక్రటరీ, ఈఎన్సీ రాయలసీమ ప్రాజెక్ట్‌పై ఏమని వ్రాసారో తెలుసా.. రాయలసీమ ప్రాజెక్ట్ అసలు ఇరిగేషన్ ప్రాజెక్ట్ కాదు మేము కేవలం స్టడీ చేస్తున్నామని రాయలేదా.. ఆ అఫిడవిట్లు



- రాయలసీమ ప్రాజెక్ట్‌ను రాజకీయంగా వాడుకోవాలని చూడటం హేయం
- సీమపై ప్రేమను కురిపిస్తూ.. మరోసారి రాజకీయం చేయాలని చూస్తుంది
- వైసీపీ హాయాంలోనే ఎన్జీటీ ఆదేశాలతో ప్రాజెక్ట్ ఆగిపోయింది..
- సీమకు రూ.40 వేల కోట్లతో హార్టీకల్చర్ హబ్ తెస్తున్నాం
- ఒకే ఏడాదిలోనే హంద్రీనీవాకు నిధులిచ్చి.. పనులు పూర్తి చేసిన ఘనత మాది
- సీమ అభివృద్ధికి మీరెంత ఖర్చుచేశారో చర్చిద్దాం రండి..
- జగన్ వైఖరిపై దుమ్మెత్తిపోసిన మంత్రి పయ్యావుల కేశవ్

చూపమంటారా? ప్రజలను మళ్లీ మోసం చేయడానికి మీరు ఎప్పుడూ రాజకీయం కోసం రాయలసీమను వాడుకునే విధంగా మరోసారి రాజకీయం చేస్తున్నార న్నారని మంత్రి పయ్యావుల ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎన్టీయార్ హాయాంలో గాలేరు నగరి, హంద్రీనీవా, తెలుగుగంగ ఈ మూడు ప్రాజెక్ట్‌లు ప్రారంభమయ్యాయని మంత్రి అన్నారు. నేడు రాయలసీమ సస్యశ్యామలానికి ఈ మూడు ప్రాజెక్ట్‌లు కారణం కాదా అని అన్నారు. కాని మీరు ఇన్ని సంవత్సరాల్లో రాయలసీమకు చుక్క నీరందించారా అని ప్రశ్నించారు. జగన్ మోహన్ రెడ్డి ఈ మూడు ప్రాజెక్ట్ లకు ఏం చేశారు.. రాయలసీమ అభివృద్ధికి ఎంత ఖర్చు పెట్టారో చర్చకు రావాలని సవాల్ విసిరారు. అదే మా పాలనలో ఒక్క సంవత్సరంలోనే హంద్రీనీవా ప్రాజెక్ట్‌కు రూ. 3,700 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఒకే సంవత్సరంలో కేటాయింపులు, ఆదే సంవత్సరంలో పనులు ప్రారంభించి పూర్తి చేయడం జరిగిందని ఇది చరిత్రలో ఒక రికార్డు అని అన్నారు. అంతే కాకుండా మరో రూ. 2వేల కోట్లు ఖర్చు చేయనున్నామని తెలిపారు. మీ హాయాంలో ఐదేళ్లలో మీరు రాయలసీమ పేరు పలకడానికి కూడా సాహసించలేదని, కాని మేము రూ. 40వేల కోట్లతో రాయలసీమ హార్టీకల్చర్ హబ్ పెడతామని, రాయలసీమను అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. రాయలసీమపై మీ మొసలి కన్నీరు కార్చితే నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరన్నారు.

రాయలసీమ ప్రాజెక్ట్ కంటే తక్కువ ఎత్తులో ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం మేము పూర్తి చేశాము కదా.. మళ్లీ రాయలసీమ ప్రాజెక్ట్ ఎందుకన్నారు. ఎటువంటి అభ్యంతరాలు లేకుండా ముచ్చుమర్రి పథకం పనిచేస్తుంది.. అన్ని అనుమతులు తెచ్చాము కదా అని మంత్రి వివరించారు. కేవలం వివాదం, ప్రాంతాల మధ్య విద్వేషాలు సృష్టించడానికి ఇటువంటి చర్యలకు దిగుతున్నారని విమర్శించారు. మీ పాలనలో రాయలసీమ ప్రాజెక్ట్ పై స్టే విధిస్తే మీరు ఏం చేశారని కనీసం ఒక్క ప్రయత్నం కూడా చేయలేదు అని విమర్శించారు. ప్రక్క రాష్ట్రంలోని తుంగభద్ర డ్యాం గేట్లు కొట్టుకుపోతే తక్షణం స్పందించామని, గేట్లు పెట్టడానికి కుదరదు అన్న పరిస్థితి నుండి దేశంలోనే నిపుణులను తీసుకువచ్చి పంట నష్టపోకుండా చర్యలు తీసుకోగలిగామన్నారు. ఇప్పటికే 33 గేట్లలో 18 గేట్లు మూడు నెలల్లోనే బిగించడం జరిగిందని,వర్షాలు వచ్చే లోపు మిగిలిన గేట్లు కూడా బిగిస్తామన్నారు. రాయలసీమకు మీరు దగా చేశారని, రాయలసీమను వాడుకుని వదిలివేసింది ఒక్క జగన్ మాత్రమే అని అన్నారు. ఉరవకొండ జలదీక్ష సమయంలో మూడు నెలల్లో హంద్రీనీవా పూర్తి చేస్తామని హామి ఇవ్వాలేదా మరి ఐదేళ్ల కాలంలో ఒక్క రూపాయి ఖర్చు చేయలేదని ఎద్దేవ చేశారు. మీ కడుపు మంటను రైతుల కన్నీళ్లుగా మార్చవద్దని మంత్రి హితవు పలికారు.

## ఉపేక్షించేది లేదు!

*- బాలల హక్కుల పరిరక్షణకు కమిషన్ చర్యలు: వేటుకూరి*



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో బాలల సంక్షేమం, రక్షణకు సంబంధించి పలు అంశాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ వేగవంతమైన చర్యలు చేపట్టిందని కమిషన్ చైర్మన్ వేటుకూరి ఏవీఎస్ సూర్యనారాయణ రాజు శుక్రవారం తెలిపారు. ఏప్రిల్ 2నుండి 9 వరకు జరిగిన కార్యకలాపాల్లో భాగంగా, శిశు సంరక్షణ సంస్థలు, పాఠశాలలు, వసతి గృహాల్లో ఎల్‌పీజీ కొరత రాకుండా చూడాలని సివిల్ సప్లైస్ అధికారులను అప్రమత్తం చేసి నిరంతర సరఫరా కలిగేలా చూశామని అన్నారు. శ్రీకాకుళం జిల్లా హిరమండలంలో గిరిజన కుటుంబానికి చెందిన బాలికపై లైంగిక దాడికి పాల్పడిన ఉదంతంపై కమిషన్ సభ్యులు పి నాగమానస, గంగ సూర్యనారాయణ, చల్ల మధుసూదనరావు పర్యటించి విచారణ జరిపి ఇచ్చిన నివేదికపై తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించినట్టు వేటుకూరి ఏవీఎస్ సూర్యనారాయణ రాజు వివరించారు. పాతపట్నం బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో రైలింగ్‌నుంచి పడి చనిపోయిన విద్యార్థిని పూజిత కుటుంబాన్ని కోటబొమ్మాళిలో పరామర్శించిన కమిషన్ సభ్యులు.. అనంతరం ప్రమాదం జరిగిన పాతపట్నం పాఠశాలను సందర్శించారు. అక్కడి పరిస్థితులు, భద్రతాలోపాలు, నిర్లక్ష్యం వంటివి గుర్తించి అందించిన నివేదికను కలెక్టరుకు పంపించి చర్యలు తీసుకోవాలని చైర్‌పర్సన్ ఆదేశాలు ఇచ్చారు. అన్నమయ్య జిల్లాలో మధ్యాహ్న భోజనంలో బల్లిపడిన ఘటనపై కమిషన్ సభ్యులు కెజివి వెంకట పద్మలత, ఉండవల్లి గాంధీబాబు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ఇచ్చిన నివేదికపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విశాఖపట్నంలోని పెందుర్తి మండలం నాయుడు తోటలోని ఒక స్కూల్లో విద్యా హక్కు చట్టము, 2009 కింద తన కుమారునికి అడ్మిషన్ ఇవ్వలేదని ధనకొండ మహేష్ చేసిన ఫిర్యాదుపై జిల్లా విద్యాధికారి విచారణ జరిపి వెంటనే తగిన చర్య తీసుకుని కమిషన్‌కు తెలియచేయాలని ఆదేశించామన్నారు.అల్లూరి సీతా రామరాజు జిల్లా పాడేరులో పాఠశాలలు, కెజివివిలు, సంక్షేమ వసతి గృహాల్లో బాలల రక్షణ సమస్యలపైన కమిషన్ సభ్యులు ఉండవల్లి గాంధీబాబు సమీక్ష సమావేశం జరిపారని.. ఈనెల 14 వరకు ఆ జిల్లాలో గాంధీ సమీక్షలు జరుపుతారని పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లాలో బాలికపై లైంగిక వేధింపుల కేసులో సంబంధిత పోలీసు అధికారులకు 15 రోజుల్లో నివేదిక సమర్పించాలని సూచించి నివేదికతోపాటు ఛార్జ్ షీట్, మెడికల్ రిపోర్ట్ 15రోజుల్లో పంపాలని కమిషన్ ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో మైనర్‌పైన లైంగిక దాడి, వేధింపులు, బాలిక కుటుంబాన్ని బెదిరించడం గురించి బాలిక తల్లి నుంచి కమిషన్‌కు ఫిర్యాదు రాగా.. ఫిర్యాదుపై విచారణ జరిపి, తక్షణమే తగిన చర్యలు తీసుకుని, ఆ చర్యల నివేదికను కమిషన్‌కు పంపాలని ఎన్టీఆర్ జిల్లా ఎస్పీని కమిషన్ ఆదేశించామన్నారు. కాకినాడ జిల్లాలో కుమారుడిని ఊచతో కొట్టి వాతలు పెట్టిన ఘటనపై పత్రికల్లో వచ్చిన వార్తలపై తగిన చర్యలు తీసుకోవాలని ఎస్పీని కమిషన్ ఆదేశించింది. కోనసీమ జిల్లా అంబాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మైనర్ విద్యార్థి సిహెచ్ మణికంఠ గాయపడిన ఘటనపై సంబంధిత సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని కమిషన్ సభ్యురాలు డా. పి. నాగమానస ఆదేశించారనీ, రాష్ట్రంలో బాల బాలికల హక్కుల పరిరక్షణకు కమిషన్ కట్టుబడి ఉందని, బాల బాలికల విషయంలో ఎలాంటి ఇబ్బంది ఏర్పడిన కఠిన చర్యలు తప్పవని కమిషన్ చైర్మన్ వేటుకూరి ఏవీఎస్ సూర్యనారాయణ రాజు తెలిపారు.

### విజయవాడ నుంచి హైదరాబాద్‌కు

## ఫ్లై91 విమాన సర్వీసులు ప్రారంభం



గన్నవరం (చైతన్య రథం): విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి హైదరాబాద్‌కు మరో విమాన సర్వీసును కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు శ్రీకాకుళం క్యాంప్ కార్యాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. 2024లో ప్రారంభమైన 'ఫ్లై91' సంస్థ ఉడాన్ పథకం ద్వారా అంచెలంచెలుగా ఎదిగి.. దక్షిణాది రాష్ట్రాల్లో విశేష విమాన సేవలు అందిస్తున్నట్టు కేంద్రమంత్రి కొనియాడారు. ఈనెల 17నుంచి హైదరాబాద్ వేదికగా 22 రాకపోకలు నిర్వహించేందుకు ముందుకొచ్చిన ఆ సంస్థ నిర్వాహకులను అభినందించారు. త్వరలో దుబాయ్, వారణాసి, కొచ్చితోపాటు ఇతర సర్వీసుల రాకపోకలకు చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. విజయవాడ, రాజమహేంద్రవరం, కడప విమానాశ్రయాల అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నట్టు వెల్లడించారు. విశాఖపట్నంలోని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ పనులు జూన్‌నాటికి పూర్తిచేసుకుని.. జులైలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు చేతులమీదుగా ప్రారంభించేందుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. గోవా కేంద్రంగా దేశవ్యాప్తంగా ప్రాంతీయ విమాన సేవలు అందిస్తున్న ఈసంస్థకు చెందిన సర్వీసును స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్‌తో కలిసి రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర ప్రయాణికులకు బోర్డింగ్ పాస్ అందజేసి ప్రారంభించారు. రాష్ట్రంలో విజయవాడతోపాటు రాజమండ్రి విమానాశ్రయం నుంచి తొలుత తన సర్వీసులను హైదరాబాద్‌కు ఫ్లై 91 సంస్థ ఆరంభిస్తోంది. విజయవాడ నుంచి ఉదయం 7.30కు బయలుదేరి హైదరాబాద్‌కు 8.40కు ఈ రోజువారీ సర్వీసు చేరుకుంటుంది. ఏప్రిల్ 17 నుంచి మరో సర్వీసును కూడా విజయవాడ నుంచి హైదరాబాద్‌కు నడపనున్నట్టు అధికారులు తెలిపారు.

**ప్రయాణ సదుపాయాల విస్తృతి.. అభివృద్ధికి సూచిక: కొల్లు**

రాష్ట్రంలో ప్రతి ప్రాంతానికి ఎయిర్ కనెక్టివిటీ పెరగడమంటే రాష్ట్రాభివృద్ధి విస్తరణకు సూచికలాంటిదని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. "ఫ్లై 91' సంస్థ విజయవాడ హైదరాబాద్ మధ్య నూతన సర్వీసులు అందుబాటులోకి తీసుకురావడం ఆనందంగా ఉందన్నారు. ఒకప్పుడు విజయవాడ ఎయిర్ పోర్ట్ అంటే చిన్న రేకుల షెడ్‌తో ఉండేది. ఈరోజు ఇంటర్నేషనల్ ఫ్లైట్స్ కూడా నడపగలిగేటటువంటి స్థాయిలో ఎయిర్ పోర్ట్‌ని మనం అభివృద్ధి చేసుకున్నాం. త్వరలో కొత్త టెర్మినల్ ఏర్పాటవుతుంది, రన్‌వే కూడా విస్తరించే పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. రాబోయే కాలంలో మరింత కనెక్టివిటీ ఇక్కడినుంచి జరగబోతోంది. రాష్ట్రంలో ప్రస్తుతం ఏడు ఎయిర్ పోర్ట్స్ ఉన్నాయి. మరో తొమ్మిది కొత్త విమానాశ్రయాలు రాబోతున్నాయి. ప్రతి జిల్లాకి కనెక్టివిటీ రావాలి. పోర్ట్స్‌కి కనెక్టివిటీ రావాలి. కార్గోకి కూడా ఇక్కడి నుంచి ఎక్కువ అవకాశాలున్నాయి. రాష్ట్రం అభివృద్ధి దిశగా ప్రయాణాన్ని ఇదే వేగంతో కొనసాగించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.



*తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్ రెడ్డి శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన వారి సమస్యలకు మంత్రి పరిష్కార మార్గం చూపించారు. ప్రజాహితం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, సమస్యల పరిష్కారంపై పూర్తి దృష్టిపెట్టామని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.*

# విద్యుత్ పనులు వేగవంతం

**- మంత్రులు గొట్టిపాటి, నారాయణ ఆదేశం**



అమరావతి (చైతన్య రథం): అమరావతి రాజధాని ప్రాంతంలో విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, పురపాలక మంత్రి పొంగూరు నారాయణ అధికారులకు ఆదేశించారు. సచివాలయంలో సీఆర్డీఏ, విద్యుత్ శాఖ అధికారులతో మంత్రులు సమీక్ష నిర్వహించారు. సమావేశానికి సీఆర్డీఏ కమిషనర్ విజయరామరాజు, సీపీడీసీఎల్ సీఎండీ పుల్లారెడ్డిలతోపాటు ఇరు శాఖలకు సంబంధించిన ఇతర అధికారులు హాజరయ్యారు. రాజధాని పరిధిలో చేపట్టిన విద్యుత్ శాఖ పనుల పురోగతిపై ఇరువురు మంత్రులు సమగ్రంగా చర్చించారు. పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా వేగంగా పూర్తి చేయాలని మంత్రులు గొట్టిపాటి, నారాయణ అధికారులను ఆదేశించారు. మాస్టర్ ప్లాన్‌లో ఎలాంటి మార్పులు చేయకుండా విద్యుత్ నిర్మాణ పనులు కొనసాగించాలని సూచించారు. ముఖ్యంగా హైటెన్షన్ లైన్ల మార్పిడిపై ఇరు శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి పనులను సమయానికి పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. అలాగే, న్యాయమూర్తులు, మంత్రులు, ప్రజాప్రతినిధులు, అఖిల భారత సర్వీసు అధికారుల నివాసాలకు నిరంతర విద్యుత్ సరఫరా అందేలా తీసుకోవాల్సిన జాగ్రత్తలపైనా సమావేశంలో చర్చించారు. రాజధాని అభివృద్ధిలో విద్యుత్

# ఎండలు.. వర్షాలు.. జాగ్రత్త

***- వాతావరణ శాఖ ముందస్తు హెచ్చరిక***



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో నెలకొన్న విభిన్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఎండతీవ్రత, పిడుగులతో కూడిన అకాల వర్షాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. ఎండ తీవ్రత, వడగాలులు, ఉక్కపోతపట్ల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శుక్రవారం ఈ సీజన్లో గరిష్ఠ ఉష్ణోగ్రత కాకినాడ జిల్లా కరపలో 44.1 డిగ్రీల సెంటీగ్రేడ్, కడపలో 43.6 నమోదైందని.. అలాగే 22 జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వెల్లడించారు. కడపలో 19 మండలాలు, నంద్యాలలో 11, మార్కాపురంలో 7, ఎన్టీఆర్‌లో 4, ఇతర జిల్లాల్లో కలిపి మొత్తంగా 67 మండలాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్టు తెలిపారు. శనివారం ఉత్తరాంధ్ర జిల్లాల్లో వడగాల్పులు, కోస్తా, రాయలసీమ జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైందుకు అవకాశం ఉందన్నారు. శ్రీకాకుళం 8, విజయనగరం 20, పార్వతీపురం మన్యం 14, అల్లూరి 1, పోలవరం 6, అనకాపల్లి 5, కాకినాడ 2, తూర్పుగోదావరి 4, ఏలూరు 3, ఎన్టీఆర్ 3 మండలాల్లో (66) తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ వెల్లడించారు. అలాగే 79 మండలాల్లో వడగాలులు ప్రభావం చూపనున్నట్లు తెలిపారు. ఆదివారం మొత్తంగా 93 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందన్నారు. శుక్రవారం కాకినాడ జిల్లా కరపలో అత్యధికంగా 44.1 డిగ్రీల సెంటిగ్రేడ్, శ్రీసత్యసాయి జిల్లా తలుపులలో అత్యల్పంగా 41డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వెల్లడించారు. ఎండలో బయటకు వెళ్లేప్పుడు తలకి టోపి పెట్టుకోవాలని, తెలుపురంగు కాటన్ వస్త్రాలు ధరించాలన్నారు. అదేవిధంగా కళ్ల రక్షణ కోసం సన్‌గ్లాసెస్ ఉపయోగించాలన్నారు. చెవుల్లోకి వేడిగాలి వెళ్ళకుండా జాగ్రత్త పడాలని, గుండె సంబంధిత వ్యాదులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగరాదని సూచించారు. నిమ్మకాయ నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు, మంచినీరు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. మరోవైపు తెలంగాణ, రాయలసీమ,తమిళనాడు మీదుగా కొనసాగుతున్న ద్రోణి ప్రభావంతో చెదురుమదురుగా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. ఉరుములతో కూడిన వర్షం పడేటప్పుడు పొలాల్లో పని చేసే రైతులు, పశు కాపరులు చెట్ల క్రింద నిలబడరాదని హెచ్చరించారు.

# న్యాయశాఖ పటిష్టతకు చర్యలు

**పబ్లిక్ లిటిగేషన్ పాలసీపై మంత్రివర్గ ఉపసంఘం భేటీ**



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో న్యాయ శాఖ పటిష్టతకు ప్రణాళికబద్ధ చర్యలు తీసుకునేందుకు కార్యాచరణ చేపట్టినట్టు రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా వ్యాజ్య విధానం– 2025" (ఏపీ స్టేట్ పబ్లిక్ లిటిగేషన్ పాలసీ)ను పరిశీలించడానికి ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం శుక్రవారం భేటీ అయింది. వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ మంత్రి ఎన్ఎండి ఫరూక్, హోం మంత్రి వంగలపూడి అనిత, వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్‌లు న్యాయశాఖ ఉన్నతాధికారులతో విస్తృతంగా చర్చించారు. న్యాయశాఖలో తప్పనిసరి వ్యాజ్యాలను తగ్గించడం, సకాలంలో ప్రభావవంతమైన వివాద పరిష్కారాన్ని నిర్ధారించడం, పారదర్శకత, జవాబు దారీతనం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో మంత్రివర్గ ఉప సంఘంను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా వ్యాజ్య విధానం"పై పలు నిర్ణయాలను రూపొందించడంలో భాగంగా మంత్రులు విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడారు. అనవసరమైన వ్యాజ్యాలను తగ్గించడానికి, కేసుల పరిష్కార వేగవంతానికి, పాలన సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి, పరిపాలనా స్థాయిలో వివిధ పద్ధతులను సమీక్షించి మంత్రుల సంఘం సూచనలు చేస్తుందని మంత్రి తెలిపారు. ముందస్తు కేసు నిర్వహణ ద్వారా అప్పీళ్లను న్యాయంగా దాఖలు చేయడానికి, విధానపరమైన జాప్యాలను తొలగించడానికి చర్యలను కూడా మంత్రుల సంఘం సూచిస్తుందని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ వివాద పరిష్కారాన్ని సమీక్షించడం, ప్రోత్సహించడం,లోక్ అదాలత్‌లను సంస్థాగతీకరించడం తదితర అంశాలపై కూడా పూర్తి స్థాయిలో దృష్టి సారించి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. న్యాయశాఖ ను మరింత పటిష్టం చేసేందుకు ప్రణాళిక బద్ధంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరుగుతుందని న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాలలో ఇప్పటికే అమల్లో ఉన్న లిటిగేషన్ పాలసీని పరిశీలించి, అక్కడ చేపట్టిన చర్యలు, సంస్కరణలు, ఇతర అంశాలను కూలంకషంగా పరిశీలించి, మన రాష్ట్రంలో లిటిగేషన్ పాలసీని పటిష్టంగా అమలు చేయాలని మంత్రివర్గ ఉప సంఘం సమావేశంలో పాల్గొన్న మంత్రులు ఫరూక్, అనిత, సత్య కుమార్ లు సూచించారు. ఈ సమావేశంలో న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభా దేవి, సిబ్బంది పాల్గొన్నారు.

# సర్క్యులర్ ఎకానమీపై రాష్ట్రస్థాయి ఐడియాథాన్

**- యువతలో సృజనాత్మకతకు వేదిక**




అమరావతి (చైతన్య రథం): పర్యావరణ పరిరక్షణ, స్థిరమైన అభివృద్ధి అనే లక్ష్యాలతో నేటి ప్రపంచం ముందుకు సాగుతున్న తరుణంలో "సర్క్యులర్ ఎకానమీ" అనే భావనకు విశేష ప్రాధాన్యం ఏర్పడింది. కళాశాలస్థాయినుంచే విద్యార్థుల్లో ఆ దిశగా అవగాహన కృలించడం వల్ల సామాజిక స్పృహనూ పెంపొందించినవాళ్లమవుతామన్నారు ఏపీ కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ పి.క్రిష్ణయ్య. ఆ లక్ష్యంతోనే ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి– ఉన్నత విద్యా కమిషనరేట్‌తో కలిసి రాష్ట్రస్థాయిలో "స్టేట్ లెవల్ సర్క్యులర్ ఎకానమీ ఐడియాథాన్" అనే వినూత్న కార్యక్రమం నిర్వహించింది. ప్రధాన్ మంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో, యుక్తి –రైజ్ అనే సంస్థ సహకారంతో గురువారం విజయవాడలోని మేరీ స్టెల్లా కాలేజీ ఆడిటోరియంలో ఐడియాథాన్ పోటీలను నిర్వహించింది. ఈ ఐడియాథాన్ ప్రధాన లక్ష్యం వ్యర్థాలను సంపదగా మార్చే ఆవిష్కరణల దిశగా విద్యార్థులను ప్రోత్సహించడం. అలాగే స్థిరత్వం, సర్క్యులర్ ఎకానమీ ఆలోచన, వ్యాపారారంభ దృక్పథం వంటి అంశాలలో యువతకు అవగాహన కల్పించడం కూడా ముఖ్య ఉద్దేశ్యం. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్‌లోని ఉన్నత విద్యాసంస్థల్లో చదువుతున్న అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు పాల్గొనేందుకు అవకాశం కల్పించింది ఉన్నత విద్యాశాఖ. ఈ ఐడియాథాన్‌లో ప్లాస్టిక్, టెక్స్టైల్ వ్యర్థాలు, వ్యవసాయ అవశేషాలు, పట్టణ ఘన వ్యర్థాలవంటి వాటిని రీసైక్లింగ్ చేసి ఉపాధి పొందే మార్గాలను సూచించి ప్రజెంట్ చేయమని కోరడం జరిగింది.

"సృజన" పేరుతో జరిగిన పోటీల్లో మెరుగైన ఆలోచన పంచుకోవాలనీ, "ఆకృతి " పేరుతో నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు వ్యర్థాలతో నేరుగా ఉత్పత్తులను తయారు చేసి ప్రదర్శించమనీ పిలుపునివ్వడంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు స్పందించారు. దాదాపుగా ఐదొందల దరఖాస్తులను పరిగణనలోకి తీసుకుని జ్యూరీ ద్వారా స్క్రీనింగ్ చేసి... యాభై బృందాలను పోటీలకు ఆహ్వానించడం జరిగింది. విజయవాడలోని మేరీ స్టెల్లా ఆడిటోరియంలో నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు తమ ఆలోచనలను కాన్సెప్ట్ నోట్ రూపంలో సమర్పించి, జ్యూరీ ముందు ప్రజెంటేషన్ ఇచ్చారు. మరికొందరు వ్యర్థాలతో రకరకాల ఉత్పత్తులను తయారు చేసి ప్రదర్శించారు. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు మొదటి బహుమతి రూ.15,000, రెండవ బహుమతి రూ.10,000, మూడవ బహుమతి రూ.5,000 కాగా, రూ.2,500 చొప్పున రెండు కన్సొలేషన్ బహుమతులను ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి అందజేసింది. సృజన విభాగంలో మేరీ స్టెల్లా కళాశాలకు చెందిన సాయిలత బృందం ప్లాస్టిక్ డబ్బాలకు ప్రత్యామ్నాయంగా చింత గింజలతో చేసిన డబ్బాలను తయారు చేసి ప్రజెంటేషన్ ఇచ్చి ప్రథమ బహుమతిని గెలుచుకుంది. ఆకృతి విభాగంలో బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుకుంటున్న తారకేశ్వరి అరటినారతో శానిటరీ న్యాప్కిన్లను వేదికపైన తయారు చేసి మొదటి బహుమతిని అందుకుంది. ఈ కార్యక్రమం ద్వారా యువతలో సృజనాత్మక ఆలోచనలు వెలుగులోకి రావడంతో పాటు, పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడే కొత్త పరిష్కారాలు అందుబాటులోకి వస్తాయని రైజ్ సంస్థ వ్యవస్థాపకురాలు యశశ్విని పెద్ది అన్నారు. "వేస్ట్‌ను వెల్త్‌గా మార్చండి –సర్క్యులర్ భవిష్యత్తు కోసం ఆవిష్కరించండి" అనే సందేశంతో ఈ ఐడియాథాన్ విద్యార్థుల్లో కొత్త ఆలోచనలకు నాంది పలుకుతోంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, యువత తమ ప్రతిభను చాటుకొని, సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలతో ముందుకు రావాలని, అలాంటి వారిని ప్రోత్సహించడానికి ఏపీ కాలుష్య నియంత్రణ మండలి ఎప్పుడూ ముందు ఉంటుందని' క్రిష్ణయ్య అన్నారు. రూసా నోడల్ అధికారి విజయ్ భాస్కర్, ఏపీపీసీబీ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ శ్రీనివాస్, ఉన్నత విద్యాశాఖ గైడెన్స్ ఆఫీసర్ సీ.హెచ్ తులసి, మెరీ స్టెల్లా ప్రిన్సిపల్ ఎలియాసమ్మ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం



## బోగాపురం ప్రారంభోత్సవానికి

# ఖరారైన ముహూర్తం

### ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి రంగం సిద్ధం

విశాఖపట్నం (చైతన్య రథం): ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల, ఏపీ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. జూలై మొదటివారంలో ఈ విమానాశ్రయం ప్రారంభం కానుండటంతో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారిపోనున్నాయి. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు తుది దశకు చేరుకున్నాయి. జూలై 5 లేదా 8న ఈ విమానాశ్రయాన్ని ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించారు.

యుద్ధ ప్రాతిపదికన పనులు: విమానాశ్రయ ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఇప్పటికే ఆహ్వానం పంపారు. మోదీ షెడ్యూల్ ఆధారంగా జూలై 5 లేదా 8 తేదీల్లో ఒకటి ఖరారు కానుంది. జూన్ 30నాటికి మిగిలిన అన్ని పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం అదనపు సిబ్బందిని మోహరించి రాత్రింబవళ్లు పనులు కొనసాగిస్తున్నారు.

ఇమ్మిగ్రేషన్ హోదా..: అంతర్జాతీయ విమానాల రాకపోకల కోసం అవసరమైన ఇమ్మిగ్రేషన్ స్టేటస్ నోటిఫికేషన్‌ను త్వరగా పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఈ విమానాశ్రయాన్ని కస్టమ్స్ ఎయిర్‌పోర్ట్‌గా కేంద్రం నోటిఫై చేసింది.

కనెక్టివిటీ, మౌలిక సదుపాయాలు: విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులకు ట్రాఫిక్ కష్టాలు లేకుండా ప్రభుత్వం భారీ ప్రణాళికలు సిద్ధం చేసింది. విశాఖపట్నంనుంచి భోగాపురం వెళ్లే మార్గంలో అత్యంత రద్దీగా ఉండే ఆనందపురం జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి ఫ్లై ఓవర్ అలైన్‌మెంట్‌ను ఖరారు చేశారు. దీనికి సంబంధించిన డీపీఆర్ 45 రోజుల్లో సిద్ధం కానుంది.

**డబుల్ డెక్కర్ మెట్రో కారిడార్..**

భోగాపురం వరకు మెట్రో సౌకర్యాన్ని కల్పించేందుకు రైట్స్ సంస్థ సవరించిన డీపీఆర్‌ను సిద్ధం చేస్తోంది. ఇది డబుల్ డెక్కర్ మోడల్‌లో ఉండబోతోంది. విశాఖ స్టీల్ ప్లాంట్ నుంచి భోగాపురం వరకు ఈ కారిడార్ విస్తరించనుంది.

**కోస్టల్ కారిడార్, కొత్త రోడ్లు..**

రోడ్ నంబర్ 12, 14 పనుల కోసం అటవీ, రక్షణ శాఖల అనుమతులను వేగవంతం చేశారు. తీర ప్రాంతం వెంట విశాఖను భోగాపురంతో కలిపే ప్రత్యేక కోస్టల్ కారిడార్ పనులు కూడా ఊపందుకున్నాయి.

ప్రాముఖ్యం, ప్రయోజనాలు: భోగాపురం ఎయిరోసిటీ, ఐటీ హబ్స్, లాజిస్టిక్ పార్కుల వల్ల ఈ ప్రాంతంలో వేలాది మందికి ఉపాధి లభించనుంది.

పర్యాటక రంగం: అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఈ విమానాశ్రయం వల్ల ఉత్తరాంధ్రలోని పర్యాటక ప్రాంతాలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుంది.

వ్యాపార కనెక్టివిటీ: ఫార్మా, మత్స్య పరిశ్రమల ఎగుమతులకు ఈ విమానాశ్రయం కేంద్ర బిందువుగా మారనుంది.

**ఉత్తరాంధ్ర ప్రాంతానికి ఇదో మైలు రాయి: రామ్మోహన్**

భోగాపురం ఎయిర్ పోర్టు, మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టు త్వరలో పూర్తవుతాయని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఏపీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు జూలై మొదటివారంలో ప్రారంభించటానికి చర్యలు చేపట్టామని తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి ఇదో మైలురాయని ఉద్ఘాటించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతుల మీదుగా భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభించటానికి ప్రయత్నిస్తున్నామని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

## వైసీపీ నేతలు చరిత్ర హీనులుగా మిగిలారు: రామ్మోహన్‌నాయుడు

శ్రీకాకుళం (చైతన్య రథం): రాజధాని అమరావతిపై జగన్ విషం చిమ్ముతున్నారని కేంద్ర మంత్రి రామ్మోహన్నాయుడు మండిపడ్డారు. పార్లమెంట్‌లో అమరావతికి చట్టబద్ధత బిల్లును వ్యతిరేకించి, వైకాపా నేతలు చరిత్రహీనులుగా మిగిలారని విమర్శించారు. కేంద్రం సహకారంతో శ్రీకాకుళం జిల్లాలో చేస్తున్న అభివృద్ధి పనుల గురించి ఆయన వివరించారు. త్వరలో వంశధార ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామన్నారు. వంశధారపై నేరేడు బ్యారేజీ నిర్మించేందుకు కేంద్రం నుంచి గెజిట్ నోటిఫికేషన్ తెచ్చామన్నారు.

## గొడ్డళ్లు సిద్ధం చేసుకున్నారా?

**- వైసీపీ, జగన్‌పై సోమిరెడ్డి సెటైర్లు**

నెల్లూరు (చైతన్య రథం): "ఆంధ్రజ్యోతిని, రాధాకృష్ణను లేకుండా చేస్తా"మంటూ వైసీపీ చేస్తోన్న ఓవరాక్షన్‌పై సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సెటైర్లు వేశారు. "బాబాయిని లేపేసినట్టు లేపడానికి గొడ్డళ్లు సిద్ధం చేసుకున్నారా? ఆర్కేను లేకుండా చేస్తే.. తల్లిదండ్రులు, కుటుంబాలను దూషించే వైసీపీ నేతల్ని ఏంచేయాలి?" అంటూ ప్రశ్నించారు. "చింతామణిలో పిల్లిలా దాక్కున్న పెద్దమనిషి కూడా.. 'మగాళ్లయితే రండ్రా' అంటూ సవాల్ చేయడం సిగ్గుచేటని అంటూనే.. "నెలల తరబడి జైలు జీవితం గడిపొచ్చినోళ్లు సీనియర్ జర్నలిస్టు రాధాకృష్ణను బెదిరించడం విడ్డూరంగా ఉంద"ని వ్యాఖ్యానించారు. వైసీపీ అనుచిత వైఖరిపై సోమిరెడ్డి నెల్లూరులో మీడియాతో మాట్లాడుతూ.. "ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా వైసీపీ నేతల ఆలోచనా విధానంలో మార్పు లేదు. అధికారంలోకి వస్తే తొలిసంతకం ఆంధ్రజ్యోతి రద్దుపై చేస్తారంట.. చాలా గొప్ప మేనిఫెస్టోనే. ఇదేమైనా ఉత్తర కొరియా అనుకుంటున్నారా? మీరంతా నియంతలమని ఫీలవుతున్నారా?" అంటూ నిలదీశారు. రాధాకృష్ణను స్టేషన్ల చుట్టూ తిప్పుతానని జగన్‌రెడ్డి వ్యాఖ్యానించడాన్ని తప్పుబడుతూ.. "అక్రమ కేసులు బనాయించడం జగన్‌రెడ్డికి ఏమైనా కొత్తా. రామోజీరావు మంచానవుంటే కూడా వదలకుండా అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేయడానికి తీవ్రంగా ప్రయత్నించిన వ్యక్తి జగన్ రెడ్డి. రాధాకృష్ణ ఆస్తుల మీదకూ పోయారు. ఆయనపైనా అక్రమ కేసులు పెట్టారు. అప్పుడే ముఖ్యమంత్రి అయిపోతున్నట్టు జగన్‌రెడ్డి భ్రమల్లో ఉన్నాడు కాకాణి, జోగి రమేష్, అంబటి, కొడాలి నాని, వల్లభనేని వంశీ వాడిన భాషకు వీళ్లను ఏంచేయాలి. జన్మనిచ్చిన అమ్మానాన్నలను దూషించిన వారిని లేపేయాలా?...మీరు ఇచ్చే సందేశం ఇదేనా?" అంటూ నిలదీశారు. రాజకీయ పార్టీల మధ్య సైద్ధాంతిక విభేదాలు ఉండొచ్చు, విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకోవచ్చు. అంతేకానీ కుటుంబసభ్యులను అవమానించే హక్కు ఎవరికీ లేదు. వ్యక్తిగత ప్రతిష్టను దిగజార్చే హక్కూ ఎవరికీ లేదని హైకోర్టు ధర్మాసనం నిన్న వ్యాఖ్యానించింది. జగన్‌రెడ్డిని సూటిగా ప్రశ్నిస్తున్నాం. సీఎంగా పనిచేశారు. రూ.3500 కోట్ల మద్యం స్కామ్‌లో అడ్డంగా బుక్కయ్యారు. జైళ్లకు పోయి వచ్చే వాళ్ల సంఖ్యకు లెక్కలేదు. ముందు దీనిగురించి మాట్లాడాలని హితవు పలుకుతున్నాం" అని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సవాల్ చేశారు.

# మావిగన్ ఒక బూటకం

**- డైవర్షన్ పాలిటిక్స్ కోసమే ఏబీఎన్‌పై దాడులు**

"అమ్మకు అన్నం పెట్టనోడు పిన్నమ్మకు పట్టుచీర కొంటానని హామీ ఇచ్చాడు అంటా".. ఇది బాగా ప్రాచుర్యంలో ఉన్న ఒక పాతసామేత. రాష్ట్రంలో ఈ మధ్య ఓ పెద్ద మనిషి రాజధానిపై చేసిన కామెంట్స్, కొత్త పేరు ప్రతిపాదనవింటే అదే సామేత గుర్తుకు వస్తుంది. మొదట అమరావతికి అనుకూలమని చెప్పి.. అధికారంలోకి రాగానే ప్రజా రాజధానిని అటకెక్కించిన ఈ పెద్ద మనిషి.. నేడు కొత్త ప్రతిపాదన తీసుకొచ్చి ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేద్దామని చెప్పడం చాలా విడ్డూరంగా ఉంది. ఆ పెద్ద మనిషి చేసిన ప్రతిపాదనతో రాష్ట్ర ప్రజలు నవ్వుకుంటున్నారు.. అంతే కాకుండా సొంత కార్యకర్తలు, నాయకులే వ్యతిరేకిస్తున్నారు. ఈ అక్కసుతోనే "అత్త మీద కోపం దుత్త మీదచూపినట్లు" రాష్ట్ర ప్రజలపై తన పగను ఎలా ప్రదర్శించాలో తెలియక.. ఏబీఎన్ సంస్థలపై దాడులకు ప్రేరేపిస్తున్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణలో పత్రికలు, టీవీ ఛానళ్లు పాత్ర ఘనసీయమైనంది.రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(ఏ) ప్రకారం బావ ప్రకటన స్వేచ్ఛ హక్కును ఉపయోగించుకుని నిజాలను ప్రజలు ముందు బహిర్గతం చేస్తాయి. అలాంటి పత్రికా సంస్థలపై దాడి అంటే ప్రజా స్వామ్యంపైనే దాడిగానే చూడాలి. నిజానికి పత్రికలు అసత్య కథనాలు ప్రచురించిన, ఒకరి హక్కులను కాలరాసిన వాటిపై ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ)కి ఫిర్యాదు చేయొచ్చు. పీసీఐ మన దేశంలో మీడియా సంస్థలను పర్యవేక్షిస్తుంది. తప్పుడు కథనాలు సృష్టించిన, ఒకరి హక్కులను హరించిన సంబంధిత సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటుంది. గతంలో అనేక పత్రికలపై పీసీఐ యాక్షన్ తీసుకున్న సందర్భాలు లేకపోలేదు. ఏబీఎన్ వార్త సంస్థ తప్పుడు వార్తలు రాస్తే.. ఆ సంస్థపై చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలే గానీ.. ఇలా అల్లరి మూకలతో దాడులు చేయించడం.. సాక్షాతూ ఆ పెద్ద మనిషే వీధి రౌడీ మాదిరి వ్యాఖ్యలు చేయడం దేనికి సంకేతం. ప్రజా తీర్పుపై కనీసం గౌరవం లేకుండా అసెంబ్లీ ముఖాన్ని కనీసం కన్నెత్తిచూడని ఈ పెద్ద మనిషిని రాష్ట్ర ప్రజలు ఎప్పుడో మరిచిపోయారు. ఏబీఎన్ రాధాకృష్ణపైవీధి రౌడీ మాదిరి ప్రవర్తించి తన వ్యాఖ్యలతో కొత్తగా పరిచయం అవుతున్నారు.

నిజాన్ని నిర్భయంగా ప్రజల ముందే ఉంచే ఏబీఎన్ సంస్థ.. మహిళలగౌరవాన్ని ఏనాడు తక్కువ చేసి చూపించలేదు. స్త్రీ అభ్యున్నతితోనే సమాజ అభివృద్ధి సాధ్యమని బలంగా నమ్మే సంస్థ. వారి హక్కులు కోసం అనేక పోరాటాలు చేసింది. నేడు




మహిళలను అగౌరవ పరుస్తూ వార్తలు రాశారని గొంతు చించుకునే ఈ అల్లరి మూకలు.. చరిత్రను కొద్ది సంవత్సరాలు ముందు తెరచి చూడాలి. 175 నియోజక వర్గాల భవిష్యత్ కోసం భూ త్యాగం చేసిన రైతులపై ఎంత నీచంగా వార్తలు రాశారు. మహిళలను వాళ్ల సొంత మీడియాలో వేశ్యలతో పోల్చినప్పుడు ఈ పెద్ద మనుషులు ఎక్కడికి వెళ్లారు. తోడబుట్టిన చెల్లెలు తమకు జరిగిన అన్యాయం కోసం కోర్టు మెట్టులు ఎక్కాల్సి వచ్చిందంటే అక్కడ మహిళలకు దక్కుతున్న గౌరవం ఎంతో అర్థం చేసుకోవాలి.

ఏది ఏమైనా మావిగన్ అనేది ఒక అనాలోచితమైన ఆలోచన. కామధేనువు లాంటి అమరావతి ప్రాంతాన్ని రాజధానిగా అభివృద్ధి చేస్తే అన్ని ప్రాంతాల వారికి చేరువుగా ఉంటుంది. అంతే కాకుండా ఇక్కడ చాలా వరకు ప్రభుత్వ భవనాలు నిర్మాణ దశలో ఉన్నాయి. కొన్ని ప్రారంభంకాగా మరికొన్ని ప్రారంభానికి సిద్దంగా ఉన్నాయి. రాజకీయాలు కోసం ప్రజలను మభ్యపెట్టేందుకు ఇలా అర్థం లేని ప్రతిపాదనలు తీసుకురావడం రాష్ట్ర భవిష్యత్ కు అంత మంచిది కాదు. ఇలాంటి వాదనలను ప్రశ్నించే వార్త సంస్థలపై దాడులు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థలో మంచి పద్ధతి కానే కాదు.

**ఎన్. నీలం నాయుడు**

*(అనలిస్టు, టీడీపీ నాలెడ్జ్ సెంటర్)*

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం: ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి




ఎస్‌కోట (చైతన్యరథం): స్థానిక ఎల్.కోట క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి శుక్రవారం 'ప్రజాదర్బార్' నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుండి తరలివచ్చిన ప్రజల నుంచి ఆమె స్వయంగా వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 48 ఫిర్యాదులు అందగా, అందులో ప్రధానంగా రెవెన్యూ శాఖకు సంబంధించి 19, పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి 21 వినతులు మరియు మిగతా శాఖలకు సంబంధించి ఎనిమిది ఉన్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. ప్రజలు సమర్పించిన ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించిన ఎమ్మెల్యే, వాటిపై సానుకూలంగా స్పందించారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, అందిన ఫిర్యాదులను ఏమాత్రం జాప్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆమె ఫోన్ ద్వారా ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను చేరువ చేయడంలో రాజీ పడబోమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తామని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో PACS చైర్మన్ గొర్రుపోటు సింహాచలంనాయుడు, జామి మండల పార్టీ అధ్యక్షుడు వర్రి రమణ, స్టేట్ సెక్రటరీ రాయవరపు చంద్రశేఖర్, AMC డైరెక్టర్ అనకాపల్లి చెల్లయ్య, ఐటిడిపి స్టేట్ సెక్రటరీ చక్కా కిరణ్ కుమార్, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ పేదగడ రాజు, ఎస్ కోట మండల పార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పొట్నూరు సాయి రామ్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్ : మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి



పాడేరు (చైతన్యరథం): ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎక్కడికక్కడ పరిష్కరించాలనే ఉద్దేశంతోనే కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజాదర్బార్‌ను తీసుకొచ్చారని పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పేర్కొన్నారు. పాడేరులోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం గ్రీవెన్స్ నిర్వహించారు. వినతిదారులు తెలియజేసిన సమస్యలకు కొన్నింటికి అక్కడికక్కడే పరిష్కారం చూపారు. చాలామంది వ్యక్తిగత సమస్యల పరిష్కారం కోసం గ్రీవెన్స్‌ను ఆశ్రయించారు. మరి కొందరు సామాజిక సమస్యలు పరిష్కరించాలని కోరారు. కొత్తగా పెన్షన్లు మంజూరు చేయాలని వివరించారు. గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కరించాలని, కొత్తగా డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాలని విన్నవించారు. జల్ జీవన్ మిషన్‌లో కుళాయిలు నిర్మించినా సరే నీరు రావడంలేదని కొందరు గ్రామస్తులు గ్రీవెన్స్‌లో తెలిపారు. అర్జీదారుల నుంచి వినతి పత్రాలు తీసుకున్నానంతరం కొన్నింటికి అధికారులతో మాట్లాడి పరిష్కరించడానికి ప్రయత్నం చేశారు. మరికొన్ని సంబంధిత అధికారులకు సిఫారసు చేశారు. ఈ సందర్భంగా ఈశ్వరి మాట్లాడుతూ... మనది ప్రజా ప్రభుత్వమని ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ ప్రజాదర్బార్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. గ్రీవెన్స్‌కి వచ్చే ప్రతి వినతి ఆన్‌లైన్‌లో నమోదు అవుతుందని ప్రభుత్వం ద్వారా సంబంధిత అధికారులకు పంపిస్తామన్నారు.

## గ్రామాల్లో సమస్యలు గుర్తించి పరిష్కారానికి చొరవ చూపండి

**●గ్రామీణ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేద్దాం**

**●క్యాడర్ సమావేశంలో ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర**

విజయనగరం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీని గ్రామీణ స్థాయిలో మరింతగా బలోపేతం చేసే దిశగా శ్రేణులు ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని తెలుగుదేశం పార్టీ అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర సూచించారు. అరకు వేలీలోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కేడర్‌తో సమావేశం నిర్వహించారు. పార్టీ ఆదేశాలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. పార్టీ విధి విధానాలు పార్టీ తెలియజేసే ఆదేశాలను శిరసా పాటించాలని చెప్పారు. మీ పంచాయతీ పరిధిలో జరిగే ప్రతి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో సమస్యల గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. గ్రామీణ సమస్యల పరిష్కారంతో ప్రజలతో సత్సంబంధాలు పెరుగుతాయని పార్టీ బలోపేతం అయ్యే దిశగా అడుగులు పడతాయని చెప్పారు. తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, పిఎం జన్ మన్ గృహాలు వంటి అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించి ప్రత్యేక అధికారులతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు. మన ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో పలానా అభివృద్ధి చేశామని చెప్పుకునే విధంగా పార్టీ శ్రేణులంతా దృష్టి సారించాలని సూచించారు. పార్టీ బలోపేతం చేయాల్సిన అవసరం ఎక్కడైతే ఉందో అక్కడ ఎక్కువ దృష్టి సారించాల్సిన ఉందన్నారు. బూత్ అబ్జర్వర్ ఆధ్వర్యంలో పార్టీని బలోపేతం చేసి దిశగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్త అధినేతని చెప్పారు. ఆ



విషయాన్ని ఎవరూ మరవద్దని చాలా క్రమశిక్షణ గల పార్టీలో ఉంటున్నామని గౌరవంతో మనమంతా కూడా ఒక కుటుంబ సభ్యుల బతుకుతున్నామన్నారు చిన్నచిన్న ఇబ్బందులు వచ్చినా సమన్వయం చేసుకొని ముందుకు నడుద్దాం అని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీకి పోరా వైభవం తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం : కురుపాం ఎమ్మెల్యే తోయక



కురుపాం (చైతన్యరథం): ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిటవరం లాంటిదని ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి అన్నారు. శుక్రవారం నాడు జియ్యమ్మవలస మండలం తుంబలి గ్రామానికి చెందిన ఇప్పర్తి అనిత మరియు గరుగుబిల్లి మండలం తోటపల్లి గ్రామానికి చెందిన గాడిదేశీ లక్ష్మి అనారోగ్యం బారినపడి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకొని వారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సహాయం అందేలా ఎమ్మెల్యే ప్రత్యేకంగా కృషి చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఇప్పర్తి అనితకి మంజూరైన రూ.28,800 చెక్కును మరియు గాడిదేశీ లక్ష్మికి మంజూరైన రూ.60,749 చెక్కును శుక్రవారం నాడు క్యాంపు కార్యాలయంలో బాధితులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేద ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోవడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంచి మనసుకు నిదర్శనమని అన్నారు. ఆపదలో ఉన్నవారికి ప్రభుత్వం సకాలంలో అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయనగరం పార్లమెంట్ పరిధిలో టీడీపీ పసుపు పండుగ

**● టీడీపీ నాయకత్వంతో కలిసి మహానాడు వేదిక పరిశీలనలో ఎంపీ కలిశెట్టి**



విజయనగరం (చైతన్యరథం): నందమూరి తారకరామారావు జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా నిర్వహించే తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమం ఈసారి ఉత్తరాంధ్రలోని విజయనగరం పార్లమెంట్ పరిధిలో జరిపేందుకు పార్టీ నిర్ణయించింది. ఇందుకు విజయనగరం పార్లమెంట్ పరిధిలోని నెల్లిమర్ల, ఎచ్చెర్ల నియోజకవర్గం ప్రాంతాలలో స్థల పరిశీలనను నాయకులు శుక్రవారం చేపట్టారు. రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ఏపీ స్టేట్ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, విజయనగరం, శ్రీకాకుళం పార్లమెంటరీ సమన్వయకర్త శ్రీనివాసన్ రెడ్డి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కార్యక్రమాల సమన్వయకర్త మంతెన సత్యనారాయణ రాజు తదితరులు మహానాడు వేదిక నిర్వహించబోయే ప్రాంతాలను పరిశీలించారు. నెల్లిమర్ల నియోజకవర్గం నాతవలస టోల్గెట్ పరిసర ప్రాంతాలలో హైవేకి ఆనుకొని ఉన్న స్థలాలను, అలాగే ఎచ్చెర్ల నియోజకవర్గం పైడి భీమవరం హైవేకి ఆనుకొని ఉన్న పరిసర ప్రాంతాలలో మహానాడు కార్యక్రమం చేపట్టేందుకు వీలుగా ట్రాఫిక్‌కి అంతరాయం లేకుండా ఉండే ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ... టీడీపీ ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం జరుపుకునే మహానాడు పండుగను ప్రథమంగా ఉత్తరాంధ్రలో ముఖ్యంగా విజయనగరం పార్లమెంటు పరిధిలో జరిపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు స్థల పరిశీలన చేపట్టం జరిగిందన్నారు. త్వరలోనే సభ నిర్వహించే స్థలాన్ని నిర్ణయిస్తామని, మహానాడు వేడుక తన నియోజకవర్గ పరిధిలో జరగడం ఆనందంగా ఉందని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనుల నిర్వహణలో నిర్లక్ష్యం తగదు



విశాఖపట్నం (చైతన్యరథం): పారిశుద్ధ్య పనుల నిర్వహణలో నిర్లక్ష్యం తగదని విశాఖపట్నం తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు సూచించారు. శుక్రవారం నగరంలోని 15వ వార్డులోని ఉమానగర్, పాత వెంకోజిపాలెం, శెట్టిబలిజ వారివీధి సెక్టార్ - 8 మువీపీ కాలనీ, సింహాద్రిపురం చర్చి వీధి మరియు సింహాద్రిపురం మెయిన్ రోడ్డు, 16వ వార్డులలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానంగా పారిశుద్ధ్యం, తాగునీటిపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. నియోజకవర్గ పరిధిలో పరిసర ప్రాంతాల్లో పారిశుధ్యం శుభ్రంగా ఉంచాలని, హెచ్‌బీ కాలనీ వద్ద తొలగించిన షాప్ యొక్క చెత్తను వెంటనే తొలగించాలని జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. క్లాప్ వాహనాలతో ప్రతి రోజు చెత్తను తొలగించాలని దోమలు నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలని, ఓపెన్ ప్లేసెస్‌లో ఉన్న ఆపరేషన్ లంగ్స్ ద్వారా వచ్చిన చెత్తను వెంటనే డంపింగ్ యర్డుకు తరలించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో AM&HO, ప్రసాద్, బుగత సత్యనారాయణ, మళ్లరవి, మహేష్, నూకరాజు, ధనుంజయ, గొండెల అప్పన్న, 15,16 వార్డు సానిటరీ ఇన్స్పెక్టర్ మరియు శానిటేషన్ సూపర్వైజర్ పాల్గొన్నారు.

## సీఎంను పెళ్లికి ఆహ్వానించిన జీసీసీ చైర్మన్ కిడారి



అమరావతి (చైతన్యరథం): సీఎంఓలో సీఎం నారా చంద్రబాబునాయుడును జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కలసి పెళ్లికి ఆహ్వానించారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి సమక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ (జీసీసీ) చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన వివాహ శుభలేఖను ముఖ్యమంత్రికి అందజేసి, పెళ్లికి విచ్చేసి ఆశీర్వదించాలని ఆహ్వానించారు. శ్రావణ్ కుమార్‌తో ఆత్మీయంగా మాట్లాడిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పెళ్లి తేదీని తన షెడ్యూల్‌లో నమోదు చేయాలని సూచించారు. వధువు వివరాలను తెలుసుకుంటూ, ఆమె స్వగ్రామం, విద్యార్హతల గురించి అడిగి తెలుసుకున్నారు.

## చింతలపూడిలో ఎమ్మెల్యే సొంగా రోషన్ ప్రజాదర్బార్

**●జనహితమే మనహితం... సమస్య మీది, పరిష్కారం మాది**



చింతలపూడి (చైతన్యరథం): పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల సమస్యలు విని--తక్షణ పరిష్కారాలకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. శుక్రవారం చింతలపూడి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, వివిధ శాఖల అధికారులు పాల్గొని నేరుగా ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకున్నారు. గ్రామస్తులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే క్షుణ్ణంగా విని, వాటికి సంబంధించిన అర్జీలను స్వీకరించారు. సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ... "ప్రజల సమస్యల పరిష్కారమే మా ప్రధాన లక్ష్యం. జనహితమే మనహితం అన్న నినాదంతో ప్రభుత్వం పనిచేస్తోంది. ప్రతి సమస్యను బాధ్యతగా తీసుకుని త్వరితగతిన పరిష్కరిస్తాం" అని తెలిపారు. అలాగే ప్రజలకు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందేలా నిరంతరం ప్రజాసేవలో ఉంటూ కృషి చేస్తామని, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం పెరిగేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ ప్రజాదర్బార్ కార్యక్రమంలో సంబంధిత అధికారులతో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం

**● బకాయిలు విడుదలపై హర్షం వ్యక్తం చేసిన ఉద్యోగులు**




మండపేట (చైతన్యరథం): గత ప్రభుత్వ హయంలో అంటే 2019 నుండి 2024 వరకు ముప్పై మూడు వేల కోట్ల రూపాయల బకాయిలు పదవీవిరమణ చేసిన, పనిచేస్తున్న ఉద్యోగులకు బకాయిలను ఇవ్వడం పట్ల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటి కూటమి ప్రభుత్వం మూడు విడతలుగా ఇరవై ఒక్క వేలకోట్లు విడుదల చేశారని చెప్పారు. 2026 మార్చి వరకు రిటైర్ అయిన వారికి ఏర్న్ లీవ్ ఎన్కాష్మెంట్ గ్రాట్యుటీ అమౌంట్స్ జమ అవుతున్నాయన్నారు. ఈ సందర్భంగా తూర్పు గోదావరి జిల్లాలోని మండపేట పట్టణంలో కరాచీ సెంటర్ నందమూరి తారక రామారావు జంక్షన్ వద్ద కార్యక్రమం నిర్వహించారు. కృతజ్ఞతలతో నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. టీఎన్టీయూసీ వివిధ శాఖల ఉద్యోగ సంఘాలు విశ్రాంత ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేశారు. టీఎన్టీయూసీ తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి థాంక్యూ సీఎం సార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఆర్ ఏస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ... ఈ రోజు కూడా పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులకు వారి అకౌంట్స్‌లో జామవుతున్నాయని పేర్కొన్నారు. మిగిలిన వారికి రెండు మూడు రోజుల్లో జామవుతున్నాయని తెలిపారు. మిగిలిన బకాయిలు పూర్తి ఆయన తరువాత ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ఐఆర్ కూడా ప్రకటిస్తామని సిఎం తెలిపారని చాలా ఆనందంగా ఉందన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో గన్నవరాన్ని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలుపుతాం : ఎమ్మెల్యే యార్లగడ్డ

గన్నవరం (చైతన్యరథం): ప్రజల సమస్యలను వారి ముంగిటకే వెళ్లి పరిష్కరించాలనే లక్ష్యంతో నిరంతరం కృషి చేస్తున్నామని, త్వరలోనే గన్నవరం నియోజకవర్గాన్ని ఫిర్యాదుల పరిష్కారంలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలుపుతామని ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. శుక్రవారం విజయవాడ రూరల్ మండలం అంబాపురం గ్రామంలో నిర్వహించిన 'ప్రజా దర్బార్' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రజల నుండి నేరుగా అర్జీలను స్వీకరించి, సమస్యలను శ్రద్ధగా విన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం గన్నవరం నియోజకవర్గం గ్రీవెన్స్ పరిష్కారంలో రాష్ట్రంలో మూడో స్థానంలో ఉందని, రాబోయే నాలుగు నుండి ఐదు నెలల్లో దీనిని మొదటి స్థానానికి తీసుకువస్తామని ధీమా వ్యక్తం చేశారు. విజయవాడ రూరల్ మండలంలోని తొమ్మిది గ్రామాలను విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేస్తేనే మంచినీటి సరఫరా, చెత్త నిర్వహణ వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ అంశాన్ని ఇప్పటికే అసెంబ్లీలో ప్రస్తావించానని, సెన్సస్ ప్రక్రియ పూర్తయిన తర్వాత దీనిపై నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని వెల్లడించారు. నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు నడిపిస్తామని ఎమ్మెల్యే వెంకట్రావు వెల్లడించారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడం నా బాధ్యత

**● కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ప్రజా ప్రతినిధిగా ప్రజల సమస్యలను పరిష్కరించడం తన బాధ్యతని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక తిలక్ రోడ్డులోని తన కార్యాలయంలో ప్రతి శుక్రవారం నిర్వహించే గ్రీవెన్స్ కార్యాక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల సమస్యలు తెలుసుకోవడం, వాటికి తక్షణ పరిష్కారం చూపడం ప్రజాప్రతినిధిగా తన ప్రధాన బాధ్యతన్నారు. ప్రతి ఒక్కరి సమస్యను సమానంగా పరిగణించి, వేగంగా పరిష్కరించేలా సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇస్తున్నామన్నారు. ప్రతి శుక్రవారం నిర్వహించే ఈ గ్రీవెన్స్ కార్యక్రమం ద్వారా ప్రజలకు నేరుగా తమ సమస్యలు తెలియజేసే అవకాశం కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పారిశుధ్యం, తాగునీరు, రహదారులు, వెలుగు వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించాను. అందిన ప్రతి అర్జీపై సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కారం చూపిస్తామన్నారు. ప్రజల విశ్వాసమే తమ బలమని, ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకునే దిశగా ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తామన్నారు.

## ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు పీఎం సూర్య ఘర్ పథకం వరం లాంటిది

**●సౌర విద్యుత్‌తో పర్యావరణానికి మేలు**

**●కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



కొత్తపేట (చైతన్యరథం): ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు పీఎం సూర్య ఘర్ పథకం వరం లాంటిదని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. ముందుగా బిళ్ళకుర్రు సబ్ స్టేషన్ వద్ద మోడేకుర్రు, గొలకోటివారిపాలెం గ్రామాలకు 24 గంటలు త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా చేయడానికి రూ.1.50 కోట్లతో ఏర్పాటుచేసిన 11 కెవి లైన్ ట్రాన్స్ఫార్మర్లు, 11 కెవి బ్రేకర్‌ను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. అనంతరం కొత్తపేట గోగువారి పేటలో పీఎం సూర్య ఘర్ పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ యూనిట్‌లను ఎమ్మెల్యే బండారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రధానమంత్రి మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచనల్లో భాగంగా పీఎం సూర్య ఘర్ తరపున ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు 2కేవీ ఉచిత విద్యుత్ అందించాలనే లక్ష్యంతో, సోలార్ పలకలు ఇంటిపై అమరుస్తున్నారన్నారు. దీనితో ఉచిత విద్యుత్ పొందడంతో పాటు ఇంకా విద్యుత్ మిగిల్తే విద్యుత్ సంస్థలకు విక్రయించి ఆదాయం పొందడానికి అవకాశం ఉంటుందన్నారు. పీఎం సూర్య ఘర్‌లో భాగంగా ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు 2కెవి విద్యుత్ సౌకర్యం కల్పనలో భాగంగా రూ.1.50లక్షల ఉచిత సౌర యూనిట్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 2కెవికి సుమారు 240 యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, ఎస్సి, ఎస్టీలు ఈ సౌర యూనిట్‌ను ఉచితంగా పొందవచ్చున్నారు. కొత్తపేట నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారు ఉచిత విద్యుత్తు 200 యూనిట్లు వినియోగించుకుంటున్న వాళ్ళు మొత్తం 12,243 మందిని గుర్తించడం జరిగిందన్నారు. వీరందరికీ రూ.1.50 లక్షల ఉచిత సౌర విద్యుత్ యూనిట్ వారి ఇంటిపై ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

## ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేసేందుకే ప్రజాదర్బార్

**● జగ్గంపేటలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



జగ్గంపేట (చైతన్యరథం): ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేసేందుకే ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. జగ్గంపేట రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని ప్రజల నుంచి వినతులు, అభ్యర్థనలు స్వీకరించారు. పలు సమస్యలపై వినతులు అందగా అందులో పలు సమస్యలను అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ప్రజల నుంచి అందిన ప్రతీ వినతి పరిష్కారం అయ్యేలా చూడాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాదర్బార్‌ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, పాఠం శెట్టి రవి, కర్ణాకుల వీరాంజనేయులు, పాఠం శెట్టి కొండ రాజులు, తోట వెంకటేశులు, కర్ణాకుల సత్తిబాబు, కర్నాకుల సూరిబాబు, పాఠం శెట్టి గణేష్, స్వర్ణాంధ్ర టీం సభ్యులు కుటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## కొవ్వూరులో గ్రీవెన్స్ నిర్వహించిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు



కొవ్వూరు (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం కొవ్వూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వర రావు ఆద్వర్యంలో గ్రీవెన్స్ నిర్వహించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కేడర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలు వారి సమస్యలు ముప్పవరం గ్రామంలో బరియాల గ్రౌండ్ సమస్యలు, దోమమెరు మరియు కొవ్వూరులోని 23వ వార్డు విని బైపాస్ రోడ్డులో డ్రైనేజి సమస్యలు, గృహ నిర్మాణాలు కోరుతూ, పింఛన్లు మంజూరు, నూతన రేషన్ కార్డ్స్ ఇప్పించాలని, రెవిన్యూ సమస్యలు, హెల్త్ పింఛన్లు మంజూరు చేయాలని పలు సమస్యలను తెలుపుతూ 25 వినతి పత్రాలను అందించారు. పలు సమస్యల తక్షణ పరిష్కారం కొరకు సంబందిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అనుపిండి చక్రధరరావు, కంఠమని రామకృష్ణ, మద్దిపట్ల శివరామకృష్ణ, రామరావ్, దాయన రామకృష్ణ, సూరపని చిన్ని, అర్జీల్లి రామకృష్ణ, బేతిన నారాయణ, కళాధర్ చక్రవర్తి, దేగల సునీత, సుంకర సత్తి బాబు, ఎరుబండి వీర వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక కేంద్రంగా జగ్గయ్యపేట : ఎంపీ కేశినేని

●రాజధాని అమరావతి ప్రాంతంలోని జగ్గయ్యపేటకు మహర్దశ

●రెండేళ్లలో జగ్గయ్యపేట అభివృద్ధి పరంగా రూపురేఖలు మారిపోనున్నాయి

●జగ్గయ్యపేటలో రూ.7.15 కోట్ల అభివృద్ధి పనుల శంకుస్థాపన



జగ్గయ్యపేట (చైతన్యరథం): రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్దత వచ్చిన శుభ సందర్భంలో ఎన్టీఆర్ జిల్లాకు అన్ని శుభాలే జరుగుతున్నాయని, రాజధాని అమరావతి ప్రాంతంలోని జగ్గయ్యపేటకు మహర్దశ పట్టబోతోందని విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ అన్నారు. రానున్న రెండేళ్లలో అభివృద్ధి పరంగా జగ్గయ్యపేట రూపురేఖలే మారిపోనున్నాయని, పారిశ్రామిక కేంద్రంగా జగ్గయ్యపేట పట్టణం అవుతుందన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరించారు. జగ్గయ్యపేట కోదాడ రోడ్డులో విజయ డిజిటల్ దగ్గర మున్సిపాలిటీ డీఎంఎఫ్టి నిధులు రూ.7.15 కోట్ల వ్యయంతో చేపట్టనున్న రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులు, ఇతర అభివృద్ధి పనులకు సంబంధించిన డీఎంఎఫ్టి గ్రాంట్ పైలాన్ శంకుస్థాపన శిలాఫలకం ఆవిష్కరణ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్ శుక్రవారం పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రఘురామ్, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తదితర నాయకులతో కలిసి అభివృద్ధి పనుల పైలాన్ శంకుస్థాపన శిలాఫలకాన్ని ఎంపీ చిన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... రాజధాని ప్రాంతం హద్దులు తెలియని అజ్ఞానులు వైసీపీ నాయకులు అన్నారు. జగ్గయ్యపేట పట్టణం రాజధాని అమరావతి ప్రాంతంలో భాగమే అని, పార్లమెంటులో జరిగిన అమరావతి చట్టబద్దత బిల్లులో కూడా ఏపీ ప్రాంతాలు అమరావతి రాజధాని పరిధిలోకి వస్తాయో వివరంగా ఉందని ఆ విషయాన్ని తెలుసుకోవాలని హితవు పలికారు. అమరావతి రాజధాని అభివృద్ధి చెందాలంటే జగ్గయ్యపేట, నందిగామ వంటి ప్రాంతాలు అభివృద్ధి చెందాల్సి ఉందన్నారు. జగ్గయ్యపేట రాజధాని ప్రాంతంలో ఒక ముఖ్యమైన భాగం అన్నారు. 40 ఏళ్ల చరిత్రలో జగ్గయ్యపేటలో ఏనాడు లేని విధంగా ప్రస్తుత మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు. ఆ క్రమంలోనే డిస్ట్రిక్ట్ మినరల్ డెవలప్‌మెంట్ ఫండ్ నుండి రూ.7.15 కోట్ల నిధులతో జగ్గయ్యపేటలో వివిధ రోడ్లు మరియు డ్రైన్ల పనులు, కల్వర్టుల నిర్మాణంకు ప్రస్తుతం శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. రానున్న కాలంలో జగ్గయ్యపేటను ఒక పారిశ్రామిక కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని,

**ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ...** జగ్గయ్యపేట ప్రజల చిరకాల కోరికలను నెరవేరుస్తూ, పట్టణ మౌలిక సదుపాయాల కోసం రూ.7.15 కోట్లు వెచ్చించడం ఆనందంగా ఉందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల నిలిచిపోయిన అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామన్నారు. ప్రతి వీధిలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడటమే మా లక్ష్యం అని తెలియజేశారు.

**కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ...**రాష్ట్రంలో సంక్షేమం మరియు అభివృద్ధిని సమన్వయం చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు జగ్గయ్యపేట నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య నాయకత్వంలో పూర్తి సహకారం ఉంటుందని తెలియజేశారు.

**మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ...** మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నింటినీ దశలవారీగా పరిష్కరిస్తామని, ప్రజలందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే మా ప్రాధాన్యత అని ఈరోజు ముఖ్య అతిథులుగా విచ్చేసిన పెద్దలందరి నేతృత్వంలో త్వరగా పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవ వేడుకలు కూడా వారి చేతుల మీదుగా అంగరంగ వైభవంగా జరుపుతామని తెలియజేశారు.

**మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మల్లెల సీతమ్మ మాట్లాడుతూ...** ఒకప్పుడు మారుమూల ప్రాంతంగా ఉన్న జగ్గయ్యపేట, ఈరోజు విజయవాడకు సాటిగా అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు.

# సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



జగ్గయ్యపేట (చైతన్యరథం): పట్టణంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య శుక్రవారం ప్రారంభించారు. పట్టణంలోని 9వ వార్డు చింతలతోపు ప్రాంతంలో కర్రపాటి ప్రసాద్ షాపు నుండి టి.రత్తయ్య ఇంటి వరకు ఏపీసీఆర్డీఏ నిధులతో రూ.8.56 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన సీసీ రోడ్డును ప్రారంభించారు. 9వ వార్డు కె.రామోజీ ఇంటి నుండి డి. పాండురంగ ఇంటి వరకు 15వ ఆర్థిక సంఘం, నిధులతో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన మరో సీసీ రోడ్డును కూడా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ... జగ్గయ్యపేట పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రతి వార్డులోనూ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ రహదారులు, డ్రైనేజీ, తాగునీటి వంటి సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా కోసం నాణ్యమైన సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామని, భవిష్యత్తులో కూడా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి జగ్గయ్యపేటను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు, యువ నాయకులు శ్రీరాం చిన్న బాబు, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, 9వ వార్డు కౌన్సిలర్ పేరం సైదేశ్వరరావు, నకిరకంటి వెంకట్, ఇద్రి నరసింహారావు, గొట్టే నాగరాజు, కర్ల జోజి,కమిషనర్ తులసి కృష్ణారావు, మైనేని రాధాకృష్ణ, కట్టా వెంకట నరసింహారావు, కటికల అనిల్, వేములపల్లి సైదా, కాకులపాటి కృష్ణమోహన్, షేక్ అక్బర్, షేక్ ఉమ్మర్, తదితరులు పాల్గొన్నారు.

# రూ.1.50 కోట్లతో ఆర్ అండ్ బీ రోడ్డు పనులకు శ్రీకారం

●రహదారి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం): కంచికచర్ల మండలం మొగులూరు గ్రామంలో శుక్రవారం నాడు దొనబండ-కీసర రాష్ట్ర రహదారిలో కిలోమీటర్ 14.00 నుండి 21.028 వరకు రోడ్డు మెరుగుదల పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మార్కెట్ కమిటీల రాష్ట్ర ఉపాధ్యక్షులు కోగంటి వెంకట సత్యనారాయణబాబు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఛైర్మన్లు, అధికారులు మరియు కూటమి నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సుమారు రూ.1 కోటి 50 లక్షల వ్యయంతో చేపడుతున్న ఆర్ అండ్ బీ రోడ్డు పనులు పూర్తయితే ప్రాంతీయ ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని తెలిపారు. ముఖ్యంగా రైతులు, విద్యార్థులు, ఉద్యోగులకు ఈ రోడ్డు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె అన్నారు. పనులను నాణ్యతతో, నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేసిన చీఫ్ విప్ జీవీ



వినుకొండ (చైతన్యరథం): వినుకొండ మండలం దొండపాడు గ్రామానికి చెందిన రైతులకు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. పట్టణంలోని చీఫ్ విప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో, 'మీ భూమి - మీ హక్కు' పథకంలో భాగంగా ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పాసు పుస్తకాలను జీవీ రైతులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రైతులకు తమ భూములపై పూర్తి హక్కులు కల్పిస్తూ ప్రభుత్వం పారదర్శకంగా ఈ పుస్తకాలను అందజేస్తోందని తెలిపారు. డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలకు వేగవంతమైన పరిష్కారమే లక్ష్యం

● ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు పశ్చిమ (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రతి శుక్రవారం నిర్వహించే ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమం కొనసాగుతోంది. ఈ సందర్భంగా టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే గళ్ళా మాధవికి వివరించగా, వాటిని సంబంధిత శాఖలకు వెంటనే పంపించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మార్గదర్శకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఈ గ్రీవెన్స్ డే కార్యక్రమం ప్రజలకు ఉపయోగకరంగా మారిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ప్రజల అర్జీలపై నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, సమస్యలు పూర్తిగా పరిష్కారం అయ్యే వరకు ఫాలోఅప్ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండటం, వారి సమస్యలకు వెంటనే స్పందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు.

# ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే కొండయ్య



చీరాల (చైతన్యరథం): ప్రజల సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య హాజరయ్యారు... ఈసందర్భంగా ప్రజల వద్ద నుండి స్వయంగా సమస్యల వినతుల అర్జీలను స్వీకరించారు. మొత్తం 32 అర్జీలు రాగా వీటిలో ఇంటి నిర్మాణాల కోసం, ఇంటి స్థలాల కోసం 10, 17 పింఛన్లు, 5 పలు సమస్యలపై అర్జీలు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి



ప్రత్తిపాడు (చైతన్యరథం): నియోజకవర్గ క్యాంపు కార్యాలయం నందు ప్రజాదర్బార్ నిర్వహించి, ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించి, సంబంధిత అధికారులతో మాట్లాడి నిర్ణీత వ్యవధిలో పరిష్కారం చూపాలని నియోజకవర్గ శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చేరేలా, ప్రజా సమస్యల సత్వర పరిష్కారం చూపడం కూటమి ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదులను పారదర్శకంగా స్వీకరించి, సంబంధిత శాఖలకు పంపించి తక్షణ చర్యలు తీసుకునే విధంగా చేపట్టడం జరుగుతుందన్నారు.

జోన్-4
(ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు)
చైతన్యరథం

## గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబనకు కృషి చేస్తున్నాం

**●కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి వెల్లడి**

**●మహిళలకు మగ్గం వర్క్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే**



కావలి (చైతన్యరథం): గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబనకు బలమైన పునాది వేయాలనే లక్ష్యంతో ఎంబ్రాయిడింగ్, అల్లికలు, పెయింటింగ్ వంటి చేతివృత్తులపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం కావలి పట్టణంలోని వెలుగు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళల మగ్గం వర్క్ ట్రైనింగ్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ హ్యాండ్‌మేడ్ ఉత్పత్తులకు ఈ రోజుల్లో మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందన్నారు. యంత్రాలతో తయారైన వస్తువులతో పోలిస్తే చేతితో చేసిన ప్రతి వస్తువుకూ ప్రత్యేకత, నాణ్యత, భావోద్వేగ విలువ ఉంటుందని చెప్పారు. మన చేతితో వండిన ఆహారం ఎంత రుచిగా ఉంటుందో, అలాగే చేతితో చేసిన వస్తువులకు కూడా అంతే విలువ ఉంటుందని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అనేక కారణాల వల్ల చదువు కొనసాగించలేకపోయిన మహిళలు కూడా జీవితంలో వెనుకబడిపోకుండా, ఈ శిక్షణల ద్వారా కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆయన సూచించారు. వివాహం తర్వాత కూడా మహిళలు తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. స్వయం సహాయక సంఘాల ద్వారా అమలవుతున్న పొదుపు ఉద్యమం మహిళలకు ఆర్థిక బలం ఇచ్చిందని, 1999లో నెల్లూరు జిల్లాలో ప్రారంభమైన ఈ ఉద్యమం దేశవ్యాప్తంగా విస్తరించడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఈ సంఘాల ద్వారా మహిళలు కేవలం పొదుపు మాత్రమే కాకుండా, వ్యాపార దిశగా కూడా అడుగులు వేస్తున్నారని తెలిపారు. శిక్షణ కోసం దూర ప్రాంతమైన కరీంనగర్ నుంచి నిపుణులను తీసుకువచ్చి మహిళలకు ప్రత్యక్షంగా శిక్షణ ఇస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం కృష్ణారావు, సిసి రసూల్, ట్రైనర్, ట్రైనింగ్ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి



ప్రొద్దుటూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు "ప్రజాదర్బార్" నిర్వహించి నియోజకవర్గ ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించి సమస్యలను తెలుసుకొని పరిష్కరించవలసిందిగా సంబంధిత అధికారులను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఆదేశించారు. ప్రధానంగా గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రెవెన్యూ పరంగా భూ సమస్యలతో ఇబ్బంది పడుతున్న బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగింది. అదేవిధంగా గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన సీసీ రోడ్ల నిర్మాణం మరియు వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించడం జరిగింది. ప్రజా సంక్షేమమే పరమావధిగా పారదర్శక పాలనతో ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. మీకు ఏ సమస్య ఉన్నా నేరుగా నాదృష్టికి తీసుకురావచ్చు. నిరంతరం ప్రజల కోసమే మన ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి ప్రజలకు తెలియజేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా - ప్రజా దర్బార్



విజయవాడ (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన ఆదేశాల మేరకు, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే లక్ష్యంతో తాము నిత్యం పని చేస్తున్నామని, ప్రతి శుక్రవారం స్పెషల్ డేగా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో 'గ్రీవెన్స్ డే'గా కార్యక్రమాన్ని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే విధంగా రూపొందించిన ప్రజాదర్బార్ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం తన కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించిన ఆయన ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించారు. ప్రజలు తమ విభిన్న అవసరాలతో తమ వద్దకు వస్తున్నారని, ఇళ్ల కోసం, పింఛన్ల మంజూరు కోసం, వికలాంగుల ట్రై సైకిల్స్ కోసం, తల్లికి వందనం, ఆర్థిక సహాయాలు, స్వయం సహాయక బృందాలకు మద్దతు కోసం, చిరు వ్యాపారులైన దోపుడు బండ్ల వారికి ఎదురయ్యే సమస్యల పరిష్కారం కోసం ఇలా అన్ని రకాల వినతులను పరిష్కరిస్తున్నామని బొండా ఉమా తెలిపారు.

## గ్రామాభివృద్ధి, పార్టీ బలోపేతమే లక్ష్యం : ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి

శ్రీశైలం (చైతన్యరథం): గ్రామాల అభివృద్ధి, తెలుగుదేశం పార్టీ బలోపేతం, కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ-అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటికీ చేరవేయడం ప్రతి కార్యకర్త బాధ్యత అని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం వేల్పనూరు నందు వివిధ శాఖల అధికారులు మరియు పార్టీ శ్రేణులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. అధికారులు, కూటమి నాయకత్వం సమిష్టిగా సంక్షేమం, అభివృద్ధి పనులను వేగవంతం చెయ్యాలని సూచించారు. గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు పార్టీ నాయకులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 100 శాతం కూటమి అభ్యర్థులు గెలుపొందేలా కృషి చేయాలని సూచించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి అధికారులతో చర్చించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకునేలా కార్యాచరణ రూపకల్పన చేయాలని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం పార్టీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామ స్థాయి ఎన్నికల వ్యూహాలపై నాయకులు, కార్యకర్తలకు ఆయన దిశానిర్దేశం చేశారు.

## తాటాకు చప్పళ్లకు భయపడని వ్యక్తి ఏబీఎన్ రాధాకృష్ణ

**● జగన్మోహన్‌రెడ్డి మానసిక పరిస్థితి ఏమాత్రం బాగోలేదు : కందికుంట**



కదిరి (చైతన్యరథం): ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయాలపై వైసీపీ మూకల దాడిని శ్రీ సత్యసాయి జిల్లా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తీవ్ర స్థాయిలో ఖండించారు. కదిరిలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మానసిక పరిస్థితిపై డిస్ప్లే ద్వారా పూర్తిస్థాయిలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ వివరించారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ... సైకిల్ మీద కూర్చొని కష్టపడి పైకి వచ్చిన వ్యక్తి ఏబీఎన్ ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ అని తెలిపారు. నీలాగా తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని అక్రమంగా సంపాదించిన సొమ్ముతో ముఖ్యమంత్రి అయ్యావు నువ్వు కష్టపడి పైకి వచ్చి ఉంటే ముఖ్యమంత్రి స్థానం విలువ తెలిసేదని జగన్ పై ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కో బ్యాచ్ బరితెగించి పత్రికలపై దాడి చేయడం సిగ్గుచేటు అన్నారు. తాటాకు చప్పళ్లకు భయపడే వ్యక్తి ఏబీఎన్ ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ కాదన్నారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ సిబ్బందికి యావత్ సభ్య సమాజం అండగా నిలవాలన్నారు. వైసీపీ నేత కాకానితో మొదలై జగన్ వరకు అధికారంలోకి వస్తే మంచి చేస్తాం చెప్పాలే గాని స్టేషన్ నుండి మరో స్టేషన్‌కు తిప్పుతామని బెదిరించడం ఎంతవరకు సమంజసం అని నిలదీశారు అధికారంలో ఉన్న వాళ్ళు మీలాగా ఆలోచన చేస్తే మీ పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవాలని హితవు పలికారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి మరింత స్థాయిలో ఉత్సాహంగా వాస్తవాలు వారి అక్రమాలు ప్రజలకు తెలియజేయాలని కోరుచున్నామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ స్పష్టం చేశారు.

## ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే జయసూర్య



నందికొట్కూరు (చైతన్యరథం): నందికొట్కూరు మండలం అల్లూరు గ్రామంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య నేడు గ్రీవెన్స్- డే నిర్వహించారు. నందికొట్కూరు మండల వివిధ గ్రామాల నుండి తరలి వచ్చిన ప్రజలు పలు సమస్యలు వివరించారు. ఎమ్మెల్యే అర్జీలను స్వీకరించి, తక్షణమే ఆయా సమస్యలపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కార్యకర్తే అధినేత కార్యక్రమంలో భాగంగా కార్యకర్తలతో సమావేశాన్ని శుక్రవారం నందికొట్కూరు మండలం అల్లూరు గ్రామంలో మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... టీడీపీకి మార్గదర్శకులు కార్యకర్తలేనని అన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచే కర్యకర్తలే పార్టీకు నిజమైన పట్టు కొమ్మలని అన్నారు. పార్టీ అధిష్ఠానం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మై టీడీపీ యాప్‌లో పార్టీ నిర్దేశించిన అంశాలను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా కార్యకలాపాలను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్, నియోజకవర్గ పరిధిలోని మండల కూటమి గ్రామ నాయకులు పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ద్రోహులే ద్రోహం గురించి మాట్లాడటం..వైసీపీ నేతలకే చెల్లింది

**●2021లోనే ఆగిపోయిన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ను.. మేమేలా ఆపుతాం**

**●వైసీపీ నేతల రౌండ్ టేబుల్ సమావేశంపై ఎమ్మెల్యే దగ్గుపాటి ఆగ్రహం**

**●సీమలో 102ప్రాజెక్టులు ఆపిన నిజమైన ద్రోహి జగన్ రెడ్డి..ఎమ్మెల్యే దగ్గుపాటి**



అనంతపురం (చైతన్యరథం): ద్రోహులే ద్రోహం గురించి మాట్లాడటం.. ఒక్క వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలకే చెల్లిందని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు విషయంపై అనంతపురంలో వైసీపీ నాయకుల రౌండ్ టేబుల్ సమావేశంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దొంగే దొంగ అన్నట్టుగా, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఆపిన వైసీపీ వారే మళ్లీ నిందలు వేస్తున్నారన్నారు. జగన్ పాలనలోనే ఆగిపోయిన రాయలసీమ లిఫ్టను కూటమి ప్రభుత్వం మళ్లీ ఎలా ఆపుతుందని ప్రశ్నించారు. 2021లో ఆగిపోయిన లిఫ్ట్ నిర్మాణాలకు నాలుగేళ్ళల్లో అనుమతులు ఎందుకు తీసుకురాలేకపోయారని.. అనేక సార్లు ఢిల్లీకి వెళ్లి ఏం సాధించారని నిలదీశారు. ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందడానికే ఇలాంటి సమావేశాలు నిర్వహిస్తున్నరాన్నారు. ఆరేళ్లలో రూ.12 లక్షల కోట్లు బడ్జెట్ ఖర్చు చేసిన జగన్ అందులో సీమ ప్రాజెక్టులకు ఇచ్చింది... కేవలం రూ.2 వేల కోట్లు మాత్రమేనన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నవ్యాంధ్రలో రూ.20 వేల కోట్లు ఖర్చు పెట్టారన్నారు. గుండ్రేవుల, వేదవతి, ఆర్డీఎస్, బిటి ప్రాజెక్ట్ లాంటి 102 రాయలసీమ ప్రాజెక్టుల పనుల్ని జీఓ 365తో జగన్ ప్రభుత్వం ఎందుకు రద్దు చేసిందని దగ్గుపాటి ప్రసాద్ నిలదీశారు. చంద్రబాబుకు మంచి పేరు వస్తుందని చాలా ప్రాజెక్టులు ఆపిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. 90 శాతం సబ్సిడీతో చంద్రబాబు డ్రిప్ పథకాన్ని ప్రవేశపెట్టగా, దాన్ని రద్దు చేశారన్నారు. రాయలసీమ హార్టికల్చర్ అభివృద్ధికి జగన్ నష్టం చేసింది నిజం కాదని ఈ వైసీపీ నాయకులు చెప్పగలరా దగ్గుపాటి సవాల్ విసిరారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ తో సహా నేటి రాయలసీమ ప్రాజెక్టుల్లో 80 శాతం ఎన్టీఆర్ చంద్రబాబు నిర్మించినవేనన్నారు. రాయలసీమ జలదాతలు ఎన్టీఆర్, చంద్రన్న అయితే అసలైన రాయలసీమ ద్రోహి జగన్ అని దగ్గుపాటి విమర్శలు చేశారు. దాదాపు రాయలసీమ హార్టికల్చర్ హబ్ కోసం రూ.30 వేల కోట్లు బడ్జెట్ లో కేటాయింపులు చేశారని.. అది చంద్రబాబుకు సీమపై ఉన్న చిత్తశుద్ధి అన్నారు. రాయలసీమకు జగన్ ఏమీ చేయలేదు కాబట్టే.. అంత దారుణ ఓటమి చూశారన్నారు. రాయలసీమను రతనాల సీమగా మార్చే ఒక యజ్ఞానికి ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారని.. ఎమ్మెల్యే హితవు పలికారు.

## ఎప్పుడో నిలిచిపోయిన పనులను చంద్రబాబు ఎలా ఆపగలరు?

**●వైసీపీ నేతలపై ప్రభుత్వ విప్ కాలవ ధ్వజం**



రాయదుర్గం (చైతన్యరథం): ఐదేళ్ల వైసీపీ పాలనలో రాయలసీమ ప్రాజెక్టుల గురించి అటు అసెంబ్లీలో, ఇటు పార్టీ సమావేశాల్లో ఏనాడైనా ప్రస్తావించారా? పనులు ఆపివేసిన మీ నాయకుడిని నిలదీశారా..? అని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు సీమ వైసీపీ నాయకులపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ ముందు మూగనోము వహించిన ఆపార్టీ వారికి నేడు రాయలసీమ ప్రయోజనాల గురించి మాట్లాడే అర్హత ఎక్కడి నుంచి వచ్చిందని ప్రశ్నించారు. శుక్రవారం రాయదుర్గం పట్టణంలోని తన స్వగృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన వైసీపీ నేతలపై విరుచుకపడ్డారు.

**సీమ ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసింది ఎవరు?**

2019లో అధికారంలోకి రాగానే హంద్రీనీవా ప్రాజెక్ట్ పనులను అర్థాంతరంగా ఆపివేసి... సీమ ప్రయోజనాలను కాలరాచింది మీరు కాదా..? అని నిలదీశారు. హంద్రీనీవా ప్రధాన ప్రాజెక్టుతో పాటు జీడిపల్లి-పేరూరు, జీడిపల్లి-భైరవాని తిప్ప, 36వ ప్యాకేజీ, ఉరవకొండ సామూహిక బిందు సేద్యం ప్రాజెక్టులను ఎందుకు ఆపివేస్తున్నారని ఐదేళ్ల పాలనలో మీ నాయకుడు జగన్మోహన్ రెడ్డిని ఏనాడైనా ప్రశ్నించారా అని నిలదీశారు. ఐదేళ్లు రాయలసీమ భవిష్యత్తుకు సమాధి కట్టిన వారు, తడిగుడ్డతో గొంతు కోసిన కసాయి మూకలు నేడు మొసలి కన్నీరు కారుస్తున్నాయని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయలేక జగన్‌కు బానిసలుగా బతికిన వారు నేడు ప్రాజెక్టుల గురించి మాట్లాడితే "దయ్యాలు వేదాలు వల్లించినట్లు" ఉందని దుయ్యబట్టారు.

**ఎప్పుడో నిలిచిపోయిన ప్రాజెక్టులపై తప్పుడు ప్రచారం:**

జాతీయ హరిత ట్రిబ్యునల్ అనుమతించక 2021లోనే ఆగిపోయిన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నేడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎలా ఆపగలుగుతారని ప్రశ్నించారు. మాట్లాడే ముందు ఏం చెబుతున్నారో కనీస అవగాహన ఉందా అని నిలదీశారు. "రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ప్రారంభమే చేయలేదని, కేవలం డి.పి.ఆర్ తయారీ, ప్రాథమిక ఏర్పాట్ల దశలోనే ఉన్నాయని" ఆనాడు జాతీయ హరిత ట్రిబ్యునల్‌కు వివరణ ఇచ్చింది మీ పార్టీ ప్రభుత్వం కాదా? అని ప్రశ్నించారు.

**నిధుల ఖర్చులో వ్యత్యాసం:**

టీడీపీ ఐదేళ్ల పాలనలో రూ.12 వేల కోట్లు, ప్రస్తుత కూటమి ప్రభుత్వం మొదటి రెండు ఏళ్లలో రూ.8 వేల కోట్లు కలిపి దాదాపు రూ.20 వేల కోట్లు సీమ సాగునీటి ప్రాజెక్టులకు ఖర్చు చేసిన ఘనత తమదేనన్నారు. కానీ, ఐదేళ్ల వైసీపీ పాలనలో ఖర్చు పెట్టింది కేవలం రూ.2,100 కోట్లు మాత్రమేనని వివరించారు. దీన్ని బట్టి రాయలసీమ ప్రాజెక్టుల పట్ల ఏ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందో ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు.

**అభివృద్ధిని చూసి ఓర్వలేకే బురదజల్లుతున్నారు:**

చంద్రబాబు నాయకత్వంలోని కూటమి పాలనలో రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు రావడంతో పాటు కేంద్రం సంపూర్ణ సహకారం అందిస్తుండటంతో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతోందన్నారు. దీన్ని ఓర్చుకోలేని సీమ వైసీపీ నేతలు ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలన్న ఉద్దేశంతో బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రజల్లో రోజురోజుకూ పడిపోతున్న వైసీపీ గ్రాఫ్ చూసి ఏమి చేయాలో అర్థం కాని స్థితిలో వైసీపీ నేతలు ఉన్నారని, తప్పుడు మాటలు మాట్లాడి ఉన్న గౌరవాన్ని పోగొట్టుకోవద్దని కాలవ హితవు పలికారు.

## స్వర్ణాంధ్ర 2047 సాధనే ధ్యేయంగా పనిచేద్దాం

**●జల జీవన్‌మిషన్ పథకం ద్వారా నియోజవర్గంలోని అన్ని గ్రామాలకు త్రాగునీరు అందించండి**

**●అధికారులకు ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి ఆదేశం**



పుట్టపర్తి (చైతన్యరథం): స్వర్ణాంధ్ర 2047 సాధన ధ్యేయంగా అధికారులంతా కలసి కట్టుగా పనిచేయాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. నియోజవర్గంలో జలజీవన్ మిషన్ ద్వారా అన్ని గ్రామాల్లో ఇంటింటికి త్రాగునీరు అందించాలని కోరారు. అదే విధంగా ప్రసవ సమయంలో తల్లి, బిడ్డ సంరక్షణ కోసం టార్పోటలిన్ ఇంజెక్షన్ ప్రతి నియోజకర్గస్థాయిలోనీ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా నియోజవర్గంలో చిన్న వయసులో బాల్యవివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని వాటిని అరికట్టాలని సూచించారు అంతేకాకుండా చిన్న వయసులోనే వివాహాలు జరిగి ప్రసవాలు ఎక్కువగా నమోదు కావడం వల్ల వారికి జన్మించే పిల్లలు జన్మిలోపముతో ఎక్కువగా చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వాటిని క్షేత్రస్థాయిలో వైద్య అధికారులు, ఐసిడిఎస్, డిఆర్డిఏ ఐకెపి అధికారుల సమన్వయంతో మహిళల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పీఎం సూర్యగర్ ప్రాజెక్టు నియోజకవర్గంలో బాగా వెనుకబడిందని వీటిని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ద్వారా విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. పుట్టపర్తి పట్టణంలో శాశ్వత త్రాగునీటి పరిష్కారానికి 130 కోట్లతో సమగ్ర త్రాగునీటి పథకానికి సత్వరం టెండర్లు పిలిచి వాటిని సకాలంలో పూర్తిచేసేలా చూడాలని కోరారు. అదేవిధంగా చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ద్వారా నల్లమాడ, ఓడి చెరువుకు, ఆమడ గూరు మండలాలకు సుమారు 324 గ్రామాలకు సరఫరా జరిగే సత్యసాయి త్రాగునీటి పథకం ద్వారా గతంలో ప్రజలకు సరిపడే నీరు సరఫరా అయ్యేదని ప్రస్తుతం పైపులైను సక్రమంగా లేకపోవడం వల్ల నీటి సరఫరా పూర్తిగా ఆగిపోయిందని జిల్లా అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. జల జీవన్ మిషన్ ద్వారా ఈ త్రాగునీటి పథకానికి కొత్త పైపులైన్ వేసి నీటి సరఫరాను అందిస్తే ఆ మూడు మండలాలకు శాశ్వత నీటి పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి వల్ల స్వర్ణాంధ్ర సుపరిపాలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు.

## రాయలసీమకు అసలైన ద్రోహి జగన్‌రెడ్డే

**● డైవర్షన్ కోసమే వైసీపీ రౌండ్ టేబుల్ సమావేశం : ఎంపీ అంబికా**




అనంతపురం (చైతన్యరథం): రాయలసీమలోని 102 నీటి ప్రాజెక్టులకు రద్దు చేసి సీమ బిడ్డ అని చెప్పుకునే జగన్ రెడ్డి సీమరైతుల పట్ల క్షమించారని ద్రోహం చేశారని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు. దెయ్యాలు వేదాలు వల్లించినట్టు డైవర్షన్ కోసం ఈ రోజు రౌండ్ టేబల్ సమావేశం పెట్టి కూటమి ప్రభుత్వంపై బురద చల్లుతున్నారని, రాయలసీమకు జగన్ రెడ్డి సిఎంగా ఉన్నప్పుడు సాగునీటి ప్రాజెక్టులకు చేసిన ద్రోహం క్షమించారనిదని, ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో సిఎం మా నాయకుడు నారా చంద్రబాబునాయుడు రాయలసీమను రతనాల సీమగా చేసేందుకు అహర్నిశలు కష్టపడుతున్నారని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మండిపడ్డారు. ఈ సమావేశంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... రాయలసీమకు జగన్ రెడ్డి ద్రోహం చేస్తే... తెలుగుదేశం ప్రభుత్వం న్యాయం చేసింది. అందుకు సాక్ష్యం నేడు రాయలసీమలోని అన్నీ జిల్లాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలే అందుకు నిదర్శనమన్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై అనంతపురంలో వైసీపీ నాయకులు ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్‌రెడ్డి తన ఐదేళ్ల పాలనలో రాయలసీమకు ఏం చేశాడానే విషయాన్ని చెప్పాలి. జగన్‌రెడ్డి పిచ్చి తుగ్లక్ పాలనలో రాయలసీమ రైతులకు ఎలాంటి ప్రయోజనం చేయలేదన్నారు. గుండ్రేవుల, వేదవతి, ఆర్డీఎస్, బిటి ప్రాజెక్ట్ లాంటి 102 రాయలసీమ ప్రాజెక్టుల పనుల్ని జీఓ 365తో జగన్ ప్రభుత్వం ఎందుకు రద్దు చేశారని ప్రశ్నించారు. ముందుగా ఈ విషయంపై వైసీపీ నాయకులు సమాధానం చెప్పాలి! రాయలసీమ రైతులకు ఉపయోగకరమైన డ్రిప్ ఇరిగేషన్ పథకాన్ని కూడా జగన్ రద్దీ చేశారన్నారు. హంద్రీనీవా కెనాల్ 1700 క్యూసెక్కుల సామర్థ్యాన్ని 3,500 క్యూసెక్కుల సామర్థ్యానికి జగన్ ఎందుకు పెంచలేకపోయారని నిలదీశారు. 2026-27 ఆర్థిక బడ్జెట్‌లో రూ.10,014 కోట్లు ఒక్క రాయలసీమ ప్రాజెక్టులకు కేటాయించిన కూటమి ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలి

**● పలు మండలాల నాయకులతో కడపజిల్లా అధ్యక్షుడు చదిపిరాళ్ల**



జమ్మలమడుగు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మైలవరం, పెద్దముడియం, జమ్మలమడుగు మండలాల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీ నిర్మాణం బలోపితం చేయడానికి మరియు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో స్థానిక సమస్యలపై చర్చించి ప్రజలలోకి ఎలా వెళ్లాలి కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకు పార్టీ అండదండలు ఉంటాయని నాయకులకు కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మల్లికార్జున, క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్‌ఛార్జ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జలధారతో సంగాల చెరువుకు నీరందేలా చేద్దాం : పరిటాల శ్రీరామ్

**●నాలాలో పూడిక తీత పనులు చేపట్టే విధంగా ప్రతిపాదన**

**●సీఎం చంద్రబాబు ఆలోచనలతో ఇలాంటి మేళ్లు జరుగుతున్నాయన్న శ్రీరామ్**



ధర్మవరం (చైతన్యరథం): జలధార కార్యక్రమం ద్వారా ఈసారి సంగాల చెరువుకు ఖచ్చితంగా నీరందించేలా చూస్తామని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్ తెలిపారు. సంగాల చిత్రావతి నాలాను ఆయన అధికారులు, రైతులతో కలసి పరిశీలించారు. జలధార-నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమంలో భాగంగా నాలాలో ఉన్న పూడిక, జమ్ముచెట్లను చూశారు. వీటి తొలగింపుకు ఎంత మేర నిధులు అవసరం, ఎలా చేయాలన్నది ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు, రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులంతా సమిష్టిగా పాల్గొనాలని శ్రీరామ్ పిలుపునిచ్చారు. ఈ నాలా కింద 206 ఎకరాల ఆయకట్టు ఉండగా..1000 మీటర్ల వద్ద తిప్పేపల్లి చెరువు మరువ నీరు కలుస్తుందన్నారు. దీని ద్వారా సంగాల చెరువుకు నీరందించే అవకాశం ఉందన్నారు. సంగాల చెరువు కింద 96.50 ఎకరముల ఆయకట్టు ఉందన్నారు. జమ్ము, కంప చెట్లు, పూడికతో నిండి పోవటం వలన నాలా ద్వారా నీరు సంగాల వరకు పూర్తి స్థాయిలో వెల్లటం లేదన్నారు. జలధార కార్యక్రమం ద్వారా ఈ కాలువలో జమ్ము, కంపచెట్లు మరియు పూడికను తొలగించవచ్చన్నారు. ఇందుకోసం ఒక యాక్షన్ ప్లాన్ చేసుకుంటే.. వచ్చే వర్షాకాలంలో చెరువుకు కచ్చితంగా నీరు అందుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వినూత్నంగా ఆలోచించి.. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టారన్నారు. వీటి ద్వారా అనేక ప్రాంతాలకు నీరు అందుతుందన్నారు.

## పాణ్యంలో గౌరు చరితరెడ్డి ప్రజాదర్బార్



పాణ్యం (చైతన్యరథం): నియోజకవర్గం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి ఆధ్వర్యంలో CVAP సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పీ - 4 కార్యక్రమ పురోగతి, వివిధ శాఖల పనితీరు, బడ్జెట్ కేటాయింపులు, అభివృద్ధి పనుల అమలుపై చర్చించి, నియోజకవర్గ న్యూస్ లెటర్‌ను ఆవిష్కరించారు. గ్రామస్థాయిలో పథకాల అమలు, లబ్ధిదారులకు అందుతున్న ప్రయోజనాలు, పనుల నాణ్యతపై సమీక్ష నిర్వహించారు. అలాగే పెండింగ్ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ సేవలు అందేలా సమన్వయంతో పని చేయాలని, అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

# డల్లాస్‌లో తెలుగు వెలుగు

### ఘనంగా టాంటెక్స్ 'ఉగాది పురస్కారాల' ప్రదానం

### ఐదుగురు ప్రముఖులకు ఘన సత్కారం

**డల్లాస్:** ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం (టాంటెక్స్) తన 40వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకుని 2026 సంవత్సరానికి ప్రతిష్ఠాత్మకమైన 'ఉగాది పురస్కారాల'ను ప్రకటించింది. డల్లాస్ నగరంలో నిర్వహించిన 'శ్రీ పరాభవ నామ సంవత్సర' ఉగాది వేడుకల్లో వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన ప్రముఖులను అవార్డులతో సత్కరించారు.

సమాజ సేవ, విద్య, కళలు, మహిళా సాధికారత విభాగాల్లో కృషి చేసిన వారిని టాంటెక్స్ పాలకమండలి, కార్యవర్గ బృందం గౌరవించింది.

**పురస్కార గ్రహీతలు - వారి సేవలు**



**డాక్టర్ ప్రకాష్‌రావు వెలగపూడి (సంస్కృతి, సంప్రదాయ విభాగం):** గ్లోబల్ హిందూ హెరిటేజ్ ఫౌండేషన్ ద్వారా దశాబ్దాలుగా సాంస్కృతిక చైతన్యాన్ని కలిగిస్తున్నారు. అన్నదానంతో పాటు పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు వీరికి ఈ పురస్కారం దక్కింది.



**డాక్టర్ సంధ్య గవ్వ (విద్యా రంగం, మహిళా నాయకత్వం):** యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ ఎట్ డల్లాస్‌లో ప్రొఫెసర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూ విద్యార్థులకు మార్గనిర్దేశం చేయడంతో పాటు శాస్త్రీయ పరిశోధనలు, సామాజిక సేవా కార్యక్రమా ల్లో చురుగ్గా పాల్గొంటున్నందుకు వీరిని ఎంపిక చేశారు.



**స్వాతి నెలభట్ల (మహిళా సాధికారత విభాగం):** 'షీ-జాబ్స్' (SheJobs), 'సీత' (SITHA) వంటి ప్లాట్‌ఫామ్‌ల ద్వారా మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నందుకు ఈ గౌరవం దక్కింది.



**సింధుజ ఘట్టమనేని (కళలు, క్లాసికల్ డాన్స్):** శాస్త్రీయ నృత్యంపై మక్కువతో ఎంతోమంది విద్యార్థులకు శిక్షణ ఇస్తూ, మన సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుతున్నందుకు వీరిని పురస్కారంతో సత్కరించారు.

**టెక్సాస్ ఇండో-అమెరికన్ ఫిజిషియన్స్ సొసైటీ - TIPS (సంస్థాగత విభాగం):** వైద్య రంగంలో ఎంతోమంది వైద్యులను ఏకం చేస్తూ.. ఉచిత హెల్త్ క్యాంపులు, మానవతా కార్యక్రమాల ద్వారా సమాజానికి మేలు చేస్తున్న ఈ సంస్థను టాంటెక్స్ ప్రత్యేకంగా గుర్తించింది.

వివిధ రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఈ పురస్కారాలు అందుకున్న విజేతలందరినీ టాంటెక్స్ బృందం, డల్లాస్ తెలుగు సంఘం సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రవాసులకు 'నాట్స్' భరోసా

## సెయింట్ లూయిస్‌లో నిస్వార్థ వైద్య సేవలు

**సెయింట్ లూయిస్:** తోటి తెలుగు వారికి అండగా నిలవాలన్న తపన, నిస్వార్థ సేవాభావంతో పనిచేస్తున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) తాజాగా సెయింట్ లూయిస్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించింది. మిస్సోరీ విభాగం నిర్వహించిన ఈ శిబిరం సేవా నిరతిని చాటింది. నాట్స్ అడ్వైజరీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ డాక్టర్ సుధీర్ అట్లూరి తన వృత్తిపరమైన బాధ్యతను సేవా దృక్పథంతో జోడించి విశేష సేవలందించారు. శిబిరానికి వచ్చిన రోగులను ఆప్యాయంగా పలకరిస్తూ వారి ఆరోగ్య సమస్యలను ఓపికగా విని తగిన వైద్య పరీక్షలు నిర్వహించి సరైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి నాట్స్ నాయకత్వం అడుగడుగునా సహకారం అందించింది. నాట్స్ ప్రస్తుత బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ రమేష్ బెల్లం, నాట్స్ మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ మంచికలపూడి, మిస్సోరీ చాప్టర్ కో-ఆర్డినేటర్ సందీప్ కొల్లిపర దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. వారు 'నాట్స్' నాయకులుగా మాత్రమే కాకుండా సామా న్యులుగా సహకారం అందించారు. స్థానిక వాలంటీర్లు కూడా ఉత్సాహంగా సేవలందించారు. తోటివారి కోసం సమయాన్ని, శ్రమను వెచ్చించి 'నాట్స్' చేసిన ఈ నిస్వార్థ సేవకు స్థానికుల నుంచి ప్రశంసలు లభించాయి. ఇలాంటి మరిన్ని కార్యక్రమాలతో సేవా ప్రయాణం కొనసాగించాలని పలువురు ఆకాంక్షించారు. ఉచిత వైద్య శిబిరంలో నిర్వహణలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ 'నాట్స్' చైర్మన్ కిషోర్ కంచర్ల, అధ్యక్షుడు శ్రీహరి మందాడి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.








# 'ఆంటీ' అంటే అపరాధమే!

- భారత సంతతి మహిళకు రూ.1.76 లక్షల పరిహారం
- బ్రిటన్ కోర్టు సంచలన తీర్పు

**లండన్:** ఒకరిని గౌరవంగా పిలుస్తున్నామా లేదా అవమానిస్తున్నామా అనేది అవతలి వ్యక్తి ఇష్టాన్ని బట్టే ఉంటుందని బ్రిటన్ కోర్టు స్పష్టం చేసింది. తనను "ఆంటీ" అని పిలవద్దని వారించినా వినకుండా పదేపదే అదే పదంతో వేధించిన సహోద్యోగి ప్రవర్తనపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బాధితురాలికి కలిగిన మనోవేదనకు సుమారు రూ. 1.76 లక్షల (1,425 పౌండ్లు) పరిహారం చెల్లించాలని ఆదేశించింది.

**ఏమిటీ వివాదం?**

భారత సంతతికి చెందిన అల్లా ఎస్టీవ్స్ (61) లండన్‌లోని నేషనల్ హెల్త్ సర్వీస్‌లో పనిచేస్తున్నారు. అక్కడ నర్సుగా పనిచేసే చార్లెస్ ఒపోంగ్ అనే మహిళ... అల్లాను ప్రతిరోజూ "ఆంటీ" అని పిలిచేవారు. "నన్ను పేరుతో పిలవండి... ఆంటీ అని పిలవడం నాకు నచ్చదు" అని అల్లా ఎన్నిసార్లు చెప్పినా ఒపోంగ్ వినలేదు. విధుల్లో ఉన్నప్పుడు, అందరి ముందు కావాలనే ఆ పదాన్ని వాడుతూ ఆమెను ఇబ్బంది పెట్టేవారు.



### కోర్టు తీర్పులోని ముఖ్యాంశాలు

"ఆంటీ" అనే పదం కొన్ని సంస్కృతుల్లో గౌరవప్రదమే కావచ్చు. కానీ అవతలి వ్యక్తికి అది ఇష్టం లేనప్పుడు పదేపదే అనడం వారిని వేధించడమేనని న్యాయమూర్తి జార్జ్ ఇలియట్ ధర్మాసనం పేర్కొంది.

ఇలాంటి ప్రవర్తన వల్ల పనిచేసే చోట వాతావరణం దెబ్బతింటుందని, ఇది బాధితురాలి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిందని కోర్టు అభిప్రాయపడింది.

ఉద్యోగి తప్పు చేసినా ఆ బాధ్యత యాజమాన్యానిదే అని పేర్కొంటూ పరిహారం చెల్లించాలని కోర్టు తీర్పునిచ్చింది.

ఈ తీర్పు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ముఖ్యంగా ఆఫీసుల్లో సహచర ఉద్యోగులతో మాట్లాడేటప్పుడు వారిని ఎలా సంబోధించాలనే విషయంలో ఈ తీర్పు ఒక హెచ్చరికగా నిలుస్తోంది.

అది స్పెయిన్ దేశంలోని సోరియాప్రావిన్స్‌లో గల అరెనిల్లాస్ గ్రామం... గడిచిన కొన్ని దశాబ్దాలుగా అక్కడ జనాభా పెరగట్లేదు సరికదా అంతకంతకూ క్షీణిస్తోంది. దీంతో ఆ గ్రామ ఉనికిని కాపాడుకునేందుకు అక్కడి ప్రభుత్వం ఒక అసాధారణ నిర్ణయం తీసుకుంది. అక్కడికి వచ్చి స్థిరపడే కుటుంబాలకు ఉచితంగా ఇల్లు ఇవ్వడంతో పాటు ఉపాధి కూడా కల్పిస్తామని బంపర్ ఆఫర్ ప్రకటించింది.



# మా ఊరు రండి

## ఇల్లు, ఉద్యోగం ఫ్రీ

### స్పెయిన్ దేశంలోని అరెనిల్లాస్ గ్రామం బంపర్ ఆఫర్

**(చైతన్యరథం ప్రతినిధి-అమరావతి)**

ఆధునిక ప్రపంచంలో సొంత ఇల్లు, స్థిరమైన ఉద్యోగం సంపాదించడం సామాన్యులకు కలగా మిగిలిపోతోంది. కానీ స్పెయిన్‌లోని ఒక అందమైన గ్రామం మాత్రం వీటన్నిటినీ ఉచితంగా అందిస్తోంది. స్పెయిన్ ప్రభుత్వం చేపట్టిన "ఖాళీ అవుతున్న గ్రామాల పునరుద్ధరణ" పథకంలో భాగంగా అరెనిల్లాస్ గ్రామం ఈ అద్భుతమైన అవకాశాన్ని ప్రకటించింది.

**ఏమిటీ ఆఫర్?**

ప్రస్తుతం కేవలం 40 మంది జనాభా మాత్రమే ఉన్న ఈ గ్రామాన్ని తిరిగి జీవకళతో నింపడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. ఇక్కడికి వలస వచ్చే కుటుంబాలకు ప్రభుత్వం కింది వసతులు కల్పిస్తుంది.

**ఉచిత నివాసం:** ఆధునీకీకరించిన ఇళ్లను ఎటువంటి అద్దె లేకుండా కేటాయిస్తారు.

**ఉపాధి హామీ:** గ్రామంలోని సోషల్ బార్ నిర్వహణ లేదా స్థానికంగా జరుగుతున్న నిర్మాణ పనుల్లో ఉద్యోగావకాశం కల్పిస్తారు.

**జీవనశైలి, సౌకర్యాలివే...**

ప్రశాంత వాతావరణం: పర్వత ప్రాంతాల మధ్య, కాలుష్యానికి దూరంగా ప్రశాంతమైన గ్రామీణ జీవనం గడపవచ్చు. ఏప్రిల్ నెలలో ఇక్కడ 24 డిగ్రీల ఆహ్లాదకరమైన ఉష్ణోగ్రత ఉంటుంది.

**విద్య:** గ్రామానికి 20 కిలోమీటర్ల దూరంలో పాఠశాల ఉన్నప్పటికీ పిల్లల కోసం ఉచిత రవాణా సౌకర్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది.

**సంస్కృతి:** సన్ ఇసిడ్రో లాబ్రడార్ (మే 15), సన్ సిప్రియానో (ఆగస్టు చివరలో) వంటి సంప్రదాయ పండుగలతో ఈ గ్రామం కళకళలాడుతుంటుంది.

**కుటుంబాలకు ప్రాధాన్యం:** గ్రామంలో జనాభాను పెంచడమే ప్రభుత్వ లక్ష్యం. దీంతో పాఠశాలకు వెళ్లే పిల్లలు ఉన్న కుటుంబాలకు మొదటి ప్రాధాన్యం ఇస్తారు.

**వైద్యం:** ప్రాథమిక చికిత్స కోసం క్లినిక్ ఉంది. మెరుగైన వైద్యం కోసం పక్కనే ఉన్న పట్టణాలకు వెళ్లాల్సి ఉంటుంది.

**చట్టపరమైన నిబంధనలు:** విదేశీయులు ఈ ఆఫర్ పొందాలంటే ఇప్పటికే స్పెయిన్‌లో నివసించడానికి, పనిచేయడా నికి అవసరమైన 'వర్క్ పర్మిట్' లేదా 'రెసిడెన్సీ వీసా' కలిగి ఉండాలి.

కేవలం జీవనోపాధి కోసమే కాకుండా ఒక గ్రామాన్ని తిరిగి బతికించాలనే సంకల్పం ఉన్న వారికి ఇది ఒక అద్భుతమైన వేదిక. కాగా అరెనిల్లాస్ గ్రామం తీసుకున్న ఈ నిర్ణయానికి ప్రపంచవ్యాప్తంగా భారీ స్పందన లభిస్తోంది. ఇప్పటికే వందలాది దరఖాస్తులు వచ్చినట్లు సమాచారం.

# రాజ్యసభ సభ్యునిగా నితీష్‌కుమార్ ప్రమాణస్వీకారం

### *రికార్డు సృష్టించినా... ఆ విషయంలో మాత్రం వెనుకబడే!*



న్యూఢిల్లీ: బీహార్ రాజకీయాల్లో సుదీర్ఘ కాలం ముఖ్యమంత్రిగా చక్రం తిప్పిన నితీష్‌కుమార్ శుక్రవారం రాజ్యసభ సభ్యునిగా ప్రమాణస్వీకారం చేశారు. రాజ్యసభ చైర్మన్, ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ తన చాంబర్‌లో నితీష్‌తో ప్రమాణం చేయించారు. ఈ పరిణామంతో బిహార్‌లో నాయకత్వ మార్పునకు మార్గం సుగమమైంది. అంతకు ముందు నితీష్ పార్లమెంట్ భవనంలో కేంద్ర మంత్రి జేపీ నడ్డాను కలిశారు.

**ముఖ్యమంత్రిగా సరికొత్త చరిత్ర**

నితీష్‌కుమార్ రాజకీయ ప్రస్థానం అత్యంత విశిష్టమైనది. దేశంలోనే అత్యధికంగా పదిసార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన తొలి నాయకుడిగా ఆయన చరిత్ర సృష్టించారు. 2005 నుంచి ఇప్పటివరకు బిహార్ రాజకీయాలకు ఆయన కేంద్ర బిందువుగా నిలిచారు. తన హయాంలో 'సుపరిపాలన', మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెద్దపీట వేశారు.

**మిగిలిపోయిన ఆ ఒక్క రికార్డు**

పదిసార్లు సీఎంగా బాధ్యతలు చేపట్టినప్పటికీ, దేశంలోనే అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన వారి జాబితాలో అగ్రస్థానాన్ని మాత్రం ఆయన అందుకోలేకపోయారు. ప్రస్తుతం ఈ జాబితాలో నితీష్ కుమార్ 8వ స్థానంలో ఉన్నారు. ఒకవేళ ఆయన 2025 నుంచి 2030 వరకు పూర్తి పదవీకాలాన్ని కొనసాగించి ఉంటే నేరుగా రెండో స్థానానికి చేరుకునేవారు.

ప్రస్తుతం ఈ జాబితాలో పవన్‌కుమార్ చామ్లింగ్ (24 ఏళ్లకు పైగా) అగ్రస్థానంలో కొనసాగుతున్నారు.

**అరుదైన ఘనత: నాలుగు సభల్లోనూ సభ్యుడిగా..**

రాజకీయంగా నితీష్ తీసుకున్న ఈ నిర్ణయం వెనుక ఆయన చిరకాల వాంఛ ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. రాజ్యసభలోకి ప్రవేశించడంతో ఆయన ఒక అరుదైన రికార్డు సొంతం చేసుకున్నారు. తన కెరీర్‌లో ఆయన లోక్‌సభ సభ్యుడిగా (ఆరుసార్లు ఎన్నికై, సుమారు 16ఏళ్లు ప్రాతినిధ్యం వహించారు). శాసనసభ సభ్యుడిగా (2సార్లు), శాసనమండలి సభ్యుడిగా, రాజ్యసభ సభ్యుడిగా (తాజాగా)... ఇలా నాలుగు వేర్వేరు చట్టసభల్లో సభ్యుడిగా పనిచేసిన అతికొద్ది మంది నాయకుల్లో ఒకరిగా నితీష్‌కుమార్ నిలిచారు. ముఖ్యమంత్రిగా సుదీర్ఘ కాలం పనిచేసిన రికార్డు మిస్ అయినప్పటికీ జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేయడానికి సిద్ధమయ్యారు.

# రష్యాలో చిక్కుకుపోయిన 26 మంది భారతీయులు

### కేంద్రాన్ని వివరణ కోరిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ: రష్యాలో చిక్కుకుపోయిన 26 మంది భారతీయులను సురక్షితంగా వెనక్కి తీసుకువచ్చేలా కేంద్రాన్ని ఆదేశించాలని కోరుతూ దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు శుక్రవారం విచారణకు స్వీకరించింది. దీనిపై సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ విపుల్ పంచోలితో కూడిన ధర్మాసనం కేంద్రాన్ని వివరణ కోరింది. ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఏజెంట్లు ఇచ్చిన హామీలతో టూరిస్టు, స్టూడెంట్ ఇతర చట్టబద్ధమైన వీసాలతో వీరంతా రష్యా వెళ్లారని, అయితే వారి పాస్‌పోర్టులు, గుర్తింపు డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకుని, వారి కదలికలపై ఆంక్షలు విధించారని, వీరిని ఉక్రెయిన్ యుద్ధంలో పాల్గొనేలా ఒత్తిడి తెచ్చారని బాధిత కుటుంబాలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. వారి ఆచూకీ కోసం దౌత్యపరమైన చర్యలు తీసుకునేలా కేంద్రాన్ని ఆదేశించాలని అత్యున్నత న్యాయస్థానాన్ని కోరాయి.

ఉక్రెయిన్‌తో రష్యా చేస్తున్న యుద్ధంలో కొందరు గాయపడటం, మరికొందరు నిర్బంధంలో ఉన్నట్టు తమకు తెలిసిందని పిటిషన్లర తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ... ఈ అంశాన్ని పరిశీలించి కేంద్రం నుంచి సూచనలు తీసుకుంటామని కోర్టుకు తెలియజేశారు. అందుకు అంగీకరించిన ధర్మాసనం వారంలోగా నోటీసుకు జవాబివ్వాలని ఆదేశించింది. ఈ నెలాఖరులో విచారణ చేపడతామని తెలిపింది.

# చట్టసభల్లో మహిళా గర్జన

### *2029 నుంచి 33% రిజర్వేషన్లు - పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో చారిత్రక బిల్లు!*



న్యూఢిల్లీ: భారత రాజకీయ యవనికపై మహిళా సాధికారత దిశగా మోదీ ప్రభుత్వం మరో సంచలన అడుగు వేయబోతోంది. దశాబ్దాలుగా నలుగుతున్న మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఆమోదం పొందేందుకు రంగం సిద్ధమైంది. 2029 సాధారణ ఎన్నికల నుంచి చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేలా చారిత్రక రాజ్యాంగ సవరణకు కేంద్రం శ్రీకారం చుట్టింది.

ఈ బిల్లును ఒక చారిత్రక విజయంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీజేపీ అగ్ర నాయకత్వం భారీ వ్యూహాన్ని రచించింది. ఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ వివిధ రాష్ట్రాల అధ్యక్షులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ భేటీకి బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావుతో పాటు ఆరు రాష్ట్రాల ఇన్‌చార్జిలు హాజరయ్యారు. రాబోయే ఐదు రోజుల్లో దేశవ్యాప్తంగా 'మహిళా మోర్చా' ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

ఈ నెల 16 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఈ బిల్లుపై చర్చ జరగనుంది. కేవలం మూడు రోజుల వ్యవధిలోనే బిల్లు ఉభయ సభల ఆమోదం పొందేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది.

నియోజకవర్గాల పునర్విభజన: 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన రిజర్వేషన్ల అమలుతో పాటు నియోజకవర్గాల సంఖ్యను కూడా 50శాతం మేర పెంచే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. దీనిపై ఇప్పటికే కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్ని పార్టీలతో సంప్రదింపులు జరిపారు.

మహిళా రిజర్వేషన్లకు అన్ని పార్టీలు సూత్రప్రాయంగా మద్దతు తెలుపుతున్నా అమలుచేసే విధానంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 2011 గణాంకాల కంటే 2026 జనాభా లెక్కల ఆధారంగానే రిజర్వేషన్లు అమలు చేయాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. కేవలం జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల సంఖ్య పెంచితే జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు ప్రాతినిధ్యం తగ్గుతుందని విపక్ష నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈ బిల్లు ఆమోదం పొందిన తర్వాత దేశవ్యాప్తంగా భారీ విజయ యాత్రలు నిర్వహించి మహిళా ఓటర్లను తమవైపు తిప్పుకోవాలని బీజేపీ భావిస్తోంది. 2029 ఎన్నికల ముఖచిత్రాన్ని మార్చే ఈ చట్టం భారత ప్రజాస్వామ్యంలో ఒక మైలురాయిగా నిలవనుంది. పార్లమెంట్‌లో జరగబోయే ఈ కీలక చర్చపై ఇప్పుడు దేశమంతా ఉత్కంఠగా ఎదురు చూస్తోంది.



### విమానయాన సంస్థలకు కేంద్రం ఊరట

# చార్జీల్లో 25% కోత!

పశ్చిమాసియాలో అమెరికా-ఇరాన్ మధ్య రగులుతున్న యుద్ధ వాతావరణం, భౌగోళిక ఉద్రిక్తతల కారణంగా తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న దేశీయ విమానయాన సంస్థలకు కేంద్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. విమానాల నిర్వహణ భారాన్ని తగ్గించే దిశగా అత్యవసర ఉపశమన చర్యలు చేపట్టింది.

**తక్షణమే అమల్లోకి..**

దేశవ్యాప్తంగా ఉన్న అన్ని విమానాశ్రయాల్లో విమానాల ల్యాండింగ్, పార్కింగ్ చార్జీలను రాబోయే మూడు నెలల పాటు 25 శాతం మేర తగ్గిస్తున్నట్టు కేంద్రం ప్రకటించింది. ఈ సవరించిన (తగ్గించిన) చార్జీలు తక్షణం అమల్లోకి వస్తాయని స్పష్టం చేస్తూ భారత విమానాశ్రయాలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

**సంస్థల విజ్ఞప్తికి సానుకూల స్పందన**

అదనపు భారం: ఇరాన్ ఉద్రిక్తతలకు తోడు పాకిస్థాన్ గగనతలం మూసివేత కారణంగా దేశీయ విమానాలు చాలా కాలంగా లాంగ్ రూట్‌లో ప్రయాణించాల్సి వస్తోంది. దీంతో ఆయా సంస్థలకు ఇంధన, నిర్వహణ ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి.

నష్టాల్లో దిగ్గజాలు: ఈ విపత్కర పరిస్థితుల వల్ల దేశంలోని అతిపెద్ద ఎయిర్‌లైన్స్ అయిన ఇండిగో, ఎయిరిండియాలకు అత్యధిక నష్టం వాటిల్లుతోంది. దీంతో ఎయిర్‌పోర్టులు విధించే అదనపు చార్జీల నుంచి కొంతైనా ఉపశమనం కల్పించాలని ఆ రెండు సంస్థలు ఇటీవల ప్రభుత్వాన్ని గట్టిగా కోరాయి. వీటి విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించిన కేంద్రం.. కష్టకాలంలో ఏవియేషన్ రంగాన్ని ఆదుకునేందుకు సకాలంలో ఈ చార్జీల తగ్గింపు నిర్ణయం తీసుకుంది.

# లడఖ్ సింహం 'మహావీర చక్ర' కల్నల్ సోనమ్ వాంగ్చుక్ కన్నుమూత



న్యూఢిల్లీ: కార్గిల్ యుద్ధంలో అసమాన శౌర్యప్రతాపాలు ప్రదర్శించిన రిటైర్డ్ కల్నల్ సోనమ్ వాంగ్చుక్ (61) కన్నుమూశారు. శుక్రవారం లడఖ్‌లోని తన నివాసంలో ఆయన గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. 'లయన్ ఆఫ్ లడఖ్' (లడఖ్ సింహం)గా పిలవబడే ఆయన మూడు దశాబ్దాల పాటు భారత సైన్యంలో విశిష్ట సేవలు అందించారు. 5,500 మీటర్ల ఎత్తులో, గడ్డకట్టే చలిలో మంచు శిఖరాలపై శత్రువులతో పోరాడిన సాహసిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది.

1964లో లేహ్‌లో జన్మించిన వాంగ్చుక్ అక్కడి మోడరన్ స్కూల్‌లో పాఠశాల విద్య, ఢిల్లీ యూనివర్సిటీలోని వెంకటేశ్వర కాలేజీలో హిస్టరీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. చెన్నైలోని ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీలో శిక్షణ పొంది 4వ బెటాలియన్ అస్సాం రెజిమెంట్‌లో అధికారిగా చేరారు.

ముఖ్యమైన ఆపరేషన్లు: ఈశాన్య రాష్ట్రాల్లో ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొన్నారు. లడఖ్ స్కౌట్స్‌లోకి మారడానికి ముందు శ్రీలంకలో ఐపీకేఎఫ్ మిషన్‌లో కూడా పనిచేశారు.

శత్రువుల గుండెల్లో నిదురపోయిన 'వాంగ్చుక్'

కార్గిల్ యుద్ధం (ఆపరేషన్ విజయ్) సమయంలో లడఖ్ స్కౌట్స్ దళానికి కల్నల్ సోనమ్ వాంగ్చుక్ సారథ్యం వహించారు.

తేదీ: 1999 మే 30-31 రాత్రి.

సాహసం: అత్యంత ప్రతికూల వాతావరణంలో, ఎత్తైన పర్వత శిఖరాలపై శత్రువులు భారీగా కాల్పులు జరుపుతున్నా వెనక్కి తగ్గలేదు. ముందుండి తన దళాన్ని నడిపిస్తూ, శత్రువులను మట్టుబెట్టి వారి స్థావరాలను ధ్వంసం చేశారు. ఆయన ప్రదర్శించిన ధైర్యసాహసాలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం దేశ రెండో అత్యున్నత సైనిక పురస్కారం 'మహావీర చక్ర'తో గౌరవించింది.

కల్నల్ సోనమ్ వాంగ్చుక్ మృతి పట్ల కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. "వాంగ్చుక్ లడఖ్ గడ్డ కన్న వీరపుత్రుడు. దేశ సేవకే తన జీవితాన్ని అంకితం చేశారు. ఆపరేషన్ విజయ్‌లో ఆయన చూపిన సాహసం, తన తోటి సైనికుల్లో నింపిన స్ఫూర్తి చిరస్మరణీయం. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను." అని నివాళులర్పించారు. భారత సైన్యం ఒక గొప్ప యోధుడిని కోల్పోయిందని, ఆయన వీరగాథలు రాబోయే తరాలకు స్ఫూర్తినిస్తాయని దేశం స్మరించుకుంటోంది.

చైతన్యరథం

# అంతర్జాతీయం



# నింగి నుంచి కడలిలోకి

## దిగ్విజయంగా ముగిసిన 'ఆర్టెమిస్ 2' చంద్ర యాత్ర

న్యూయార్క్: అర్ధ శతాబ్దం తర్వాత చంద్రుడిపైకి మనిషిని పంపే లక్ష్యంతో నాసా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఆర్టెమిస్ 2' మిషన్ విజయవంతమైంది. గత 9 రోజులుగా అంతరిక్షంలో ప్రయాణించిన వ్యోమనౌక తన లక్ష్యాలను పూర్తి చేసుకుని సురక్షితంగా భూమికి చేరుకుంది. ఏప్రిల్ 1న ఫ్లోరిడా నుంచి దూసుకెళ్లిన ఈ నౌక శుక్రవారం రాత్రి 8:07 గంటల ప్రాంతంలో పసిఫిక్ మహాసముద్రంలో దిగింది. వాతావరణంలోకి ప్రవేశించేటప్పుడు ఉండే విపరీతమైన వేగాన్ని తగ్గించేందుకు 11 పారాచూట్లు ఒకేసారి విచ్చుకున్నాయి. సముద్రంలో ల్యాండ్ అయిన వెంటనే వ్యోమగాములను, నౌకను సురక్షితంగా వెలికితీసేందుకు 'యూఎస్ఎస్ జస్ట్ పి మూర్తి' నౌకను నాసా రంగంలోకి దించింది.

ఆర్టెమిస్ 2 సాధించిన అరుదైన మైలురాళ్లు:

అపోలో-13 రికార్డు బద్దలు: ఏప్రిల్ 6న చంద్రుడికి నాలుగు వేల మైళ్ల సమీపానికి వెళ్లి అత్యధిక దూరం ప్రయాణించిన మానవ సహిత వ్యోమనౌకగా రికార్డు సృష్టించింది.

వ్యూహాత్మక ప్రయాణం: చంద్రుడి గురుత్వాకర్షణ శక్తిని ఉపయోగించుకుని మళ్లీ భూమి వైపు మళ్లడం ఈ మిషన్‌లో అత్యంత సంక్లిష్టమైన ప్రక్రియ. ఆర్టెమిస్ 2 సక్సెస్ అవ్వడంతో నాసా ఇప్పుడు 'ఆర్టెమిస్ 3' కి సిద్ధమవుతోంది. 2027-28 కల్లా చంద్రుడిపై మానవుడిని నేరుగా దించడం. ఈ మిషన్ ద్వారానే తొలిసారి ఒక మహిళా వ్యోమగామి చంద్రుడిపై అడుగుపెట్టబోతున్నారు.



# పాక్ వేదికగా అమెరికా-ఇరాన్ శాంతి చర్చలు

## ఇస్లామాబాద్ బయల్దేరిన జేడీ వాన్స్

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించే దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా-ఇరాన్ మధ్య పాకిస్థాన్ వేదికగా జరగనున్న శాంతి చర్చల కోసం అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇస్లామాబాద్ బయలుదేరారు. ఈ చర్చలపై ప్రపంచ దేశాలు ఉత్కంఠగా గమనిస్తున్నాయి. ఇస్లామాబాద్ బయల్దేరే ముందు జేడీ వాన్స్ మీడియాతో మాట్లాడుతూ ఇరాన్‌కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఇరాన్ నేతలు చిత్తశుద్ధితో చర్చలకు వస్తే తాము కచ్చితంగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. "ఒకవేళ వారు మాతో ఆడుకోవాలని చూస్తే.. మా బృందం కూడా అదే రీతిలో వ్యవహరిస్తుందని తెలుసుకుంటారు" అని ఆయన కరుకుగా హెచ్చరించారు.

కాగా పశ్చిమాసియా సంక్షోభాన్ని ముగించేందుకు జరుగుతున్న ఈ ప్రయత్నాల్లో భాగంగా ఇప్పటికే ఇరాన్ ప్రతినిధి బృందం ఇస్లామాబాద్ చేరుకుంది. మరికొన్ని గంటల్లో అమెరికా బృందం కూడా అక్కడకు చేరుకోనుంది. ఇరు దేశాల ప్రతినిధులు నేరుగా ముఖాముఖి చర్చలు జరుపుతారా? లేదా మధ్యవర్తుల ద్వారా పరోక్షంగా చర్చలు సాగుతాయా? అనే దానిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఈ చర్చల కోసం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తమకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారని, అవి ఏ విధంగా సాగుతాయో వేచి చూడాలని వాన్స్ పేర్కొన్నారు.

## మిడిల్ ఈస్ట్‌కు పాక్ ఫైటర్ జెట్ల తరలింపు..

# అసలు ప్లాన్ ఇదేనా?



ఈ వారాంతంలో ప్రపంచం మొత్తం చూపు ఇస్లామాబాద్ వైపే ఉంది. దశాబ్దాల శత్రుత్వాన్ని వీడి అమెరికా-ఇరాన్ ప్రతినిధులు ఒకే టేబుల్ మీద కూర్చుని యుద్ధాన్ని ఆపేందుకు చర్చలు జరపబోతున్నారు. అయితే ఈ అత్యంత కీలకమైన దౌత్య సమావేశానికి ముందు పాకిస్థాన్ తన గగనతలాన్ని, మిడిల్ ఈస్ట్ సరిహద్దులను 'ఎయిర్ అర్మాడ'తో నింపేసింది. పాకిస్థాన్ వైమానిక దళం తన యుద్ధ విమానాలను ఒక్కసారిగా తరలించడం వెనుక పక్కా వ్యూహం ఉంది. చర్చలకు అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్(జీణ ఝఅషెవ), ఇరాన్ ఉన్నత స్థాయి ప్రతినిధులు హాజరవుతున్నారు. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం పీక్ స్టేజ్‌లో ఉన్న తరుణంలో చర్చలకు వస్తున్న అతిథుల విమానాలపై ఏవైనా దాడులు జరిగే ప్రమాదం ఉందని పాక్ నిఘా సంస్థలు భావిస్తున్నాయి. అందుకే అమెరికా, ఇరాన్ ప్రతినిధుల విమానాలకు పాకిస్థాన్ ఫైటర్ జెట్లు ఎస్కార్ట్‌గా వ్యవహరిస్తున్నాయి. ఈ చర్చలు విఫలం కావాలని కోరుకునే గ్రూపులు లేదా శత్రు దేశాలు ఏవైనా క్షిపణి దాడులు లేదా డ్రోన్ దాడులు చేసే అవకాశం ఉందని పాక్ అనుమానిస్తోంది.

అందుకే గగనతలంలో అప్రమత్తంగా ఉండటానికి గల్ఫ్ రీజియన్ వైపు తన యుద్ధ విమానాలను మోహరించింది. చర్చలు జరిగే నగరం చుట్టూ మూడు అంచెల రక్షణ కవచాన్ని ఏర్పాటు చేసింది. ఈ చారిత్రాత్మక చర్చలకు వేదికను కల్పించిన పాకిస్థాన్, ఆ చర్చలు సజావుగా సాగే బాధ్యతను భుజాన వేసుకుంది. ఈ స్థాయిలో యుద్ధ విమానాలను రంగంలోకి దించడం ద్వారా, తాము కేవలం మధ్యవర్తిత్వం మాత్రమే కాకుండా, ఈ ప్రాంతంలో భద్రతను కూడా కల్పించగలమనే సంకేతాన్ని ప్రపంచానికి ఇస్తోంది.

మొత్తానికి ఇస్లామాబాద్ ఇప్పుడు ఒక కోటలా మారిపోయింది. అటు దౌత్యవేత్తలు చర్చల్లో నిమగ్నమై ఉంటే... పైన ఆకాశంలో పాక్ ఫైటర్ జెట్లు నిరంతరం నిఘా వేస్తున్నాయి. ఏ ఒక్క చిన్న పొరపాటు జరిగినా అది చర్చలకే కాదు, ప్రపంచ శాంతికే ముప్పుగా మారుతుందని పాక్ భావిస్తోంది. అందుకే ఈ స్థాయిలో తన వైమానిక శక్తిని మోహరించింది.

## జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో సంబంధాలు

## మెలానియా ట్రంప్

# సంచలన వివరణ!



అమెరికా మాజీ ప్రథమ మహిళ మెలానియా ట్రంప్ తనపై వస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. లైంగిక నేరస్థుడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో తనకు సంబంధాలు ఉన్నాయంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఆమె అబద్ధమని కొట్టిపారేశారు. వైట్‌హౌస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆమె ఈ అంశంపై స్పష్టతనిచ్చారు.

**నా ప్రతిష్టను దెబ్బతీసే కుట్ర!**

"నేను ఎప్‌స్టీన్ బాధితురాలిని కాదు. అతడు నన్ను ఎన్నడూ ట్రంప్‌కు పరిచయం చేయలేదు" అని ఆమె తేల్చి చెప్పారు. 1998లో న్యూయార్క్‌లో జరిగిన ఒక పార్టీలో తాను ట్రంప్‌ను కలిసినట్టు వెల్లడించారు.

ఎప్‌స్టీన్ స్నేహితురాలు గిస్లేన్ మ్యాక్స్‌వెల్ పంపిన ఈ-మెయిల్స్‌కు కేవలం మర్యాదపూర్వకంగానే సమాధానం ఇచ్చానని... అది ఒక సాధారణ సంభాషణ మాత్రమేనని ఆమె స్పష్టం చేశారు. మ్యాక్స్‌వెల్‌తో తనకు ఎలాంటి వ్యక్తిగత సంబంధం లేదని పేర్కొన్నారు. తన ప్రతిష్టను దెబ్బతీసేందుకు కొందరు కావాలనే ఇలాంటి అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆమె మండిపడ్డారు.

ఈ సందర్భంగా ఎప్‌స్టీన్ బాధితుల గురించి మెలానియా కీలక వ్యాఖ్యలు చేశారు. బాధితులపై దృష్టి సారించి ఈ వ్యవహారంపై బహిరంగ విచారణ జరపాలని ఆమె కోరారు. బాధితులు చట్టసభ సభ్యుల ముందు తమ గోడు వెళ్లబోసుకునేలా అవకాశం కల్పించాలని పిలుపునిచ్చారు.

2000లో మార్-ఎ-లాగో ఎస్టేట్‌లో ఎప్‌స్టీన్, మ్యాక్స్‌వెల్‌లతో కలిసి డొనాల్డ్ ట్రంప్, మెలానియా ఉన్న ఫొటో వెలుగులోకి వచ్చింది. అప్పటి నుంచీ ట్రంప్‌కు మెలానియాను పరిచయం చేసింది ఎప్‌స్టీనే అనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే మెలానియా తాజా వివరణ ప్రాధాన్యత సంతరించుకుంది.

# సుయెజ్ కాలువలో ఫీజు ఓకే

## - కానీ హోర్ముజ్ వద్ద టోల్ చెల్లించాలా!

ప్రపంచ వాణిజ్యంలో అత్యంత కీలకమైన సుయెజ్ కాలువ, హోర్ముజ్ జలసంధి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని, వాటిపై ఉన్న చట్టపరమైన హక్కులు ఇప్పుడు ఆసక్తికరంగా మారాయి. సుయెజ్ కాలువకు ఫీజు చెల్లించి.. హోర్ముజ్ కు ఎందుకు చెల్లించరు అనేది ఆసక్తికరంగా మారింది. అయితే సూయెజ్ అనేది ఈజిప్టు ప్రభుత్వం సొంతంగా నిర్మించుకున్న మానవ నిర్మిత జలమార్గం. అది వారి దేశ భూభాగం గుండా వెళ్తుంది కాబట్టి దాని నిర్వహణ, భద్రత కోసం ఈజిప్టు 'ట్రాన్సిట్ ఫీజు' వసూలు చేయడం పూర్తిగా చట్టబద్ధం. అంటే అది వారి ఇంటి గుండా వెళ్ళే ప్రైవేట్ రోడ్డు లాంటిది.

కానీ హోర్ముజ్ జలసంధి విషయంలో పరిస్థితి పూర్తిగా భిన్నం. ఇది ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన ఒక 'అంతర్జాతీయ జలసంధి'. ఐక్యరాజ్యసమితి రూపొందించిన ఐక్యరాజ్యసమితి సముద్ర చట్టం ఒప్పందం నిబంధనల ప్రకారం.. ఇలాంటి జలసంధుల గుండా ప్రపంచ దేశాల ఓడలు స్వేచ్ఛగా ప్రయాణించే హక్కు కలిగి ఉంటాయి. వీటిని 'ట్రాన్సిట్ పాసేజ్' అంటారు. సరిహద్దు దేశాలైన ఇరాన్ లేదా ఒమన్.. కేవలం తమ నీటి గుండా వెళుతున్నారనే కారణంతో ఓడల నుంచి ఎలాంటి పన్ను లేదా టోల్ వసూలు చేయడానికి వీల్లేదు.

అంతర్జాతీయ సముద్ర చట్టం ప్రకారం, ఓడలు ఎక్కడా ఆగకుండా, నేరుగా ప్రయాణిస్తున్నంత కాలం వాటిని అడ్డుకునే అధికారం సరిహద్దు దేశాలకు ఉండదు. ఇరాన్ ఇప్పుడు హోర్ముజ్ వద్ద టోల్ వసూలు చేస్తామని డిమాండ్ చేయడం అంటే, అది అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమే అవుతుంది. ఇది ఒక బహిరంగ రహదారిపై అక్రమంగా టోల్ ప్లాజా ఏర్పాటు చేయడం వంటిది.

అందుకే అమెరికా సహా ప్రపంచ దేశాలన్నీ ఇరాన్ చేస్తున్న ఈ డిమాండ్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఒకవేళ ఇరాన్ మొండిగా టోల్ వసూలు చేయాలని చూస్తే, అది అంతర్జాతీయ వాణిజ్యానికి పెను ముప్పుగా మారుతుంది. ఇది కేవలం ఆర్థిక భారమే కాదు, సముద్ర చట్టాల మనుగడకే సవాలుగా మారుతుంది. అందుకే సుయెజ్ కాలువలో ఫీజు కట్టడం ఎంత న్యాయమో.. హోర్ముజ్ వద్ద టోల్ కట్టమని అడగడం అంత అన్యాయమని చట్ట నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# వెంకటేశ్ అయ్యర్ 'ఇంపాక్ట్'

**కుప్పకూలే స్థితి నుంచి కోలుకుని 201 పరుగులు చేసిన ఆర్సీబీ!**




బెంగళూరు: డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మరోసారి తమ బ్యాటింగ్ లోతును నిరూపించుకుంది. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఒకానొక దశలో 125 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడ్డ ఆర్సీబీని ఇంపాక్ట్ ప్లేయర్ వెంకటేశ్ అయ్యర్ అద్భుత ఇన్నింగ్స్‌తో ఆదుకున్నాడు. దీంతో బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 201 పరుగుల భారీ స్కోరు సాధించింది.

రజత్ పటీదార్ జోరు: వికెట్లు పడుతున్నా కెప్టెన్ రజత్ పటీదార్ (40 బంతుల్లో 63; 4 ఫోర్లు, 4 సిక్సర్లు) బాధ్యతాయుతంగా ఆడి హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. వెంకటేశ్ అయ్యర్ ధమకా: ఇంపాక్ట్ ప్లేయర్‌గా క్రీజులోకి వచ్చిన వెంకటేశ్ అయ్యర్ కేవలం 15 బంతుల్లోనే 29 పరుగులు (1 ఫోర్, 2 సిక్సర్లు) చేసి నాటౌట్‌గా నిలిచాడు. ముఖ్యంగా సందీప్ శర్మ వేసిన ఆఖరి ఓవర్‌లో సిక్సర్లతో విరుచుకుపడి స్కోరును 200 దాటించాడు. 8వ వికెట్‌కు పటీదార్‌తో కలిసి 41 పరుగులు, ఆపై 9వ వికెట్‌కు భువనేశ్వర్ కుమార్‌తో కలిసి 35 పరుగులు జోడించి జట్టుకు గౌరవప్రదమైన స్కోరు అందించాడు.

టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న రాజస్థాన్ రాయల్స్ ఆరంభంలోనే ఆర్సీబీని గట్టి దెబ్బ కొట్టింది. ప్రమాదకరమైన ఫిల్ సాల్ట్ (0) పరుగులేమీ చేయకుండానే పెవిలియన్ చేరాడు. విరాట్ కోహ్లీ (32), దేవదత్ పడిక్కల్ (14) త్వరగానే అవుట్ అయ్యారు. ఆ తర్వాత వచ్చిన కృనాల్ పాండ్యా (1), జితేష్ శర్మ (5), టీమ్ డేవిడ్ (13) నిరాశపరిచారు.

**వివాదాస్పదంగా 'ఇంపాక్ట్ ప్లేయర్' రూల్!**

ఆర్సీబీకి ఈ రూల్ వరంగా మారగా..రాజస్థాన్‌కు శాపంగా మారింది. వాస్తవానికి ఈ రూల్ లేకపోతే ఆర్సీబీ 170పరుగులకే పరిమితమయ్యేది. ఈ రూల్ వల్ల ఆల్‌రౌండర్ల ప్రాధాన్యత తగ్గుతోందని రోహిత్ శర్మ సహా పలువురు సీనియర్లు ఇప్పటికే వ్యతిరేకించారు. మెజార్టీ కెప్టెన్లు ఈ రూల్‌ను వద్దంటున్నా, ప్రస్తుతానికి దీన్ని మార్చే ప్రసక్తే లేదని బీసీసీఐ స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.

# బుమ్రాకే చుక్కలు చూపించాడు

- **వైభవ్ సూర్యవంశీని టీమిండియాలోకి తీసుకోండి**
- **బీసీసీఐకి ఇర్ఫాన్ పఠాన్ సూచన**



ఐపీఎల్ టోర్నీలో రాజస్థాన్ రాయల్స్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ తన ఫెరోషియస్ బ్యాటింగ్‌తో యావత్ క్రికెట్ ప్రపంచాన్ని నివ్వెరపరుస్తున్నాడు. క్రీజులోకి వచ్చామా, బౌండరీల వర్షం కురిపించామా అన్నట్లుగా సాగుతున్న అతని బ్యాటింగ్ శైలికి మాజీలు సైతం ఫిదా అవుతున్నారు. ఈ నేపథ్యంలో భారత మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ బీసీసీఐకి ఓ కీలక సూచన చేశాడు. ఎలాంటి భయం లేని ఈ కుర్రాడిని ఇక ఏమాత్రం వెయిట్ చేయించకుండా వెంటనే భారత జాతీయ జట్టులోకి ఎంపిక చేయాలని డిమాండ్ చేశాడు.

**బుమ్రాకే సవాల్ విసిరిన వైభవ్**

గత ఐపీఎల్ సీజన్లో అరంగేట్రం చేసిన వైభవ్ ప్రస్తుత సీజన్లో మరింతగా చెలరేగిపోతున్నాడు. ఇటీవలే చెన్నై సూపర్ కింగ్స్‌పై కేవలం 17 బంతుల్లో 52 పరుగులు చేసి సత్తా చాటిన ఈ కుర్రాడు.. తాజాగా ముంబై ఇండియన్స్‌పై 14 బంతుల్లో 39 పరుగులతో విధ్వంసం సృష్టించాడు. వరల్డ్ క్లాస్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రాను సైతం ఏమాత్రం వదల్లేదు. బుమ్రా వేసిన తొలి బంతినే ఏకంగా కళ్లు చెదిరే సిక్సర్‌గా మలిచి అందరినీ ఆశ్చర్యపరిచాడు.

ఈ అద్భుతమైన షాట్‌పై పఠాన్ స్పందిస్తూ.. "గతేడాది తాను బుమ్రా బౌలింగ్‌లో ఔట్ అయ్యానని, ఈసారి మాత్రం ఆ బౌలింగ్‌ను దీటుగా ఎదుర్కొంటానని వైభవ్ ముందే చెప్పాడు. తను చెప్పినట్లే బుమ్రా బౌలింగ్‌లో తొలి బంతినే సిక్సర్ కొట్టి తన సత్తా ఏంటో చూపించాడు. ఆ కుర్రాడి ఆత్మవిశ్వాసం, ఆడిన తీరు బుమ్రాను సైతం ఆలోచనలో పడేసింది" అని విశ్లేషించాడు.

**ఫియర్‌లెస్ మైండ్‌సెట్**

క్రీజులో వైభవ్ ప్రదర్శిస్తున్న నిర్భయమైన మైండ్‌సెట్‌ను పఠాన్ ప్రత్యేకంగా ప్రశంసించాడు. "అతనికి ఒక అద్భుతమైన స్పష్టత ఉంది. తనకు ఎదురుగా ఎవరు బౌలింగ్ చేస్తున్నారు? వారి స్థాయి ఏంటి? బౌలింగ్ యాక్షన్ ఏంటి? అని అతను అనవసరంగా బుర్ర పాడుచేసుకోడు. కేవలం బంతిని మాత్రమే చూస్తాడు. అది తన బలానికి తగ్గ బంతి అయితే కచ్చితంగా గ్యాలరీకి పంపుతాడు. అదే అతనిలోని అసలైన ప్రత్యేకత. ఈ కుర్రాడిలో అపారమైన నైపుణ్యం ఉంది. కాబట్టి అతడిని జట్టులోకి తీసుకోవడానికి బీసీసీఐ ఇంకా ఎక్కువ కాలం ఎదురుచూడాల్సిన అవసరం లేదు. ఇప్పుడున్న ఫామ్‌లో వెంటనే అతడికి జాతీయ జట్టులో చోటు కల్పిస్తే రాబోయే 20 ఏళ్ల పాటు ప్రొఫెషనల్ క్రికెట్‌లో భారత్‌కు గొప్పగా సేవలందిస్తాడు" అని పఠాన్ పేర్కొన్నాడు. ఇలాంటి ప్రతిభావంతులను సరైన సమయంలో ప్రోత్సహించ డమే క్రికెట్ భవిష్యత్తుకు మేలు చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డాడు.



# అతడో తుఫాన్

**ముకుల్ చౌదరి గురించి అర్జున్ టెండూల్కర్ ముందే వార్నింగ్!**

ఐపీఎల్ 2026లో లక్నో సూపర్ జెయింట్స్ యువ ఆటగాడు.. ముకుల్ చౌదరి ఇప్పుడు సోషల్ మీడియాలో సంచలనంగా మారిపోయాడు. కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో ఈ 22 ఏళ్ల యంగ్ వికెట్ కీపర్ బ్యాటర్ సృష్టించిన విధ్వంసం ఇప్పుడు క్రికెట్ ప్రపంచాన్ని షాక్‌కు గురిచేస్తోంది. అయితే ఈ తుఫాన్ వస్తుందని అర్జున్ టెండూల్కర్ ఐపీఎల్ టీంలకు ముందే వార్నింగ్ ఇచ్చాడట. ముకుల్ చౌదరిలోని అసాధారణ ప్రతిభను అర్జున్ టెండూల్కర్ చాలా ముందే గుర్తించాడు.

నెట్స్‌లో ముకుల్ కొట్టే భారీ షాట్లు, అతని టైమింగ్ చూసిన అర్జున్.. ఈ కుర్రాడు ప్రమాదకరమైన ఆటగాడని, అతడిని జాగ్రత్తగా గమనించాలని ఐపీఎల్ ఫ్రాంచైజీలకు సైలెంట్‌గా ఓ వార్నింగ్ ఇచ్చాడు. ముఖ్యంగా కేకేఆర్ యాజమాన్యానికి ముకుల్ ఆట గురించి క్లారిటీ ఉన్నా.. అతడిని లైట్ తీసుకున్నట్టు తెలుస్తోంది. తీరా ఇప్పుడు అదే కేకేఆర్ బౌలర్లను ముకుల్ ఊచకోత కోయడం గమనార్హం. కోల్‌కతా నిర్దేశించిన లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో లక్నో కష్టాల్లో ఉన్నప్పుడు క్రీజులోకి వచ్చిన ముకుల్.. కేవలం 27 బంతుల్లోనే 54 పరుగులు చేసి విధ్వంసం సృష్టించాడు.

అతని ఇన్నింగ్స్‌లో సిక్సర్ల వర్షం కురిపించి మ్యాచ్‌ను లక్నో వైపు తిప్పేశాడు. ఈ ప్రదర్శనతో ఐపీఎల్ ప్రపంచాన్ని ఒక్కసారిగా తనవైపు తిప్పుకున్నాడు. ఎటువంటి అంచనాలు లేకుండా బరిలోకి దిగి... అర్జున్ టెండూల్కర్ తనపై ఉంచిన నమ్మకాన్ని ముకుల్ నిజం చేశాడు. కేకేఆర్ లాంటి పెద్ద టీమ్‌పై ఇంతటి తెగువ చూపించడంపై క్రికెట్ దిగ్గజాలు సైతం ప్రశంసలు కురిపిస్తున్నారు. మొత్తానికి అర్జున్ హెచ్చరికను పట్టించుకోకపోవడం కేకేఆర్ చేసిన అతిపెద్ద తప్పని ఈ మ్యాచ్ నిరూపించింది.

## సునామీ బౌలింగ్

# 3 ఓవర్లు.. 9 వికెట్లు

**ప్రపంచ క్రికెట్‌ను షేక్ చేసిన బ్రెజిల్ బౌలర్ లారా కార్డోసో**




క్రికెట్ మైదానంలో ఒక అరుదైన, అద్భుతమైన ఘట్టం ఆవిష్కృతమైంది. బ్రెజిల్ ఫాస్ట్ బౌలర్ లారా కార్డోసో తన విధ్వంసకర బౌలింగ్‌తో ప్రపంచ రికార్డును సృష్టించింది. ఒకే ఇన్నింగ్స్‌లో ఏకంగా తొమ్మిది వికెట్లు పడగొట్టి అటు పురుషులు, ఇటు మహిళల క్రికెట్‌లో ఇప్పటివరకు ఎవరికీ సాధ్యం కాని ఘనతను సొంతం చేసుకుంది.

బీసీఏ కలహారి మహిళల టీ20 టోర్నీలో లెసోతో జట్టుతో జరిగిన మ్యాచ్‌లో లారా ఈ అద్భుతాన్ని చేసింది. కేవలం మూడు ఓవర్లు మాత్రమే వేసిన ఆమె కేవలం 4 పరుగులు ఇచ్చి 9 వికెట్లు పడగొట్టింది.

గతంలో భూటాన్ క్రీడాకారిణి సోనమ్ యషె (మయన్మార్‌పై 2025లో 8/7) పేరిట ఉన్న 'ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక వికెట్ల' రికార్డును లారా బద్దలుకొట్టింది. క్రికెట్ చరిత్రలో ఒకే ఇన్నింగ్స్‌లో 9 వికెట్లు తీసిన ఏకైక ప్లేయర్‌గా ఆమె చరిత్ర సృష్టించింది.

# ఇక నేను ఒంటరి కాదు

**పాయల్ విజయంపై శీతల్ దేవి భావోద్వేగం**




ప్రపంచ ఆర్చరీ రంగంలో భారత పారా అథ్లెట్లు సంచలనాలు సృష్టిస్తున్నారు. ఇప్పటివరకు అంతర్జాతీయ వేదికలపై భారత్ తరఫున పతకాలు అందుకునేటప్పుడు తనకు ఒంటరిగా అనిపించేదని, అయితే ఇప్పుడు ఆ లోటు తీరిందని స్టార్ ఆర్చర్ శీతల్ దేవి ఆనందం వ్యక్తం చేశారు. బ్యాంకాక్‌లో జరిగిన ప్రపంచ ఆర్చరీ పారా సిరీస్‌లో పాయల్ నాగ్ స్వర్ణం గెలవడంతో భారత కీర్తి పతాకం మరోసారి రెపరెపలాడింది.

**గురువును మించిన శిష్యురాలు:**

ఒకప్పుడు శీతల్ దేవిని స్ఫూర్తిగా తీసుకుని విలువిద్యలో అడుగుపెట్టిన పాయల్ నాగ్... తాజాగా జరిగిన ప్రపంచ ఆర్చరీ పారా సిరీస్‌లో అద్భుత ప్రదర్శన చేశారు. కాంపౌండ్ విభాగం ఫైనల్లో ఏకంగా తన ఆదర్శమైన శీతల్ దేవినే ఓడించి టైటిల్ కైవసం చేసుకోవడం విశేషం.

**శీతల్ దేవి భావోద్వేగ వ్యాఖ్యలు:**

"భారత్ తరఫున నేను మాత్రమే పతకాలు గెలవడం గతంలో కొంత ఒంటరిగా అనిపించేది. కానీ ఇప్పుడు పాయల్ రూపంలో నాకు ఒక గొప్ప సహచరి లభించడం సంతోషంగా ఉంది. వ్యక్తిగత, జట్టు విభాగాల్లో మేమిద్దరం విజయం సాధించడం గర్వంగా అనిపిస్తోంది. భవిష్యత్తులో మేమిద్దరం కలిసి భారత్‌కు మరిన్ని పతకాలు తీసుకువస్తాం" అని శీతల్ పేర్కొన్నారు.

శీతల్ కోచ్ గౌరవ్ శర్మ మాట్లాడుతూ.. "విదేశీ క్రీడాకారిణి చేతిలో ఓడిపోయి ఉంటే నిరాశ చెందేవాళ్లం. కానీ స్వర్ణం, రజతం రెండూ భారత్‌కే రావడం గొప్ప విజయం. వీరిద్దరి మధ్య పోటీని సానుకూలంగా చూడాలి. ఇద్దరు మేటి ఆర్చర్లు ఉండటం వల్ల రాబోయే ఆసియా క్రీడల్లో మరింత మెరుగ్గా రాణించే అవకాశం ఉంది" అన్నారు.

పాయల్ కోచ్ వేద్యాన్.. శీతల్ చిన్ననాటి కోచ్ కావడం విశేషం. మన దేశానికి చెందిన ఇద్దరు మేటి క్రీడాకారిణులు ప్రపంచ వేదికపై తలపడటం భారత ఆర్చరీ భవిష్యత్తుకు శుభసూచకమని క్రీడా పండితులు అభిప్రాయపడుతున్నారు.

చైతన్య రథం
సినిమా
శనివారం 11 ఏప్రిల్ 2026 X

# అలా.. ఎలా.. ముద్రవేస్తారు?

యంగ్ బ్యూటీ కృతిశెట్టి తన కెరీర్, ఎదుర్కొంటున్న విమర్శలు, వ్యక్తిగత విషయాలపై మనసు విప్పి మాట్లాడింది. నటిగా తాను ప్రతి పాత్ర కోసం 100 శాతం కష్టపడతానని, అయితే సినిమా ఫలితం తన చేతుల్లో ఉండదని స్పష్టం చేసింది. కేవలం ఫ్లాపుల కారణంగా తనను 'ఐరెన్ లెగ్' అని పిలవడంపట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. సినిమా సక్సెస్ అనేది అనేక అంశాలపై ఆధారపడి ఉంటుందని, కేవలం తనను బాధ్యురాలిని చేస్తూ నెగటివ్ ట్రోల్స్ చేయడం బాధాకరమని కృతి పేర్కొంది. ప్రస్తుతం తను నటిస్తున్న 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' చిత్రంపై కృతి చాలా ఆశలు పెట్టుకుంది. ఈ సినిమాలో ఆమె 'ధీమా' అనే విభిన్నమైన పాత్రలో కనిపించనుంది. 2040 నేపథ్యంలో సాగే ఈ కథలో సోషల్ మీడియాకు బానిసైన, ఫోన్ లేకపోతే ఉండలేని 'నోమోఫోబియా' కలిగిన యువతిగా ఆమె నటించింది. ఈ చిత్రం షూటింగ్ సమయంలో లేడీ సూపర్ స్టార్ నయనతార తనను ఎంతో సపోర్ట్ చేసిందని, ఒక సమస్యలో ఉన్నప్పుడు నయనతార స్వయంగా ఫోన్ చేసి గైడ్ చేయడం తనకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందని కృతి గుర్తుచేసుకుంది. ఇక తన వ్యక్తిగత జీవితం మరియు భవిష్యత్తు ప్రణాళికల గురించి చెబుతూ.. తాను పాతకాలపు పద్ధతిలో సాగే ప్రేమనే ఇష్టపడతానని కృతి వెల్లడించింది. ప్రస్తుతానికి తన పూర్తి ఫోకస్ సినిమాలపైనే ఉందని, మరో 5నుంచి 10ఏళ్ల తర్వాతే డేటింగ్ లేదా పెళ్లి గురించి ఆలోచిస్తానని స్పష్టం చేసింది.



# రేజర్ డేట్ వచ్చేసింది




ఇప్పుడంటే పలు భిన్నమైన థ్రిల్లర్ సినిమాలతో కొత్త దర్శకులు సినిమాలు అందిస్తున్నారు. కానీ ఎప్పుడో ఔట్ ఆఫ్ ది బాక్స్ థ్రిల్లర్ సినిమాలు అందించిన దర్శకుడు మాత్రం మన టాలీవుడ్ దర్శకుడు నటుడు రవిబాబే. అయితే రవిబాబు నుంచి చాలాకాలం తర్వాత వస్తున్న సాలిడ్ క్రైమ్ థ్రిల్లర్ సినిమానే 'రేజర్'. ఆ మధ్య వచ్చిన టీజర్ గ్లింప్స్‌లతో ఊహించని వైలెన్స్‌ని చూపించిన తను ఈ సినిమాని ఈ ఏడాది వేసవిలోనే విడుదల చేస్తున్నట్టు కన్ఫర్మ్ చేశారు. దీనితో రవిబాబు ఫిల్మోగ్రఫీ మీద మినిమం ఐడియా ఉన్నవారు అంతా ఈ సినిమా కోసం ఎదురు చూస్తున్నారు. ఇక ఫైనల్‌గా ఈ సినిమాకి రిలీజ్ డేట్ ఇప్పుడు వచ్చేసింది. మే 8న గ్రాండ్‌గా థియేటర్స్‌లో సినిమా విడుదల చేయాలని మేకర్స్ ఖరారు చేసారు. మరి ఇది రవిబాబునుంచి తన మార్క్ హిట్‌గా నిలుస్తుందో లేదో చూడాలి. ఇక సినిమాని ఫ్లయింగ్ ఫ్రాగ్స్ నిర్మాణం వహించగా సురేష్ ప్రొడక్షన్స్ సమర్పణలో విడుదలకి రాబోతుంది.

# శబ్దం.. ఫైనల్‌గా ఓటీటీకి



టాలెంటెడ్ నటుడు ఆది పినిశెట్టి హీరోగా చేసిన కొన్ని సినిమాల్లో మంచి కంటెంట్‌తో కూడిన సినిమాలు కూడా ఉన్నాయి. అలా తను చేసిన వాటిలో వైశాలి అనే హారర్ థ్రిల్లర్ కూడా ఒకటి. మరి ఆ కాంబినేషన్‌లో చేసిన తదుపరి సినిమానే 'శబ్దం'. రిలీజ్‌కి ముందు మంచి బజ్‌ని సొంతం చేసుకున్న సినిమా.. ఓటీటీకి రావడానికి మాత్రం ఏడాదిన్నర సమయం తీసుకుంది. అయితే ఈ సినిమా ఒరిజినల్ తమిళ్‌లో వచ్చింది కానీ తెలుగులో రాకపోవడం తెలుగు ఆడియెన్స్‌ని నిరాశకు గురి చేసింది. కానీ ఫైనల్‌గా సినిమా తెలుగు వెర్షన్‌లో కూడా అందుబాటులోకి వచ్చేసింది. ఆల్రెడీ తమిళ్, హిందీ వెర్షన్‌లని స్ట్రీమింగ్‌కి తెచ్చిన జీ5లోనే ఈ సినిమా ఇప్పుడు స్ట్రీమింగ్‌కి వచ్చింది. సో ఈ సినిమాని అప్పుడు మిస్ అయ్యి చూడాలి అనుకునేవారు ఇప్పుడు చూడొచ్చు. ఇక ఈ సినిమాకి థమన్ సంగీతం అందించగా అరివళగన్ దర్శకత్వం వహించారు.

# అప్పట్లో.. మద్యానికి బానిసయ్యాను

బాలీవుడ్ అగ్ర కథానాయకుడు ఆమిర్ ఖాన్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఓ విషయాన్ని పంచుకున్నారు. తన మొదటి భార్య రీనా దత్తాతో విడాకుల సమయంలో తాను తీవ్రమైన కుంగుబాటుకు లోనయ్యానని, బాధను తట్టుకోలేక మద్యానికి బానిసైనట్టు వెల్లడించారు. ఆ సమయంలో ఎదుర్కొన్న మానసిక సంఘర్షణను తాజా ఇంటర్వ్యూలో వెల్లడించారు. "నాకు మద్యం అలవాటు లేదు. రీనాతో విడాకులు తీసుకొన్న సమయంలో ఎంతో మానసిక క్షోభ అనుభవించాను. ఆమె పిల్లలను తీసుకొని ఇంటినుంచి వెళ్లిపోయిన మొదటిరోజు.. ఒంటరిని అనే భావన తట్టుకోలేకపోయా. ఆ సమయంలో నా ఆలోచనలు ఎలా అదుపు చేసుకోవాలో అర్థంకాలేదు. అప్పటివరకూ కేవలం సినిమాల్లో సన్నివేశాల కోసం మాత్రమే మద్యం తాగేవాడిని. కానీ ఆ బాధ భరించలేక మద్యానికి అలవాటు పడ్డా. దాదాపు ఒకటిన్నర ఏళ్లపాటు ప్రతిరోజూ రాత్రి తాగాను. అలవాటు లేని వ్యక్తిని ఒకేసారి అంతలా మద్యానికి బానిసవడం నిజంగా చాలా ప్రమాదకరమైన విషయం. దానినుంచి తర్వాత కొంతకాలానికి బయటకు వచ్చాను" అని ఆమిర్ తెలిపారు. రీనా దత్తా-ఆమిర్ ఖాన్ 1986లో వివాహం చేసుకొన్నారు. 2002లో వారువిడిపోయారు. వీరిద్దరికీ జునైద్, ఐరా అనే ఇద్దరు పిల్లలున్నారు. విడాకులు తీసుకున్నప్పటికీ పిల్లల విషయంలో ఇద్దరూ కలిసే నిర్ణయాలు తీసుకుంటామని ఆమిర్ గతంలో కూడా తెలిపారు.





# గర్వంగా ఉంది...

తన అభిమానుల విషయంలో చాలా గర్వంగా ఉందన్నారు ప్రముఖ నటుడు అల్లు అర్జున్. హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై అవగాహన కల్పిస్తున్నందుకు వారిని అభినందించారు. శక్తికి మించి..ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపడుతున్నందుకు ఆనందంగా ఉందన్నారు. వ్యాక్సినేషన్ ప్రక్రియను ముందుకు నడిపిస్తున్న మంత్రులు, నాయకులు, ప్రభుత్వ అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతూ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. ఏడాదికో మంచి చేయాలన్న అల్లు అర్జున్ సందేశంతో ఆయన ఫ్యాన్స్ అసోసియేషన్ ఈసారి హెచ్‌పీవీ వ్యాక్సిన్ గురించి అవగాహన కార్యక్రమాలు చేపట్టింది. కిషోర బాలికల్లో భవిష్యత్తులో సర్వైకల్ (గర్భాశయ ముఖద్వార క్యాన్సర్) రాకుండా ఇచ్చే వ్యాక్సిన్ ఇది. ఇక అల్లు అర్జున్ సినిమాల విషయానికొస్తే.. ఆయన పుట్టినరోజు సందర్భంగా ఈనెల 8న విడుదలైన 'రాకా' టైటిల్ పోస్టర్ అంచనాలు పెంచిన సంగతి తెలిసిందే. కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ తెరకెక్కిస్తున్న చిత్రమిది.

## 'జన నాయగన్' లీక్:
# నిర్మాణ సంస్థ వార్నింగ్



కోలీవుడ్ అగ్ర కథానాయకుడు విజయ్ నటించిన చివరి చిత్రం 'జననాయగన్' విడుదలకు ముందే ఆన్‌లైన్‌లో లీక్ అయిన విషయం తెలిసిందే. ఇంకా సెన్సార్ సర్టిఫికెట్ కూడా రాని సినిమాకు సంబంధించిన 5 నిమిషాల సన్నివేశంతో పాటు ఓ పాట కూడా సోషల్ మీడియాలో షేర్ అవుతోంది. దీనిపై నిర్మాణసంస్థ ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ సినిమా సన్నివేశాలను షేర్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. అనుమతులు లేకుండా సినిమాను, అందులోని సన్నివేశాలు లీక్ చేయడం చట్టపరంగా నేరమని.. ఇలాంటి నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నిర్మాణసంస్థ తరపు లాయర్ నోటీసులు జారీ చేశారు. జనవరిలో విడుదల కావాల్సిన చిత్రం ఇప్పటివరకూ విడుదలకు నోచుకోలేదు. చట్టపరమైన చిక్కులవల్ల సెన్సార్ ఆలస్యం కావడంతో చివరి నిమిషంలో వాయిదా పడింది. దీని విడుదలపై నిర్మాణ సంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించగా జోక్యానికి నిరాకరించిన అత్యున్నత న్యాయస్థానం మద్రాసు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించాలని నిర్మాతలకు సూచించింది. సుదీర్ఘ వాదనల అనంతరం 'జన నాయగన్' సినిమాలో విదేశీ శక్తుల సాయంతో దేశంలో మతకల్లోలం సృష్టించే సన్నివేశాలు ఉన్నాయని మద్రాసు హైకోర్టు తెలిపింది. దీంతో సెన్సార్ బోర్డు సమీక్ష కమిటీ సభ్యుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకే చిత్రాన్ని రివైజింగ్ కమిటీ పంపడానికి నిర్ణయించారు. ఈ నేపథ్యంలో 'జన నాయగన్' చిత్రబృందం మూవీని మరోసారి రివ్యూ కమిటీకి పంపింది. అక్కడినుంచి ఇప్పటివరకూ గ్రీన్ సిగ్నల్ రాలేదు. దీంతో ఈ సినిమా విడుదలపై ఇంకా క్లారిటీ రాలేదు.

## '..కనకరాజు'
# ఫస్ట్ సింగిల్ ప్రోమో

వరుణ్ తేజ్, దర్శకుడు మేర్లపాక గాంధీ కాంబినేషన్‌లో వస్తున్న లేటెస్ట్ క్రేజీ ప్రాజెక్ట్ 'కొరియన్ కనకరాజు'. ఇండో-కొరియన్ నేపథ్యంలో హారర్-కామెడీ జోనర్‌లో తెరకెక్కుతున్న సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్‌ను చిత్రబృందం ఘనంగా ప్రారంభించింది. ఈ చిత్రంలోని మొదటి పాట 'కమ్సాహంనిదా' ప్రోమోను తాజాగా విడుదల చేయగా, దీనికి విశేష స్పందన లభిస్తోంది. సంగీత దర్శకుడు ఎస్ థమన్, వరుణ్ తేజ్ మరియు దర్శకుడు మేర్లపాక గాంధీ మధ్య సాగే ఫన్నీ సంభాషణలతో కూడిన ప్రోమో యూట్యూబ్‌లో ట్రెండింగ్‌గా నిలిచింది. మెలోడీ కింగ్ సిద్ శ్రీరామ్ ఆలపించిన ఈ పూర్తి పాటను ఏప్రిల్ 11న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రంలో వరుణ్‌తేజ్ సరసన రితికానాయక్ కథానాయిక. స్టార్ కమెడియన్ సత్య కీలకమైన వినోదాత్మక పాత్రలో అలరించనున్నారు. కొరియా సంస్కృతికి మరియు లోకల్ క్యారెక్టర్ అయిన కనకరాజుకు మధ్య ఉన్న విచిత్రమైన సంబంధాన్ని దర్శకుడు మేర్లపాక గాంధీ తన మార్కు వినోదంతో వెండితెరపై ఆవిష్కరించబోతున్నాడు. ఇప్పటికే మేజర్ షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం, ఆఖరి షెడ్యూల్‌ను దక్షిణ కొరియాలోని అందమైన లొకేషన్లలో పూర్తి చేసుకోబోతుంది. యూవీ క్రియేషన్స్ మరియు ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై వంశీ, ప్రమోద్, విక్రమ్ ఈచిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. వరుస పరాజయాల తర్వాత వరుణ్ తేజ్ ఈడిఫరెంట్ కథాంశంతో మళ్లీ హిట్ ట్రాక్ ఎక్కడం ఖాయమని అభిమానులు ఆశిస్తున్నారు. మనోజ్‌రెడ్డి సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ సినిమాను 2026 వేసవి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు.

